7790

వలసపోయిన

భారతీయులు

ప్రథమకూర్పు

1000 ప్రతులు

1924

గ్రంథకర్త,

రు 0-6-0]   తల్లాప్రగడ రామారావు.

బందరు, సుధర్మముద్రణాలయమునందు
ముద్రితము.

అంకితము.

ఆఫ్రికావాసుల సంరక్షణ

మను నెపమున

శ్వేతజాతుల స్వార్థమునే

పరమావధిగ గైకొని

భారతీయులజన్మహక్కులను నిరోధించి

32 కోట్ల భారతీయులకేగాక

మానవజాతికెల్ల నవమానముకుగూర్ప

బద్ధకంకణుడైన

స్మట్సు సేనానికి.

విషయసూచిక.

శ్రీ

వందేమాతరమ్

భూమిక.

చిరకాలమునుండి జగత్ప్రఖ్యాతి గాంచిన యీభారత దేశమునందు విశాలములై రసవంతములగు మాగాణము లున్నను, అమూల్యములగు స్వర్ణాది ఖనిజములున్నను, తెలివితేట లందు లోటులేక గుణశీలములందు కొరతలేక సంఖ్యాపరిమితిలో సర్వలోకజనసమూహమునం దైదవవంతుకు తక్కువగాక తేజరిల్లు ప్రజలున్నను, భూమండలమునం దీదేశమునకు గౌరవ స్థానము లేకపోవుట విపరీతము. లెక్కకు ముప్పదికోట్ల భారతీయు లీలోకమునయున్నను లేనట్లే లోకవ్యవహారము లన్నియు నడుపబడుచున్నవి. వీరిమాటలు మన్నించు జాతి వారు మరెవ్వరును లేరు. వీరిమేలు తలచువారును లేరు. స్వదేశము దాస్యమున మునిగియుండుటవలన దరిద్రముచేత పీడితులై జీవనముచేయు సదుపాయము గానక పరదేశము లందు కూలిచేసికొని బ్రతుకబోయిన భారతీయులపాటు లింతని వర్ణింప శక్యముగాదు. వారిలో కొందరాదేశములలో స్థిర వాసము లేర్పరచుకొని జీవనముచేయ సమకట్టినప్పుడు అచ్చటి తెల్లవారు రాజ్యాధికారము చేబట్టినవారగుటచేత నన్యాయ ములు నగౌరవములు నగు నిర్బంధ శాసనముల గల్పించి భార తీయు లచ్చట యుండుటకు వీలులేకుండజేసి తరుమగొట్టు చున్నారు.

II

గాంధిమహాత్ముడు దక్షిణాఫ్రికాలో నిట్టికష్టములను బడుచున్న భారతీయుల దుస్థితి తొలగించుటకై వారికి సాయకత్వము వహించి కడుకాలమచ్చటి ప్రభుత్వముతోడ పోరాడి సత్యాగ్రహవ్రతము బూని తుదకు ప్రభుత్వమువారిని సంధి కొడంబడజేసి స్వదేశమునకు మరలివచ్చెను. ఆపోరాటమునందే గాంధిమహాత్ముడును మరియును వేలకొలంది భారతీయులును చెరసాలకుబోయి పడరాని యిడుమ లెన్నియో [illegible] తుదకు జయము గాంచిరి. ఆనాడభ్యసించిన యసహాయోద్యమమే యీనాడు ఈదేశమున మహాత్ముడు ప్రయోగించుచున్నాడు. ఆనాడు పరదేశమున ముప్పదివేల భారతీయులు జయప్రదముగ సాగించిన మహోద్యమమును నేడు స్వదేశమున ముప్పదికోట్ల భారతీయులు సాహసముతోడ సాగించుట కింకను శంకించుచునే యున్నారు.

నిన్న మొన్న కెనియాదేశములోని భారతీయుల స్వాతంత్ర్యముల నణగద్రొక్కి శ్వేతజాతుల యాధిక్యతలను స్థిరపరచు శాసన మొక్కటి కెనియా భారతీయుల ప్రతినిధులును మన దేశమునందలి మితవాదనాయక ప్రముఖులును పెట్టుకొనిన మొఱలు లెక్కింపక ఇంగ్లాండులో మనపై ప్రభుత్వము నడుపుచున్న ఆంగ్లేయ సాంబ్రాజ్యాధికారులే యంగీకరించిన విషయము చదువరు లెఱిగియేయుందురు. సి. యఫ్. ఆండ్రూస్ మహాశయుడు నుడివినట్లు ఈదుర్నయములకు కారణము స్థానిక పరిస్థితులు మాత్రమేగాక శ్వేతజాతులకును తదితరజాతులకును వర్ణసంబంధమగు నహంభావముచేత ప్రేరితమై సార్వలౌకికమైన జాతివైషమ్యము సహితము వక్కాణింప తగియున్నది. అధికార విశేషములు చేపట్టి యితరులపై నాధిపత్యముల నెర

పుటకు వూదండ వేసుకొని పుట్టినట్లు గర్వపడు స్వేతజనులు తమకు నీడుగ స్వాతంత్ర్యముననుభవించు ప్రజలతో సఖ్యత సమకూర్చుకొని సమానగౌరవములు చూపుదురుగాని అందుకు తక్కువబడిన వారలను లెక్కింపరు. ఈవిషయము కెనియా దేశపు భారతీయుల యొక్కయు మరి యితర దేశములకు వలసబోయిన భారతీయుల యొక్కయు స్వతంత్రములనుగూర్చి ఈమధ్య ఆంగ్లేయ సాంబ్రాజ్యము నందలి నానా దేశమంత్రి మండలమువారి సమావేశమునందు జరిగిన చర్చలలో దక్షిణాఫ్రికా రాజ్యాంగ ప్రముఖుడగు స్మట్సు సేనాధిపతి జేసిన ప్రసంగములవలన స్పష్టమైనది. కాబట్టి వలసబోయిన భారతీయుల కష్టము లీడేరి స్వతంత్రము లభించుటకు భారత జాతికి దాస్యవిముక్తిగలిగి భారతభూమికి స్వాతంత్ర్యము సమకూడుట తప్ప వేఱొక సాధనము గన్పట్టదు. భారతీయులకు స్వరాజ్యము వచ్చినప్పుడు వారే దేశమందున్నను స్వదేశాధికారగౌరవముల ననుసరించి వారికి మన్ననలును, మర్యాదలును, స్వేచ్ఛలును, స్వతంత్రములును తమంతనే లభించును.

వలసబోయిన భారతీయుల దౌర్భాగ్య స్థితియును వారి నిర్బంధ విధాన చారిత్రమును ఈ పుస్తకమున శ్రీయుత తల్లాప్రగడ రామారావు గారిచేత నించుక విపులముగ వర్ణింపబడినవి. వలసపోయిన భారతీయుల క్లేశములు పత్రికలయందు శ్రీ సి. యఫ్. ఆండ్రూసు మొదలగు మహాశయులచే విరచితములైన వ్యాసముల మూలకముగ ప్రకటితమగుచున్నను ఈ విషయము తెలుగున గ్రంధ రూపమున వెలువడుటకిదియే ప్రథమ యత్నముగాన నుత్సాహ యువకుడగు శ్రీరామరావుగారు ఆంధ్ర జనులకు ప్రోత్సాహ పాత్రులనుటకు

సంశయము లేదు. ఆంధ్ర జనులలో బీదలగు వారనేకులధి నివేశ రాజ్యములకు బోయి కడగండ్లు బడుచున్నను ఆంధ్ర జనులకింక నీ విషయము బాగుగ తెలిసినట్లు గానుపించదు గాన ఈ గ్రంథము ఆలోపమును తీర్చుటకు తోడ్పడునుగాక.

ఈ గ్రంథకర్త వివిధ దేశములకు వలసబోయిన భారతీయులు దుస్సహములగు నిర్బంధము లనుభవింపలేక స్వతంత్రములకై సలుపుచున్న పోరాటములను సంక్షిప్తముగ వివరించి అట్టివారలకు స్వదేశమగు భారతదేశ మోక్షమే పరమ సాధనమని స్పష్టపరచి మాతృదేశవిముక్తికి గాంధిమహాత్ముడు ప్రయోగించుచున్న యసహాయోద్యమమే యన్యదేశములందలి భారతీయులకు సహితము అనుష్ఠేయమని హెచ్చరిక జేయుచున్నాడు. ఈ హెచ్చరిక మిక్కిలి సమంజసమనుటకు సంశయము లేదు. భారతీయుల ప్రకృత పరిస్థితుల గమనించి దౌర్జన్య రహితమగు నసహాయోద్యమమే వారికి శరణ్యమని చెప్పుటయేగాక సార్వలౌకిక శాంతికిని సర్వమానవ కల్యాణమునకును నెప్పటికైన నదియే సర్వోత్కృష్టమగు సాధనమని సహితము వక్కాణించుట యతిశయోక్తి గాదు.

గుంటూరు, రౌద్రినామ సం॥
మహాశివరాత్రి,
౩—౩—౨౮

కొండ వెంకటప్పయ్య.

విన్నపము.

విద్యార్థిదశను ముగించిన నాటినుండి, రాజకీయాంశముల పఠనమునందు మగ్నుడనై తదావకాశమునందు ఖండాంతరములకేగి వర్ణింపనలవికాని యిడుములకులోనై గుందుచున్న భారతీయులస్థితిగతులను బరికించి యొకగ్రంథమును దేశీయుల కందుబాటు నందుండునట్లు వ్రాయదలచితిని. కొన్నికారణములచే నప్పటికి నాయాశయము గ్రంథరూపమున పరిణమింప జాలకపోయి నప్పటికిని "కృష్ణాపత్రిక" లో వ్యాసములరూపమును దాల్చినది. ఆవ్యాసములను విపులపరచి, నూతనాంశములను జేర్చి, యింతవరకును గలపరిస్థితుల నన్నిటిని సాధ్యమైనంతవరకు వర్ణించితిని. అనేకలోపము లుండవచ్చును. మన్నింతురుగాక,

ఈగ్రంథము ముగియునప్పటికి బ్రిటిష్ గయానా నివేదికము ప్రచురింప బడలేదు. బ్రిటిష్ గయానానుండి వచ్చిన రాయబారులలో నొకరగు లకూగారు సహితము భారతీయులు వలస పోవుటను కొన్ని యేండ్ల వరకు నాపివేయ వలసి యుండునని యభిప్రాయ మిచ్చిరి. సరోజనీ దేవిగారు తూర్పుఆఫ్రికాకు పోయి అచ్చటికాంగ్రెసు మహాజనసభ కధ్యక్షత వహించి భారతీయులు తమ స్వశక్తిపై నాధారపడి యుండవలెనని యుద్బోధనగావించుటయు, తరువాత దక్షిణాఫ్రికా యందును తూర్పుఆఫ్రికాయందును ఆమెసంచరించి ప్రబోధము చేయుటయు గ్రంథమును వ్రాయుట ముగిసినపిమ్మట జరిగిననూతనాంశములు.

ఈచిన్నిగ్రంథమున కుపోద్ఘాతము వ్రాయుడని దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారిని ప్రార్థింపగా తత్క్షణమే యంగీకరించి, వారికిగల అమితకార్య క్రమమునందు కొలదిపాటి విశ్రాంతి గైకొని ఉపోద్ఘాతము వ్రాసి పంపిరి. అందులకు వారికనేక హృదయపూర్వక వందనముల నర్పించుచున్నాను.

గ్రంథమును సాధ్యమైనంత వరకు యనేక విషయములతోఁగూడి తక్కువ ధరకు ప్రజాసామాన్యమున కందజేయు నుద్దేశ్యముతో యిట్టి కార్యభారమున కొడిగట్టితిని.

ఎట్టిలోపములున్నను క్షమింప ప్రార్థితులు.

సుధర్మ ముద్రణాలయము,
మచిలీపట్టణము.
-3-24

తల్లాప్రగడ రామారావు.

శుద్ధపత్రము.

పేజి.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
6	2	దెలియునా ?	దెలియును.
,,	8	మానవులకు	మానవులు
9	8	మక్కిలి	మిక్కిలి
10	2	సంభవిండెడి	సంభవించెడి
,,	5	యెన్ని రెటు	యెన్ని రెట్లు
,,	15	కోట్లకుకోటు	కోట్లకుకోట్లు
16	16	శాసవము	శాసనము
18	22	అధైర్యము	అధ్వర్యము
,,	23	పోరాటమ	పోరాటము
23	16	అంగీకరింపపడును	అంగీకరింపబడును
26	2	మూరయుటకూ ?	మారయుటకూ ?
,,	9	ఆకాలములో	ఆ కాలములో
30	7	పైభారతీయుల	పైగా భారతీయుల
36	7	పునర్వికానము	పునర్వికాసము
37	7	శోచనియము	శోచనీయము
42	4	లెసన్సు	లైసన్సులను
,,	24	లాల్డ్విన్	బాల్డ్విన్
52	5,6	ఆదినివాసులు	ఆదిమ నివాసులు
,,	7	తీయుల	తీయులు
64	4	సతీపణియు	సతీమణియు
,,	20	వాహానము	వాసము
71	23	నాందోళ	నాందోళన
73	21	బహారాజే	మహారాజే
77	13	ప్రతిధి	ప్రతినిధి
,,	17	మవలను	మనలను
79	14	నార్యాద	మర్యాద
87	7	అండ్ లోని	అండములోని
97	4	అసోశీసియేషన్	అసోసియేషన్
104	15	సామ్రాజ్యములోవి	సామ్రాజ్యములోని

వలసపోయిన

భారతీయులు.

మొదటి ప్రకరణము

వలసవిధానము.

పాశ్చాత్యులు ఖండ ఖండాంతరములకేగి వర్తకశాలల నేర్పఱచుకొనుచు అందులకై అక్రమముగనో, సక్రమముగనో, తగు పరికరములను చేకూర్చుటకై యత్నించిరి. పూర్వము విదేశములలో బానిస లనునొక ప్రత్యేక తెగవా రుండిరి. వారిచేత తమ కార్యములనన్నిటిని కొనసాగించుచుండెడివారు. కాని కాలము గతించినకొలదిని స్వాతంత్ర్యవాయువులు పశ్చిమ దేశములలో విరివిగవ్యాపించి బానిసత్వమును బారదోలినవి. ఎప్పుడీ బానిసలు స్వతంత్రమును బొందిరో, అప్పుడే పాశ్చాత్యులు తమ కార్యసాధనమునకై పనివాండ్రను సంపాదించుట కితర దేశములపై నాధారపడి యుండవలసిన సమయమేతెంచినది. హిందూదేశమున తక్కువజాతివారు పాశ్చాత్యవర్తకుల తియ్యనిమాటల నమ్మి విదేశములకు వలసబోవుట కంగీకరించిరి. అప్పుడప్పుడే విముక్తినిబడసినట్టి నీగ్రోలు సహితమిట్టి వలసపద్ధతి కొడంబడలేదు. ఈవలసపోవు పద్ధతులవలన నెట్టివిపత్తు సంభవించినను ప్రభుత్వమువారీవిషయమును సరిగ పరిష్కరించి యుండలేదు. అపుడపుడు ఇందులోని లోపములను దెలిసికొనుటకు కృషిసల్పినను తమస్వజాతీయులగు తోట యజమానుల నిర్బంధముచేత తమ విచారణను విరమించుకొనవలసి వచ్చుచుండెడిది.

వలసపోవు పద్ధతియనగా నేమి?

ఈపద్ధతి ననుసరించువా రాయా దేశములలోనుండు వేష, భాష, ఆచారము, వ్యవహార సాంప్రదాయములను దెలియకయే, దూర దేశములకు నిర్ధిగా బోవుచుండవలెను. తమను నియమింపబడు యజమానులకు సేవ చేయుచుండవలెను. వీరు యజమానుల నెరుగరు. యజమానులు వీరి నెరుంగరు. యజమానుల నెన్నుకొనుటలో వీరి కధికారములేదు. యజమానులయొక్క ఎస్టేట్లపై నియమితకాలము ముగియువరకు నివసించుచుండవలెను. వారియాజ్ఞ లేనిదే పనివాండ్రెక్కడకును బోరాదు. ఎట్టికష్టములనైన ననుభవించుచు తమ కార్యములను నెరవేర్చుచుండవలెను. సాధారణముగా నైదేండ్లవరకును తమయజమానుల వశమున నుండవలెను. వారంతటవారు కంట్రాక్టుపద్ధతునకు వ్యతిరేకముగ పోరాదు. నియమితకాలమునందును నొక వేతనమునే పొందుదురు. ఆవేతనమును స్వతంత్రముగ ఖర్చుపెట్టి చేయుటకు వారు సంపాదించినదానినంతయు చాలతక్కువ. వారు నియమితకాలములో నేతప్పునేరములను చేసినను క్రిమినలు శాసనముక్రిందనే విచారింపబడుదురు. కాని సివిల్ పద్ధతిచేత మాత్రము విచారింపబడరు. వీరికి వలసపోవుపద్ధతికి లోబడునప్పుడైనను యీవాగ్ధానము నెవ్వరును బోధించియుండలేదు. మోసము దగాలక్రింద శిక్షింపబడుటయేగాక, అజాగ్రత్తకును అజ్ఞానమునకునుగూడ కఠినశిక్ష ననుభవింపవలసి వచ్చుచున్నది. ఇంతేకాదు. యజమానులయెడ కాని ఓవర్సీయరులయెడ కాని లేశమాత్రము తిరస్కారమునుగాని తిరస్కారభా

వమును గాని వెలిబుచ్చినయెడల కఠినశిక్షలకు పాల్పడుచున్నారనుట యాశ్చర్యమును గొలుపక మానదు. ఈవిధానమునకు బలియగువారు నిరాడంబరులు, అజ్ఞానులు, విద్యావిహీనులు, నిస్సహాయులు నగుభారతదేశ పేదలై యున్నారు. వీరుపాశ్చాత్య ధనికులయొక్క యేజెంట్ల మాయోపాయములలో జిక్కుకొని కష్టములకు లోనగు చున్నారు. ఈయేజెంట్లు ధనాశాపరులై బీదలను మోసగించి వలసకూలీలను సంపాదింతురు వీరికి లాభముసంపాదించు ప్రతికూలి మనిషి 1 కి యింతయని యియ్యబడును. యజమానులకు కూలీలను నప్పచెప్పి ధనమును పొందినంతనే యీయేజెంట్ల బాధ్యత అంతరించుచున్నది. ఇట్టి కపటము నిరంకుశత్వ ములతో గూడిన యిక్కట్టి నీచమగు విధాన మొకటి కలదనుట కేమాత్రము సంశయము లేదు. ఇట్టివిధానము న్యాయసూత్రములకును మానవకోటి సత్ప్రవర్తనలకును విరుద్ధము. ఇట్టివిధానమును సహించి యూరకున్నట్లు యేదేశముయొక్క నాగరికతకుగాని కళంకము కలుగక మానదు

ఈ విధానముయొక్క పుట్టుక.

ఈ విధానమును గురించి విచారణ చేయుటకు నియమింపబడిన సాండర్సను సంఘమువారి నివేదికము వలన నీక్రింది యంశము విస్పష్టమగుచున్నది. పూర్వము బానిసలయొక్క తెగవాడుకొనెడివారు. నాగరికత వ్యాపించిన కొలదిని, బానిసత్వమును నిర్మూలనము చేయవలెనని సాంఘికసంస్కర్తలును పాశ్చాత్యులు నెంచిరి. సర్వకార్యములందు విజయమొంద మగుచున్న బానిసలయొక్క బానిసత్వమును నిర్మూలనము

చేయవలసి వచ్చినపుడు, వీరి స్థానము నాక్రమించగల మరి యొక తెగను గనిపెట్టవలసివచ్చెను. అందువలన వలస పద్ధతికి తావుదొరకియుండెను. ఇందులకు రెండవకారణముగూడకలదు. రానురాను స్వాతంత్ర్యమును బడసిననీగ్రోలు సహితమీ విధానముయెడ సానుభూతినైనను చూపరైరి. ప్రభుత్వము వారి స్థితి దుర్భరమయ్యెను. ఒకవైపున తోట యజమానులు యీ విధానమును ప్రవేశపెట్టుడని నిర్బంధించు చుండిరి. మరియొక వైపును యీ విధాన మత్యంత నీచముగ నున్నది కావున ప్రభుత్వమువారు తోట యజమానులకు దోసిలొగ్గ వలసివచ్చెను. ఇది మూడవ కారణము.

అభ్యంతరములు.

విధానములోగల దురన్యాయమే మొదటి అభ్యంతరము. పుట్టుకయందే యిది విషమించినది. వలస కూలీలను సమకూర్చు యేజంట్లకు కూలీలయెడ యేవిధమగు సానుభూతియు లేదు. కూలీ లొకవిధమగు కంట్రాక్టుకులోనై దేశమును వీడుచుండిరి. వలసపద్ధతియొక్క దండనస్వభావము మరింత నీచముగనున్నది. కూలీలచే కంట్రాక్టులపై సంతకము చేయించునపుడీ యంశమును మరుగుపరచుచున్నారు. నిజముగ యీ దండనా పద్ధతిని ప్రజలే యెరిగియుండుట తటస్థించేయెడల యేజంట్ల కుట్రలు సఫలము కానేరవుగదా! పైగా, యీ పద్ధతిని కంట్రాక్టుఅని పిలుచుట క్రమముగ లేదు. అట్లనుటఆంగ్లభాషనుదుర్వినియోగము చేయుటయగును. ప్రభుత్వము వారు శాసనములు గావించి అసమానులగు రెండు తరగతుల మధ్య కంట్రాక్టులను బహు జాగరూకతతో నాలో

చించి నిర్ణయించ వలసియుండునని కృత నిశ్చయులైరి. కాని వలస పద్ధతి నేర్పాటు చేసిన విదేశస్థులు "యేవిధమైన దుర్వి నియోగములు జరుగకుండ తగుజాగ్రత్త వహించిరి. ఆయా కాలనీలలో వలసకూలీల సౌఖ్యము నారయు యుద్యోగస్థులు కలరు. యజమానుల బారినుండి కూలీలను సంరక్షించుటకు మేజస్ట్రేటులు కలరు" అని వాదించుచువచ్చిరి. కాని యిట్టి రక్షణోపాయములు కేవలము నామమాత్రములుగనుండినవి. రక్షణోద్యోగులును మేజస్ట్రేటులును కలోనియల్ ప్రభుత్వ సేవకులగుటవలనను, తోటయజమానుల తరగతికి చెందినవారగుటచేతను, వీరియొక్క సానుభూతి యంతయు కూలీలపై బ్రసరించదు. షుమారు 90 సంవత్సరములనుండి, కూలీలుపడిన బాధలకు మేరలేదు. స్వల్ప నేరములకుగూడ కఠినశిక్షలు, పరిహారము పొందశక్యముకాని దౌర్జన్యకార్యములు, యివియే చరిత్ర ఘోషించుచుండును.

లాభనష్టములు.

ఒకసారి యిట్టి కంట్రాక్టు పద్ధతికి లోబడినపుడు సులభముగ విమోచన గలుగనేరదు. ఇది నిజముగ యొక బేరమువంటిది. ఈవ్యవహారముననే తప్పుడుభావను బ్రయోగించి "కంట్రాక్టు" అని పిలుచుచుండిరి. సమానముగ దులదూగనట్టి యేరెండు పక్షముల వారికైనను యిట్టిపద్ధతుల నేర్పరచునపుడు బాగుగ నాలోచించ వలసియుండును. వలసబోవు కూలీల క్షేమమును కాపాడుటకు అధికారులు కలరని యనవచ్చును. కాని యిది వరకుపరిస్థితులను గమనించినయెడల అధికారులును యజమాను

లును ఒకజాతివా రగుట వలన కూలీల కేమాత్రియును లాభ ముకలిగి యుండలేదని తెలియునా? ఇందులకు ఫలితముగా, స్వల్పనేరములకై నను కఠినశిక్షలు, దౌర్జన్యము, హానిసత్వ ము, స్వదేశమునకు బోవలెననెడి కోరిక, ఆత్మహత్యలు, స్త్రీ పురుష విభేదములేక ప్రాణహాని మున్నగునవి క్రమముగ హెచ్చెను. స్వదేశము దూరముగనుండుటచే సులభముగ పోవుట సాధ్యముకాదు. ఆదేశములలో నాకలిచేతను, చలివల నను, క్రూరమృగముల బాధచేతను కష్టపడుచు మానవులకు దుర్భరమగు నిడుములకు లోనగుచుండెడివారు. విదేశములకు కూలివాండ్రు పోవునపుడు నూరుమంది మనుష్యులకు నలుబది మంది స్త్రీలవంతున మాత్రమే తీసికొని పోవుచుండిరి. ఇం దులకు కారణము దురూహ్యము. ఈనలుబది మందియు, సత్ప్రవర్తన గలస్త్రీలు లభింపని కారణమున, వ్యభిచార వృత్తికి లోనగు తక్కువజాతిస్త్రీలై యుండెడివారు. అది జాతికంతకును కళంకదాయకమై యున్నది. వీరి సాయము లేనిదే పాశ్చాత్యుల పరిశ్రమలు నిలువజాలవు. భారతీయులా దేశములకు బోయినచో కొంతయాదాయమును చేసికొన వచ్చును. కాని ఆదాయ మత్యంతస్వల్పము. 5 ఏండ్లకాల ము ముగిసినపిమ్మట స్వాతంత్ర్యములను సంపాదించుకొని కొంచెము మంచిస్థితిలో నుండుటకూడా కలదు. ఇట్టివారు చాల నరుదుగ నుందురు. ఈవిధముగ భారతీయులు బ్రిటిష్ గయానా, ట్రినిడాడ్, జమయికా, ఫిజీ, ఆఫ్రికా మున్నగుస్థల ములందు పనిచేయు చున్నారు. నెటాల్ మారిషస్ లందు భారతీయులను వలసబోవు కూలీలుగ దీసికొనుట యావుదలచే

యబడెను. కాని కడుదీనత్వము ననుభవించుచు నిస్సహాయులై యేమిచేయుటకు దోచక కూలీలు భరింపశక్యముకాని షరతుల నంగీకరించుచు తిరిగి తమపనిని ప్రారంభించు చుండెడివారు. కొంత కాలము వరకు నేటాలులో నివసించు 16 వత్సరములకు మించిన వయస్సుగల పురుషులును 18 సంవత్సరములకుపై బడిన స్త్రీలును స్వేచ్ఛను వడసినంతనే 45 రూపాయల పన్నును ప్రతిసంవత్సరమును నొసగ వలసియుండెను. కూలీలను కేవలము బానిసత్వమున నుంచుటకైనను లేడా ఆదేశములనుండి కూలీలను తరిమివేయుటకైనను యీనిబంధన గావింప బడియున్నది. తమకవసర మయినపుడు కూలీలను గొనితెచ్చుచు, నవసరము తీరిన పిమ్మట "ఏరుదాటిన పిమ్మట తెప్పకాల్చిన" చందమున భారతీయులను బారదోలుటకు పన్నుగడలను పన్నుటకారంభించిరి. ఆదేశవాసులలోనుండి యెక్కువమంది కూలీలు లభించు చుండినందున భారతీయులతో నవసరము దీరిపోయెను. కాని మనవారు తక్కువ వేతనములకు పనిచేయుదురు. ఈపోటీనాపుట కిట్టిపద్ధతులవలంబింప బడెను.

పరిస్థితు లెంతమంచిగ పరిణమించినను, విధానములోగల స్వభావముచేతను మార్పు తటస్థించుట కసాధ్యమయ్యెను. 1901 సంవత్సరములో సామ్రాజ్య శాసనసభయందు మాట్లాడుచు కర్జను ప్రభువు "ప్రత్యేక సంగర్భములలోకూడ నేవిధానమునందైన నిట్టిదురాగతములు సంభవించిన యెడల, అట్టి విధానమునుఖండింపవలసియుండును. ఇదిసమర్థింప బడజాలదు" అని నుడివి యుండెను, తరువాత మరణము లభివృద్ధిచెందుట

మరియొక అపాయమయ్యెను. హిందూదేశ ప్రభుత్వమువారు కూడ దీని కంగీకరించియే యుండిరి. ఇక స్త్రీ పురుష విభేద ములను గురించి యోచించుటకై యేర్పడిన సాండర్సు ప్రభువు ఉపసంఘమువారుకూడ వలస పద్ధతియొక్క ఆయాభాగ ములను గురించి విపులముగ చర్చించియుండిరేకాని యీ స్త్రీ పురుష సమస్యకు పరిష్కారమును చూపియుండక పోయిరి. ఇందులకు గారణము పరిష్కారము లేకపోవుటయే యని వాకొచ్చిరి.

మరియొక ఆక్షేపణ కలదు. ఈ విధానమువలన జాతి కంతకును కళంకము తటస్థించెను. ఈవిధాన మములులోనున్న చోట భారతీయుడేయుద్యోగము నందునున్నను కూలివాడుగ మాత్రమే నుండియుండెను. తమ దేశములో తామే నీచదశ యందుండుట మిక్కిలి యన్యాయము. ఇందుకుతోడు నాగ రిక ప్రపంచములోని తక్కిన జాతుల సమక్షమునకూడ నిట్టి దురవస్థను గలుగజేయుట అక్రమము.

ఇతర దేశములకు భారతీయులకు గొనిపోవుటెందులకు? వారినిన్ని యిడుమల పాలుజేయు టెందులకు? ఈవిషయ మును గురించి యోచించినయెడల మూడు కారణములు గన్ప డగలవు. వలసకూలీలను తీసికొని పోవనియెడల కొన్ని కాల నీలలోని పంచదారవంటి పరిశ్రమలు నశించును. రెండవ కారణము. కూలీలు భారతదేశమునకు కొంత డబ్బును పంప గలుగుట. మూడవ కారణము, కూలీలు స్వాతంత్ర్యమును బడసిన పిమ్మట కాలనీలలో నివాసముల నేర్పరచుకొని తమ దేశములో పొందశక్యముకాని స్థితిని సంపాదించుకొనుట.

మొదటి కారణము మనకు సంబంధించినది కాదు. కనుక దానిని గురించి యోచింపనక్కర లేదు. రెండవ కారణమును చూతుమా కూలీలు తమ దేశమునకు పంపుసొమ్ము అతి స్వల్పము. మూడవ కారణమును గురించి యొకటి చెప్పకతప్పదు. కాలనీలలో కూలీలు నివాసము లేర్పరచుకొనుటకు ముందు కొంత కాలము వలస కూలీలుగ కాలముగడిపి ఆకాలములో పొంద వలసిన కష్టములను నీచదశనుపొంది హక్కులను సంపాదించ యత్నించుట మక్కిలి యన్యాయము.

బ్రిటిష్ గయానా, ట్రినిడాడ్, జమయికా మున్నగు కాలనీలలోను సురినమ్, వెస్టిండీసు, ఫిజీ మున్నగు ప్రదేశములలోను మన కూలీ లనేకు లున్నారని యిదివరకే తెల్పి యుంటిని. అప్పర్ అస్సామ్‌వాలీ కిని స్ట్రెయిటు సెటిల్మెంట్సు కును కూడ కూలీలు గొనిపోబడుచుండిరి. 1933 వ సంవత్సరము జూలై మాసము తో అస్సాము ప్రదేశమునకు కూలీలను గొనిపోవుట నాపివైచిరి. ఏపద్ధతి మూలమున నైనను యీ విధానమును నిలువుదల చేయకపోవుటచే కూలీలు గత్యంతరములులేక కంట్రాక్టులను తిరిగి వ్రాసి యియ్యవలసి వచ్చుచుండెడిది.

దీనివలన మనము రెండుసంగతులను గమనింపవలసి యుండును. మొదటిది జాతిభేదము, నల్లవారికిని తెల్లవారికిని జరుగుచున్న పోరాటము. తెల్లవారు దేశదేశముల న్నాక్రమించుకొని అక్కడనుండు దేశస్థులను "అంటరానివారి" నిగ భావించుచుందురు. ఈవిచక్షణ వలననే యితరదేశములలో భారతీయులకును తెల్లవారికిని కలహములు సంభవించుం

డెను. రెండవవిషయ మేమనిన పనివాండ్రకును ధనికులకును సంభవించెడి కలహములు. ధనికులెప్పుడును స్వలాభమునకై ప్రయత్నింతురు. కాయక్లేశపడి వస్తువులను తయారుచేయు కూలివాండ్ర స్వల్పకూలిమాత్రము బొందుదురు. దేశమునందు వస్తుసామాగ్రి ధర యెన్నిరెట్లు పెరిగినను ధనికులు కూలివాండ్ర వేతనముల నభివృద్ధిపరచరు. కావుననే, పనివాండ్రు నిరంతరము వేతనాభివృద్ధికై యాందోళన సల్పెదరు ఇట్టియాందోళనకు లోనగుచు నితరదేశములలో భారతీయులు పడరానిపాట్లు పడుచుండిరి.

భారతీయులు వలసవిధానములోని దురన్యాయములను నీచమును కనిపెట్టిరి. ఇట్టియక్రమ కార్యముల యెడ వారిఅంతరాత్మలు తిరుగుబాటు వహించుచున్నవి. జాతీయాత్మగౌరవమునకును, మానవకోటి లక్షణమునకును యిదియెంతయు విరుద్ధము. ప్రపంచములో బానిసత్వమును నిర్మూలనము గావించుటకై కోట్లకుకోట్లు రూపాయలను వెచ్చించిన ఇంగ్లాండు దేశము విదేశములలో భారతీయులు పడుచున్న కష్టములను చూచి సహించి యూరకుండుట మిక్కిలిసంతాపకరము.

ఇంతవరకును వలసపద్ధతులను, ధనికులకు కూలీలకును జరుగుపోరాటములను దెలిసికొనియుంటిమి. ఇక నానాదేశములలో భారతీయు లేవిధముగనుండిరో విచారింపవలసియుండును.



రెండవ ప్రకరణము.

దక్షిణ ఆఫ్రికా చరిత్ర.

1920 సం॥ న తీయబడిన లెఖ్ఖల ననుసరించి ఆఫ్రికాలో హైందవు లీవిధముగ నుండిరి.

స్థలము.	సంఖ్య.
టాంగనీక ప్రదేశము	3,000
తూర్పు ఆఫ్రికా	12,500
ఉగాండా	3,500
జాంజిబారు	10,000
పోర్చుగీసు తూర్పు ఆఫ్రికా	2000
న్యూజిలాండు	2000
రొడేషియా	3200
కేపు కాలనీ	6500
ట్రాంసువాలు	12,000
ఆరెంజి ఫ్రీస్టేటు	106
నేటాలు	150,000
మొత్తము.	204,606

దక్షిణ ఆఫ్రికా.

హిందూ దేశమునుండి కూలీలను తీసికొని పోవుట 1859 లో ప్రారంభమయ్యెను. యురోపియన్లు దక్షిణఆఫ్రికాలో నాయాపి దేశముల నాక్రమించుకొని వర్తక పరిశ్రమలకు గడంగిరి. రాను రాను వీరికిచాలమంది కూలీలవసరమయ్యెను.

వీరికితక్కువకూలిని గైకొనువారుమాత్రమేకావలసియున్నారు. అందువలన వీరిదృష్టి భారతదేశముపై ప్రసరించెను. ఇంగ్లాండు దేశములోని ప్రభుత్వమువారు భారతదేశ ప్రభుత్వము వారితో సంప్రతింపు ప్రారంభించిరి. అంతట నీరెండు ప్రభుత్వములకు జరిగిన ఉత్తర ప్రత్యుత్తరములలో సామ్రాజ్య ప్రభుత్వమువారు "నేటాలుకు వలస తీసికొనిపోవు కూలీల యెడ మర్యాదను చూపెదము. వారి వలసకాలము ముగియగనే ఆప్రదేశమునందు స్థిరనివాస మేర్పరచుకొని అభివృద్ధి చెందవచ్చును. వారచ్చట యున్నతస్థానముల నధిష్ఠించుటకే ప్రతిబంధకములును కలుగజేయబడవు" అనిస్పష్టముగ తెలిపి యుండిరి. భారతదేశ ప్రభుత్వమువారు వలసవిధానమును కొడంబడునట్లు చేయుటకై యీప్రకారము తెలిపియుండిరి. మొదట కొంతకాలమువరకు ఐరోపియనులు నేటాలులోని కూలీలయెడ మిగుల మర్యాదతో ప్రవర్తించిరి. ఇందలి యుద్దేశము భారతదేశస్థులు వలసగడువు ముగియగనే తమ దేశమునకుబోక అచ్చటనే స్థిరనివాస మేర్పరచుకొనునట్లు చేయుటయే. ఈయంశము ప్రభుత్వమువారి అప్పటి నివేదికములను బట్టి స్పష్టమగుచునే యున్నది. ఐరోపియనుల ప్రయోజనార్థము మనదేశమునుండి కూలీలను తీసికొనిపోయిన మాట వాస్తవము. నేటాలు దేశమంతయు హైందవకూలీల కాయక్లేశముపై నిర్మింపబడినటుల యెల్ల రంగీకరించుచునే యున్నారు. అచట రైల్వేలను నిర్మించినది మనవారు, అచట పరిశ్రమల నెలకొల్పినది మనవారు, సౌధముల గట్టినది మన వారు, చలిజ్వరముల కాకరమగు మన్యప్రదేశములను అడ

వులను పరిశ్రమముచేసి నివాసయోగ్యముగ జేసినదిమనవారు, రాత్రియనక, పగలనక, క్రూరమృగబాధను పాటింపక, మన దేశీయులు తగినంతకూలిని స్వదేశమున సంపాదించు తెరవులు గానరాక పరదేశములకుబోయి యాదేశమునంతను శోభాయమానముగ జేసియుండిరి. ఇట్టిభారతీయులయెడ యూరోపియనులు ప్రప్రథమమున సద్భావములతో మెలంగినను, కాలము గడచినకొలదిని స్వార్థము పెంపొందిన కొలదిని పావకాశములు చిక్కనకొలదిని వారి యంతర్దృష్టి మారిపోయినది.

ప్రాచీన సాంప్రదాయమునందును ప్రాచీననాగరికత యందును ప్రఖ్యాతివడసిన భారతదేశమున కవమానము సంఘటింపనున్నది. భారతీయులు తమంతట తామాదేశమునకు బోయిరా? ఎందులకీదురవస్థలు సంభవించవలెను?

బాగుగ యోచించినచో హిందువులయెడ విరోధభావములు ప్రజ్వలించుటకు మూడుకారణములు కన్పట్టుచున్నవి.

1. క్రమక్రమముగ హిందువులా ప్రదేశమునంతను ఆక్రమించవచ్చును.
2. రానురాను హిందువులు యోగ్యతసంపాదించుకొని రాచకీయ విషయములందు పాల్గొనుచు ఐరోపియనుల చర్యలకు విఘ్నములను కల్పించవచ్చును.
3. భారతీయులు వర్తకమునకు గడంగి పోటీని పెంపొందించవచ్చును. ఏలనన, సామాన్యముగ భారతదేశవర్తకులు స్వల్పధరలకు విక్రయించుచుండెడివారు ఆర్థికపోటీ పెంపొందవచ్చును. భారతీయులపై యీర్ష్యాభావముఐరోపియనుల మనస్సులలో బాగుగనాటెను.

మూడవకారణమును చూచినచో యురోపియనుల సంకుచితదృష్టి బయల్పడగలదు. చిన్నచిన్న హైందవవర్తకులు సవ్యమైన పద్ధతులతో వర్తకముచేయకుండ నిరోధించుట న్యాయసమ్మతము కాదుకదా? ఆంగ్లసామ్రాజ్యమనిన తెల్లవారి సామ్రాజ్యమా? లేక యే జాతికి చెందినను యేమతమునకు చెందినను సమానహక్కులు ప్రసాదించు సామ్రాజ్యమా?

దక్షిణఆఫ్రికాలో నున్న భారతీయులలో నైదింట నాలుగుపాళ్ళు పలసకూలీలు, అనుభవముగల కార్మికులు. కొలదిభాగము హిందుదేశపు మహమ్మదీయులు కూడగలరు. ఇంతమందిని చిక్కులు పెట్టుచున్నందులకు సామ్రాజ్యాధికారు లీ ప్రత్యుత్తర మియ్యవలసియున్నది.

ప్రప్రథమముగ కూలీలని యురోపియనులు భారతీయులను వాసకాలము ముగిసినపిమ్మట అచ్చటనే స్థిరనివాస మేర్పరచుకొనునటుల యెరబెట్టుచూపిరని యిదివరకు దెలిపియుంటిమి. కాని వీరిమూలమున నొక భయము కలదు. హైందవులసంఖ్య నానాటికి హెచ్చుచువచ్చెది. హిందుదేశస్థులగు వర్తకులకును అచ్చటివర్తకులకును పోటీ యధికమగుచు వచ్చెను. కావున భారతీయులొక కారణమునిమిత్తమై యనవసరముగను కొన్నారు, మరియొక కారణమునుబట్టి వెడలగొట్టవలసి వచ్చియుండెను. "అప్పకావలె, బువ్వకావలె" అను సామెత సార్థకమయ్యెను.

నేటాలునందున్న హైందవులు ఆఫ్రికాలో తక్కినప్రదేశములలో నున్నవారికంటె మూడురెట్లధికముగ నుండిరి.

వీరు వలసపద్ధతులలో జిక్కుకొని అష్టకష్టములబడిరి. వీరిని తరిమివేయుటకు సాక్కుతరువాత హక్కులాగివేయబడెను. కాలనీ యొక్క ముఖ్యోద్దేశ్యము వీరిని వెడలగొట్టుటయే. వలసవిధానమునకు లోబడిన హైందవులను తప్ప. తక్కిన హైందవులను వెడలగొట్టు నిమిత్తము వారి జీవితములను దుర్భరముగ జేసివైచిరి. కొంత కాలము హైందవులనుభవించిన నియోజకహక్కులనుకూడ వదలుకొనవలసివచ్చెను. హైందవ వర్తకులు లైసెన్సులనిచ్చుటలోను, ట్రాన్సుఫరు చేయుటలోను మిక్కిలినిరంకుశవర్తనకు లోనైరి. ఇటువంటి లైసెన్సులు 10 సంవత్సరకాలములో రద్దయి. హైందవులు కోర్టులలో వర్తకముజేయుటకు తావులేకుండజేయుటకు శాసనమును ప్రవేశపెట్ట యత్నించిరి. సామ్రాజ్యప్రభుత్వమువారట్టి యక్రమశాసనముల కంగీకరించనందున వీరిప్రయత్నము వీగిపోయెను.

గత్యంతరము లేక వీరు మరియొక మార్గమును త్రొక్కిరి. వలసవిధానము క్రిందవచ్చుటకు నాటికి స్థిరనివాసము లేర్పరచుకొనిన హైందవులపై పోలుటాక్సు విధింపబడెను. ఇందులో రెండు యుద్దేశ్యములు గలవు. వలసకాలము ముగియగనే భారతీయులు తిరిగి వలస విధానమున కొడంబడవలెను. ఈ శాసనము 1901 లో నమలు జరుపబడెను. మగవాడైనచో 10 సంవత్సరములు దాటిన ప్రతి వాడును రు 45 ల పన్ను వంతున కట్టవలెను. స్త్రీయైనచో 13 యేండ్లు దాటిన యెడల పన్నును కట్టవలెను. ఈపన్ను సంవత్సరమునకొక పర్యాయము కట్టవలసి యుండెను. కట్టని యెడల ఖైదనుభవించవలెను. ప్రజలలో నీశాసనము దుర్మార్గమును పెంపొం

దించెను. ఇండ్లదోచుట, స్త్రీపురుషులమానుష జీవితము లను గడుపుట యివియే దీనియొక్క ఫలితములు. నేటాలు లోని గొప్పయధికారులే యీవిషయము నంగీకరించియు న్నారు. కాలనీవాసులు తమకు "హిందువులు కావలసియు న్నారు. కాని స్వతంత్రులగు హైందవులక్కరలేదు. తెల్ల జాతివారగు తోటయజమానుల ప్రయోజనము నిమిత్తము బానిసత్వమున కంగీకరించి వలసకూలీలుగ మాత్రమే యుండుటకు భారతీయు లంగీకరింపవలయును" అనిస్పష్ట ముగ తెలిపిరి.

అంతట ఆందోళన ప్రారంభమయ్యెను. ఈశాసన మును రద్దుచేయవలసినదిగ ఘోష పెట్టిరి. అపుడు నేటాలు తోటయజమానుల సంఘమువారీ తీర్మానమును గావించిరి. "3 పౌండ్ల పోలుటాక్సును రద్దుచేయుటవలన కూలీలు లభించరు. కనుకదక్షిణాఫ్రికా శ్రేయోభివృద్ధికిది హానికరము." ఈతీర్మానమును ప్రతిపాదించుచు, సర్ థామస్ హైస్లాప్‌గారిట్లు చెప్పియుండిరి. "ఈశాసనముయొక్క యుద్దే శము హైందవులు స్థిరనివాసము లేర్పరచుకొనకుండునట్లు చేయుటయే. కాలనీలలోనున్న హైందవులకిది వర్తింపజేయ బడినది. ఈశాసనము రద్దుచేసినయెడల హైందవులు స్వతం త్రులగుదురు. హైందవులు వలసకూలీలుగ నుండవలెను కాని స్వతంత్రులుగ నుండరాదు." ఈపరిస్థితులు ఒకట్రాన్సువాలు కుమాత్రమే సంబంధించినవికావు. దక్షిణాఫ్రికాయందంతటను గూడ యనుభవమింతియే. దక్షిణాఫ్రికా జనసంఖ్యలోని 150,000 లలో నాలుగింట మూడుపాళ్ళు నేటాలులో నుండిరి.

ఇంతలో బోయరు యుద్ధము తటస్థమయ్యెను. అంతట నేటాలులోని భారతీయులు తమ కష్టసుఖముల నటుంచి సామ్రాజ్యమునకు సేవ జేయవలెననెడి తలంపుతో సన్నద్ధులైరి. కాని హైందవులున్న నీచదశలో, రణరంగమున స్వయముగ పాల్గొనుటకు వీలు లేకపోయెను. గాంధిగారి నాయకత్వము క్రింద వాహకదళము (Stretcher-bearer corps) నొకదానిని తయారుచేసి తమయొక్క విశ్వాసమును, శిక్షణను వెల్లడి చేసిరి. ఈ సేవను ప్రభుత్వము వారెంతయు కొనియాడిరి. దీనినిబట్టి మరికొంతకాలము ఐరోపియనులు సద్భావమును చూపిరి. కాని పూర్వపు నిరంకుశచర్యలు ప్రారంభమగుట కెంతయూ కాలము పట్టలేదు.

నేటాలులోని పరిస్థితులిట్లుండగ, బోయరుయుద్ధానంతరము ట్రాంసువాలులోని అమానుషకృత్యములు హెచ్చసాగెను. అప్పుడు ప్రెసిడెంటు క్రూగర్ గా రధికారము చేయుచుండిరి. వీరు హైందవులకు వ్యతిరిక్తముగ గావింపదలచిన శాసనము కూడ, ఇంగ్లాండు దేశము దక్షిణాఫ్రికాలోని రెండు రిపబ్లికులతో పోరుటకు గలకారణములలో నొకటి. ఈ రెండు రిపబ్లిక్కులు అంతరించిన పిమ్మటకూడ నిటువంటి శాసనము మరింత భయంకరరూపమును దాల్చునట్లు చేసిరి. ట్రాంసువాలునకు బాధ్యతాయుత ప్రభుత్వమొసంగిన తరువాత ప్రథమమున ట్రాంసువాలు లెజిస్లేటివు ఎస్సెంబ్లీలో హైందవులకు వ్యతిరిక్తముగ క్రొత్తశాసనము ప్రవేశపెట్టబడెను. రెండు సభామందిరములలో చర్చలేకనే, ఒక్కరైనను వ్యతిరేకాభిప్రాయము వెలిబుచ్చకనే, అది శాసనము గావింపబడెను.

ఈ శాసనమునుబట్టి, భారతీయులెవరు నీరాష్ట్రమున ప్రవేశింప కుండ నిషేధింపబడిరి. ఆ రాష్ట్రములో నదివరకేయున్న భారతీయులకు తమ పేర్లను రిజిష్టరుచేయవలసినదిగను, రిజిష్టరుచేయుటలో పది చేతివ్రేళ్ళ ముద్రలను వేయించునటులను శాసించిరి. హైందవులు దీనిని రద్దుచేయవలెనని యనేక విజ్ఞప్తులను పంపిరి. లాభము లేకపోయెను. అంతట నిరాశ అధికమయ్యెను. రాజీకుదర దయ్యెను. సామ్రాజ్య ప్రభుత్వము వారు హైందవులను అవమానము, నిరంకుశ చర్యలనుండి రక్షించుటకు నిరాకరించిరి. అంతట భారతీయులు అవమానకరములగు యీకార్యములకు దోసిలొగ్గుటకంటె, జెయిలుకుపోయి బాధల ననుభవించుట యెక్కువ శ్రేయస్కరమనియు ఆత్మ గౌరవయుతమనియు కృతనిశ్చయులైరి. ఈపోరాటము 1906 సం॥లో ప్రారంభమై నాలుగేండ్లవరకు జరిగెను. ఈ నాలుగేండ్లలో దేశీయులు పడిన బాధలను వర్ణింపనలవికాదు. ఒక మగవారే కాదు. స్త్రీలుకూడ తమ భాగమును ఆనందపూర్వకముగ నెరవేర్చి యుండిరి. ఈపోరాటములో శిక్షితుల సంఖ్య 3500. 100 మంది దేశాంతరవాసమునకు బంపబడిరి. అనేక కుటుంబములు కూలినవి. స్త్రీలు, బిడ్డలు ప్రాణములను గోల్పోయిరి. వ్యాపారము లంతరించెను, భారతీయులెల్లరు నిరుపేదలైరి. ఈపోరాటము పశుబలసమన్వితమైనది గాదు. ఆధ్యాత్మికశక్తికాలవాలమగు సాత్వికనిరోధమే భారతీయుల యాయుధము. గాంధిమహాత్ముడే అధ్వర్యము వహించెను. ఈపోరాటము తుదివరకు సాగెను. ఇంతలో పంచమజార్జి చక్రవర్తి సింహాసనము నధిష్ఠించెను. అప్పటి ప్రభుత్వమును

హస్తమునం దుంచుకొనిన స్మట్సుగారికిని గాంధిమహాత్మునికిని రాజీ కుదిరెను. రాజీషరతులలో ట్రాంసువాలు ప్రభుత్వము వారు కావించిన శాసనము రద్దుచేసికొనుట యొకటి. మున్ముందు వలసపద్ధతికై యేశాసనము కావించినను, హిందువులకును తదితరులకును జాతిమతవైషమ్యములు పెంపొందించు నిబంధనల నేమియు చేయరాదనుట రెండవది. ఈ రాజీ ట్రాంసువాలుకు మాత్రమే సంబంధించుటచేత, దక్షిణాఫ్రికాలోని తక్కిన రాష్ట్రముల కిది వర్తించదు. ఇంతలో దక్షిణాఫ్రికాలోని నాలుగు రాష్ట్రములైక్యత చెందినవి. అంత గాంధిగారు ట్రాంసువాలులోని హైందవులకు మాత్రమే ఇట్టి మేర్పాటు చాలదనియు, దక్షిణాఫ్రికాకంతకును వర్తింపజేయవలెననియు తెలిపియుండెను. దక్షిణాఫ్రికా యూనియనుకంతకును వర్తించుశాసనము చేయవలసినదిగ గాంధికోరియుండెను. వారు రెండు షరతుల నేర్పచుట కంగీకరించిరి. జాతిభేదములు తొలగించుట, యూనియను కంతకును సమాన హక్కులను ప్రసాదించుట, యని సామ్రాజ్య ప్రభుత్వము వారే తమ నివేదికములో పట్టుబట్టిరి. అపుడు క్రూప్రభువు కలోనియల్ సెక్రిటరీగ నుండిరి. క్రూప్రభువు 1910 అక్టోబరు 3 వ తేదిని పంపిన నివేదికములో కేపు కాలనీయందును, నేటాలు, ట్రాంసువాలులందును జాతిభేదములను పెంపొందించునట్టికాని పౌరులహక్కులను చెడగొట్టునట్టికాని యేవిధమైన శాసనమంగీకరింప బడజాలదని తెలిపియుండెను. 1911 లో ఈరాజీ కనుకూలించునట్లు చట్టము నొకదానిని తయారుచేయుటకు ప్రయత్నించిరి. 1912 సంవత్సర

ములో నొకచట్టము ప్రవేశపెట్టబడెను. ఆ చట్టములో కొన్ని లోపము లుండియుండెను. కాని గాంధిగారి సలహాపై జెనరల్ స్మట్సుగారు మార్పులను కావించిరి. శాసన సభ్యులలో ననేకమంది వ్యతిరేకాభిప్రాయము కలిగి యుండు టచే చట్టము నంగీకరింపజేయుటకు సాధ్యము కాలేదని తెలియ బరచిరి. ఆచట్టము పసంహరింపబడెను.

కాని సాత్విక నిరోధులకు మాత్రము విశ్వాసముకలుగు నట్లు రాజీషరతులు, మరియొక శాసనము ప్రవేశపెట్టువరకు, అమలు జరుపబడునని చెప్పిరి.

గోఖ్లేగారి పర్యటనము.

ఆఫ్రికాలోని హైందవుల యాహ్వానముపై గోఖ్లేగారు ఆఫ్రికాకుబోయి స్వయముగబరిస్థితులను తెలిసికొనిరి. ముఖ్య స్థలము లన్నిటిని సందర్శించిరి. అనేకసభలలో నుపన్యసించిరి. ప్రిటోరియాకుబోయి అధికార వర్గములో మంత్రులగు జెనరల్ బోథా, జెనరల్ స్మట్సు, ఫిషర్ గారిని సందర్శించి సంప్రతించిరి. రాజీషరతులను కొనసాగింపవలెనని గోఖ్లేగారు కోరిరి. అందుకు మంత్రు లంగీకరించి కెనడాలోవలె హక్కులను నిర్ణయించువరకు అట్లనే చేతుమని నుడివిరి. గోఖ్లేగారు సంప్రతించిన రెండవ యంశము పోల్ టాక్సు. ఈ సందర్భములో ప్రభుత్వమువారు తమ అన్యాయమును గుర్తించిరి. దానివలన వచ్చు రాబడికూడ అతి స్వల్పమగుటచే సాధ్యమైనంతత్వరలో దీనిని రద్దుచేయుదుమని తెలిపిరి. మూడవ యంశము ఆయా రాష్ట్రములలో బ్రిటిష్ ఇండియనుల కుండవలసిన వర్తక, నివాస,ఆస్తి హక్కులుమున్నగునవి. మంత్రులు వీనినిజాగ్రత్తగ

నాలోచించుట కంగీకరించి కష్టములను తొలగింతు మనియు యేవిధమైన వైమనస్యములు పెంపొందింపకుండ శాసనముల నములు జరుపుదుమనియు తెలియబరచిరి. మంత్రులు తమ వాక్యములను కొనసాగించుకొన వలెననియే తలచిరి. కాని మంత్రి వర్గములోనుండి జెనరల్ హార్ట్జాగ్ అను నాయన చీలిపోయి ప్రతిబంధకములను కలుగజేయ నారంభించెను. జెనరల్ బోధాగారు సామ్రాజ్య ప్రభుత్వమువారి ఆజ్ఞపై హైందవులకు నదుపాయములను కలుగజేయు చున్నారను ఆందోళనను లేవదీసి బోయర్లను పురికొల్పెను. అంతట జెనరల్ బోధాగారు తమ కక్షిలో నంతఃకలహము లుదయించునని తలంచి ఆయాకక్షులవారికి తామెంత హైందవులకు వ్యతిరిక్తులో తానుగూడ నంతే వ్యతిరిక్తుడనని వాదించ జొచ్చెను కాని లాభము లేకపోయెను. ఆ సంవత్సరము వలస చట్టమును ప్రవేశపెట్టుటలో సభ్యులుహిందువులయెడ తమనిరసనభావములను వెలిగ్రక్కి ఆయాకక్షుల వారి నేకోన్ముఖులనుగ దెచ్చుటకు ప్రయత్నించిరి. మూడేండ్లక్రితమే రాజీషరతులపై సాత్వికనిరోధమాపబడెనో ఆషరతులను చెల్లింపలేదు. 1910 లో సామ్రాజ్య ప్రభుత్వమువారు విధించినషరతులకు భిన్నముగ వారు ప్రవర్తించుచుండిరి. తమ సాత్విక నిరోధమువలన గలిగిన ఫలితము లాంతరించెనని గాంధిగారును ఆయన యనుచరులును తెలిసికొనిరి.

సాత్వికనిరోధము.

ఇదివరకే హైందవులు తమ హక్కులను ఒకదానితరువాత నొకదానిని గోల్పోయిరి. యూనియను గవర్నమెంటువారు తమ వాగ్దానములను చెల్లింపనందున, గాంధిగారు

సాత్విక నిరోధమునకు మరల గడంగవలసివచ్చెను. వలసచట్ట మంగీకరింపబడిన తరువాతనైనను దక్షిణాఫ్రికా ప్రభుత్వము వారును సామ్రాజ్య ప్రభుత్వమువారును హైందవులకు గావించిన వాగ్దానములను చెల్లింతురని గాంధిగారు కొంతకాలము వరకు నమ్మియుండెను. గాంధిగారు కోరినషరతులు చాల మితమైనవి. గౌరవప్రదముగ వాటిని సంపాదింప గలిగిన యెడల, సాధ్యమైనంతవరకు సాత్వికనిరోధమునకు గడంగవలసిన యావశ్యకత లేకనే గడుపదలచెను. కాని యూనియన్ గవర్నమెంటువారు యేమాత్రము సౌకర్యము కావించలేదు. గోఖ్లేగారు ఫిషరుగారితో సంప్రతించినపుడు హైందవుల పక్షము వాదించిరి. కాని గోఖ్లేవంటి మితవాదియే తనవాదన నిరర్థకమయ్యెనని తెలిసికొనెను.

గాంధిగారి షరతులు.

గాంధిగారును సాత్వికనిరోధులును యీక్రిందిషరతులను కోరియుండిరి.

1. యురోపియనుల కవసరముకానట్టియు, స్వతంత్రరాష్ట్రమును ప్రవేశింప దలచుకొను హైందవుల నాపుటకవసరమైనట్టియు, చట్టములోని జాతిభేదమును పోగొట్టుటకు తగు ప్రకటనను కొట్టివేయుపలెను.
2. దక్షిణాఫ్రికాలో జననమొందిన హైందవులు కేపుకాలనీకి ప్రవేశించుటకుగల హక్కులను తిరిగి యొసంగవలెను.
3. గతడిశంబరులో నేటాలు సుప్రీముకోర్టువారు అంగీకరించినట్లు, హైందవులు కొన్ని సంవత్సరముల బాటు

నివసించి లైసెన్సు టాక్సు నిచ్చినచో స్థిరనివాస హక్కును పొందవచ్చును. ఆహక్కును పునస్థాపితము చేయవలయును.

4. ప్రథమమున వలసపోయిన హైందవులు చెల్లించవలసిన 3 పౌండ్ల (45 రూపాయల) పన్నునురద్దుచేయవలెను.

5. దక్షిణాఫ్రికాలో కాని, దక్షిణాఫ్రికా వెలుపలగాని, హిందు మహమ్మదీయ శాస్త్రముల ప్రకారము కావింపబడు ఏకపత్నీ వివాహముల నంగీకరించవలయును.

6. హైందవులకు సంబంధించిన శాసనముల నన్నిటిని సానుభూతితోడను మర్యాదతోడను వర్తింప చేయవలెను.

నూతన వలసచట్టములో ప్రయోగింపబడిన పదజాలమునుబట్టి 5 వ షరతు కోరవలసివచ్చినది. ఈచట్టములో వివాహములను గురించి యొకయేర్పాటు కలదు. దక్షిణాఫ్రికాలోతప్ప తక్కినప్రదేశములందుభారతీయులలో కావింపబడిన ఏకపత్నీ వివాహములు అంగీకరింపపడును. కాని దక్షిణాఫ్రికాలో హిందుమహమ్మదీయ శాస్త్రముల ప్రకారము వివాహములు కావింపబడినను అవి సమ్మతింప బడవట! పులిమీద పుట్రవలె, నేటాలు సుప్రీముకోర్టు వారొక కేసులో యొసంగిన తీర్పు ప్రజలపైబడెను. అదేదన, హిందుమహమ్మదీయసిద్ధాంతములప్రకారము కావింపబడినవివాహములు, ఏకపత్నీవివాహములైననుఅవియంగీకరింపబడజాలవనియే. ఈశాసనముప్రకారము ఏహైందవుని భార్యయైనను దక్షిణాఫ్రికాలో న్యాయశాస్త్రప్రకారమంగీకరింపబడదు. కనుక వివాహమైనహిందుముసల్మాను

యువతులు దక్షిణాఫ్రికాలో ప్రవేశింపనర్హులుగలిగియుండరు. అదివరకే అచ్చటనున్నయెడల ఆప్రదేశమును తాత్కాలికముగ వదిలి తిరిగి వచ్చుట కధికారములేకయుండురు. దక్షిణాఫ్రికలోని యురోపియను పత్రికలే యీతీర్పు నెవరును సహింపజాలరని వ్రాసియున్నవి. తెన్స్వాలమున ప్రజలక్రోధోద్రేకములు రిగుల్కాలువబడినవి.

పోరాటము.

భారతీయుల పోరాటము మరింత తీక్ష్ణత వహించెను. ప్రభుత్వమువారు సత్యాగ్రహుల యాశయములను లక్ష్యపెట్టలేదు. భారతీయుల యుద్రేకము నణచివేయవలెనని యిరోపియనులు ప్రభుత్వమువారిని కోరుటకు మొదలిడిరి. కాని గాంధిగారు తనబాధ్యతను సంపూర్ణముగ గుర్తించియే పోరాటమునకు తలపెట్టెను. రానున్న అపాయముల నన్నిటిని ఎరిగియేయుండెను. సామ్రాజ్య ప్రభుత్వమువారు సాత్విక నిరోధులకు తోడ్పడక పోవచ్చును. దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారు లొంగక పోవచ్చును. భారతీయులుగూడ గొప్ప కష్టముల పాల్పడవచ్చును. అయినప్పటికిని గాంధిగారు తమ ధైర్యమును గోల్పోవలేదు. ఆయన జయాపజయములు ఎవరి పక్షమునకురానున్నను తుదివరకు పోరాడుటకు కృతనిశ్చయుడయ్యెను. ఈ పోరాట మొకరాష్ట్రమునందున్నను దక్షిణాఫ్రికాకంతకును వర్తించును. పురుషులుమాత్రమే గాక స్త్రీలుగూడ ఈ పోరాటమునందు పాల్గొనిరి. కారాగృహములకు సంతోషముగా జనుచుండిరి. మానుషముగాడక క్రూరబాధలనన్నిటిని అనుభవించిరి. దక్షిణాఫ్రికాలోని

దుర్భరమైన కారాగృహవాసముగాని, లేశమాత్రము దయ లేని కాఫీర్ వార్డర్ల దురాగతములుగాని, మనవారల నిరుత్సాహ పరచలేదు. ఈ పోరాటమునందు రెండువేల కుటుంబములు పాల్గొనినవి. దాదాపు వీరందరును పలసపోయిన కూలీలే. ఈకూలీలు తమతమ పనులను మాని సమ్మెకట్టిరి. పోల్ టాక్సు రద్దు చేయబడనిదే, మన వలసకూలీలపై నాధారపడి యుండిన పరిశ్రమలు నశించునట్టి స్థితికివచ్చి ప్రభుత్వము వారు ఈసమస్యను పరిష్కరింపవలెనట్టి దుస్థితికి వచ్చిరి. ఇతర ప్రదేశములనుండి ఎట్టిసహాయము రాకున్నను సాత్విక నిరోధు లలో చాలభాగము వెనుకకు మరలిపోయినను, పోరాటము యొక్క ఫలిత మగమ్యగోచరముగనున్నను 100మందిపురుషు లును 40మందిస్త్రీలునుతమమనోభీష్టమును నెరవేర్చుకొనుటకై కృతనిశ్చయులై యుండిరి కాని ఏమాత్రము జంకలేదు. దక్షిణాఫ్రికాలో మన వారల సత్యాగ్రహములో [illegible] త్యాగమే సరియైన మార్గమని మనవారలు గుర్తించియుండిరి. ఇట్లు పోరాడుచున్న భారతీయులకు హిందూదేశములో ధనము ప్రోగుచేయబడి పంపబడెను.

ప్రభుత్వ ధర్మము.

ఆఫ్రికాలోని భారతీయులు వలసపద్ధతులలో చిక్కు కొని యిష్ట కష్టముల బడుచున్నప్పుడు భారత దేశ ప్రభుత్వము వారి యొక్క ధర్మమేమి? దక్షిణాఫ్రికాలో స్వదేశీయు లగు యూరోపియనుల ప్రయోజనార్థము వారికితోడ్పడి భారత దేశవాసులను హింసించుటకు తలపెట్టుటయా? లేక 33 కోట్ల భారతీయులకు సంరక్షకులమని ప్రగల్భములు కొట్టెడి భారత

దేశ ప్రభుత్వమువారు విదేశములలోని భారతీయుల క్షేమ మారయుటమా ? మితవాదుల సహితము దక్షిణాఫ్రికాలోని యూరోపియనులతో హిందూదేశములోని సివిల్ సర్వీసు యుద్యోగములలో ప్రవేశించుట కస్వాతలేకుండునట్లు చేయుడని వాదించిరి. 1911 సం॥ నుండి హిందూదేశములోని రైల్వే కంపెనీలు దక్షిణాఫ్రికానుండి రాక్షస బొగ్గును తెప్పించుకొనుటకు మొదలిడిరి. దానికి ప్రభుత్వమువారు కూడ అనుజ్ఞ నిచ్చిరి. ఈ అనుజ్ఞ రద్దుచేయవలసినదిగ మితవాదులు వాదించిరి. అకాలములో మితవాదులే కాంగ్రెసు నడుపుచుండిరి.

బోయరు యుద్ధానంతరము.

బోయరుయుద్ధానంతరము వలసకూలీల స్థితిగతులను విచారింతము. కేపుకాలనీలో నేటాలులలోగూడ వలసపద్ధతిని ప్రవేశించువారు యురోపియను భాషాపాండిత్యము కొంత యవసరమని నిర్ణయించిరి. ఈ నిబంధనలు జరుపుటలో నాయారాష్ట్రములవారు రాజ్యాపద్ధతులకు గడంగిరి. ట్రాంసువాలుకు వలసపోవు భారతీయులు 3 పౌండ్లనిచ్చి రిజిస్టరుచేయించుకొనవలెను. యురోపియనులుమాత్రము చెల్లింపనవసరములేదు. ఆరెంజిఫ్రీస్టేటులోనికి భారతీయులు నిషేధింపబడిరి. అప్పటికైదేండ్లక్రితము ట్రాంసువాలు ప్రభుత్వమువారు రెండుక్రొత్తశాసనములను కావించిమరింతచిక్కుసు దెచ్చిపెట్టిరి. ఆరాష్ట్రములోనికి హైందవుల రాకడ దడసిరి. ఉన్నవారు రిజిస్టరు చేసికొనవలెనని నిర్బంధించిరి. గాంధిగారినాయకత్వముక్రింద భారతీయులు పోరాడి యాశాసనములను రద్దుచేయునట్లుచేసిరి. దక్షిణాఫ్రికాకంతకును వర్తించునట్లొక

యేర్పాటును గావించిరి. దక్షిణాఫ్రికాలో ప్రవేశింపదలచు వారందరును యురోపియను భాషాపరిచయము కొంతవరకు కలిగియుండవలెనను యేర్పాటుచేయబడెను. తరువాత ట్రాంసువాలులోకూడ యీహక్కును తిరిగి ప్రతిపాదించగలిగిరి. 16 సంవత్సరములనుండి భారతీయుల నిషేధించిన ఆరెంజియాలోకూడ నీయేర్పాటును చేయగల్గిరి.

నూతనపు ఏర్పాట్లు.

అందరికిని ఒకేచట్టము చేయబడినను అమలుజరుపుట అధికారవర్గము చేతులలో నుండుటచే, భారతీయులనందరను రాకుండ చేయువచ్చుననుభయము గాంధిగారి కుండియుండెను. అపుడు ఆస్ట్రేలియాలోకూడ నట్లనే జరుగుచుండెను. కనుక విద్యానిబంధన యెంత కఠినముగనున్నను, ప్రతియేఁడాది వలస రానున్న భారతీయుల సంఖ్యకు పరిమితి నేర్పరచవలెననియు నూటికి 40 మందినైనను రానీయవలెననియు కోరి అట్టి యేర్పాటును చేయించెను. గాంధిగారును వారి యనుచరులు నంతటితో సంతృప్తిపడిరి. వలససమస్యకు విశ్రాంతినియ్య నిశ్చయించిరి. అప్పటికి మున్ముందు రానున్న నూతనపు విపత్తులు గోచరము కాలేదు. ప్రభుత్వోద్యోగములలో ప్రవేశించుదమనెడి యభిలాషకాని, నియోజక హక్కులను బడసి ప్రజాహిత జీవితము గడిపెదమనెడి కుతూహలముకాని అపుడు భారతీయులకు లేకుండెను.

సమత్వము.

పౌరత్వహక్కులలో సమత్వమనిన, భారతీయులుకూడ యురోపియనులవలెనే దక్షిణాఫ్రికాలో ప్రవేశించుటకు అధి

కారము కలిగి యుండుటయే. ఈక్రింది విషయములను బట్టి యేయేవిషయములలో సమత్వముండవలెనో తెలియగలదు.

1. అవసరమగుచో తాత్కాలికముగ భారతీయు లాదేశ మును వదలి తిరిగి వచ్చుటకు సౌకర్యములను కలిగి యుండుట. ఇందుల కేవిధమైన ప్రతి బంధకముండ రాదు.
2. ఆదేశములో నొకరాష్ట్రమునుండి మరియొక రాష్ట్ర మునకు దిరుగుటకు స్వతంత్రమును గలిగియుండుట.
3. వారిష్టమువచ్చిన స్థలములలో నివసించుటకు హక్కు లుండుట.
4. భూమి, యితర ఆస్తియున్నగు వాటిని సంపాదించుటకు సౌకర్యములుండుట.
5. వర్తకముచేయుటకుగాని, యితర వ్యాపారము చేయు టకుగాని స్వతంత్రత యుండుట.
6. వారిబిడ్డలకు విద్యగరపుటకై ప్రభుత్వమువారు సహా యము చేయుచుండుట.
7. సామాన్య దేశీయు లనుభవించని యేకష్టములు భార తీయు లనుభవించకుండునట్లు చేయుట.
8. రాచకీయమునగాని, మ్యునిసిపల్ వ్యవహారములందు గాని నియోజక హక్కులుండుట.
9. ప్రభుత్వోద్యోగము లు ప్రజాహితైషివిధమున భారతీయుల కందుబాటులో నుండుట.

పై తొమ్మిదింటిలోను నిశ్చయముగ భారతీయుల కేసౌకర్యమును లేదు.

ఆరాత్రినుండి పోయిన యొకవృద్ధురాలు 3 పౌండ్ల పన్ను నిచ్చుటకు నిరాకరించి ఆరు పర్యాయములు జెయిలుకు బోయె నట. ఇట్టి పోలుటాక్సుకూడ 1914 తో రద్దు చేయబడెను. కొంతకాలమునకు భారతీయుల పోరాటముయొక్క యొత్తిడికి తాళలేక యురోపియనులు ఒక యంశము తరువాత నొక యంశమును వదలుకొనజొచ్చిరి. కాని పాశ్చాత్యదేశము లలో సంస్కారణములనెంటిశత్వము ఒకదాని వెనుకనొకటి వెంబ డించును కదా! దొరలుపూర్వశాసనములను రద్దుచేసికొనుచు భారతీయుల యభివృద్ధికి మాత్రము నిరోధముల కల్పించుటకు మొదలిడిరి. కొంతకాలము భారతకూలీలను స్వదేశమునకు నిర్బంధముగ పంపమొదలిడిరి. ఈపద్ధతియు ననుకూలించ లేదు. తదుపరి ఎవరైనను స్వదేశమునకు ఐచ్ఛికముగ బోదలచినచో, వారిని పంపివేయ నిశ్చయించిరి. ఇందు లోను లాభము కనుపించకపోగా, మనవారి కష్టములు మెండయ్యెను.

అసంతృప్తి.

వలన కూలీలకు రానురాను కొన్ని సంస్కారణముల నిచ్చిరి. అంతటవారు స్థిరనివాసముల నేర్పరచుకొని స్వతంత్ర వ్యాపారములకు గడంగి జీవనోపాధిని గలుగజేసి కొనుటకు మొదలిడిరి. హైందవుల వ్యాపార మధికముగా సాగెను. వీరి దగ్గర వస్తువులు స్వల్పధరలకు దొరకును. యురోపియనుల వద్ద దొరకు సరకులధర లధికము. అందువలన ఐరోపియనుల వర్తకములకును అమిత లాభములకు నిరోధము కలుగు చుండెను. ఆ కారణముచే శాసనముల మూలమున నేమి

అధికారరీత్యానేమి వారు హైందవుల నణచివైచుచుండిరి. యొకసంగతి గలదు భారతీయులునిర్మించుకొనుగృహముల సందర్భమున యురోపియనులు కావించు నిరోధమునకు మేరలేదు. ఎత్తు ప్రదేశములన్నియు యురోపియనులచే నాక్రమింపబడెను. పల్లపు ప్రదేశములు తడి ప్రదేశములు భారతీయుల పరము కావింపబడెను. రోగము లన్నియు భారతీయులవంతు. భోగభాగ్యము లన్నియు యురోపియనుల వంతు. పైభారతీయుల గృహములను యురోపియనులు క్రయము వ్రాయించుకొని వర్తకహక్కులను బడయవచ్చునుకాని హైందవులు మాత్రము యురోపియనుల సౌధములనుకాని స్థలములనుకాని క్రయము వ్రాయించుకొనుటకు వీలులేదు. ఇందు మూలమున అసంతృప్తి ప్రబలసాగెను.

ఆసియావాసుల విచారణసంఘము.

దక్షిణాఫ్రికాలోని ఆసియాఖండవాసుల దుస్థితినారయుట కొకసంఘ మేర్పరుపబడెను. ఈసంఘమువారు విచారించి తెలుపవలసిన యంశము లేవనగా.

1. దక్షిణాఫ్రికా యూనియన్ వారిక్రింద నున్న స్థలములనుకాని స్థలములకుసంబంధించిన హక్కులనుగాని ఎంతవరకు సంపాదించవచ్చును ?
2. భారతీయులు వర్తకము, వ్యవహారము, యెంతవరకు చేయవచ్చును?

ఈ ఉపసంఘమువారికి భారతీయులయెడ ఉదారభావము లేమియు లేవు. వీరు సూచించిన సలహాలనుబట్టి వీరియొక్క

సంకుచితదృష్టియు, యురోపియనులయొక్క ప్రాబల్యమును స్పష్టపడగలవు. వారి సూచన లేమనగా:—

1. 1885 సం॥పు (ట్రాంసువాలు) 3 వ చట్టము; ట్రాంసువాలుగోల్డు లా (1908 సంవత్సరపు నెం 35 రు శాసనము; 1919 సం॥ పు నెం 37 రు శాసనము) రద్దుచేయబడరాదు.

ఈ శాసనమునుగురించి కొంచెము తెలిసికొందము. 1885 సం॥ పు మూడవచట్టము ననుసరించి ఆసియావాసులు స్థలహక్కులనుగలిగి యుండరాదు. వీరికొరకు కొన్ని ప్రత్యేక స్థలములుంచబడును. అక్కడనే భారతీయులు నివసించవలెను. వర్తకము చేసికొనవలెను. కాని యురోపియనులు మాత్రము తమ యిష్టమువచ్చిన స్థలములలో నివసించవచ్చును. వర్తకము చేసికొనవచ్చును.

2. ఆసియా వాసులను నిర్బంధముగ స్వదేశములకు బంపరాదు.

3. ఐచ్ఛికముగ స్వదేశములకు బోవుటకు ఆసియావాసులను ప్రోత్సహించవలెను.

4. ఆసియా వాసులను నిర్బంధముగ చీలదీయరాదు.

5. ఒక విధమగు ఐచ్ఛిక విభజనమును ప్రవేశ పెట్టవలెను. ఈ విధానమునుబట్టి మ్యునిసిపాలిటీల క్రిందిహక్కు లుండవలెను.

i ఆసియా వాసులకు నివాస స్థలముల నిర్ణయించుట.

ii పట్టణములోని కొన్ని వీధులను కాని కొంతప్రదేశమునుకాని ఆసియా వాసుల వర్తకము నిమిత్త

ము ప్రత్యేకించుట. ఉన్న లైసెన్సుదారుల నందరను క్రమక్రమముగ నీప్రదేశమునకు జేర్చుట.

6. ఈస్థలములు ప్రత్యేకసంఘమువారిచే నిర్ణయించ బడవలెను. ఈ సంఘములో స్వేచ్ఛాపరులుందురు. వీరుస్థలములను నిర్ణయించుటలో మ్యునిసిపల్ సంఘమువారిని భారతీయులను సంప్రతించవలెను.

7. నేటాలులో ఆసియావాసులు స్థలములను సంపాదించుకొని వ్యవసాయము కావించుకొనవలెనన్న, పట్టణములకు బయట అనగా సముద్రతీరమునకు 20, 30 మైళ్ళ లోపునమాత్రమే సంపాదించుకొనవలసి యుండును. ఈసలహా చేయుటలో విచారణ సంఘమువారు విచిత్రముగురీతిని వ్రాసియున్నారు. పల్లపుప్రదేశమగు సముద్రతీరమునందలి శీతోష్ణస్థితి హైందవుల కనుకూలించునట. అక్కడ వ్యవసాయపద్ధతులు వీరికిమాత్రము అనుకూలించునట. అందువలన భారతీయులు మెత్తు ప్రదేశములకు బోనిరాకరించుచున్నారట !

8. 1885 సం॥ పు 3 వ శాసనము. (ట్రాన్సువాలు) ర్యేడ్, అలెగ్జిస్ట్ర పాల్, పీటర్సు బర్గుజిల్లాలకుమాత్రమే వర్తింపజేయవలెను.

9. జూలులాండ్, టాన్స్కీన్‌లలోని ఆసియావాసులకు వర్తించు ప్రస్తుతపు శాసనములలో నేమార్పును జేయరాదు.

10. దక్షిణాఫ్రికా యూనియనులోని అన్నిరాష్ట్రములకును వర్తించునటుల "లైసెన్సు లా"ను యేర్పాటుచేయవలెను. ఇది ఆచరణ యోగ్యము కానియెడల, కేపు రాష్ట్రము ట్రాంసువాలు నేటాలులలోని వర్తక లైసెన్సులకు సంబంధించిన చట్టములను క్రోడీకరించి సర్వతోముఖమైన చట్టము నొకదానిని తయారుచేయవలెను. ఈ చట్టములో చేర్పబడవలసిన యంశము లేవనగా:-

i మ్యునిసిపల్ సరిహద్దులలోని వర్తక లైసెన్సులు (మద్యపానమునకు సంబంధించినవి తప్ప) మ్యునిసిపల్ సంఘములచే ఇవ్వబడి కేపు కాలనీలోని డివిజనల్ సంఘములకును ఇతర రాష్ట్రములలో ప్రత్యేక లైసెన్సులకు సంబంధించిన ఉద్యోగులకును వశపరచ వలెను.

ii క్రొత్త లైసెన్సును నిరాకరించుటకు కారణములను నిర్ణయించవలెను.

iii ఏ లైసెన్సునైనను నిరాకరించుటకు కారణములను, దరఖాస్తుకనుగుణముగనట్టి గాని ప్రత్యేకమైన కారణ సాక్ష్యములతో వివరించవలెను.

iv దరఖాస్తుదారునకు కావలెను లైసెన్సునివ్వబడ యుటవలనగాని తాను చేయదలచిన వ్యాపారమును నడుపుటకుగాని అర్హత లేనివాడని నిర్ణయించు సందర్భములలో ప్రత్యేక విచారణసంఘమునకు అంత్యముగ అప్పీలు చేసికొన వచ్చును.

v లైసెన్సు దారులనుకాని యితరులనుకాని దుకాణము భాండారము లేక యితర వ్యవహార స్థలములలో నివసింపరాదని ఉత్తర్వుచేయు అధికారము మ్యునిసిపలు సంఘమువారి కుండవలెను.

11. వలన శాసనములను అమలు జరుపుటలో ఏమాత్రపు ఉదార స్వభావమును చూపరాదు. నిషేధింపబడిన కూలీలు ఈ శాసనములను అతిక్రమించిన యెడల బాగుగా దండింప వలయును.

12. ఆస్యా వాసుల యెడల ప్రభుత్వమువారు నడుపు పరిపాలనా పద్ధతిని ఒక యుద్యోగి చేతిలో నుంచవలయును. యావ దధికారము ఈ యుద్యోగిచేతిలో నుంచును. ఈ యుద్యోగియే భారతీయుల బాగోగులకు బాధ్యత వహించును. ఇతడు సాధారణముగ ఐరోపియను డగుటచే ఈతనిదృష్టి అంతయు ఐరోపియనులపై వారి స్వలాభములపై ప్రసరించునే కాని భారతీయులు ఎట్టి అధోగతి యందుండినను ఈ యుద్యోగి లక్ష్య పెట్టకపోవుటతరచుగ జరుగుచుండును.

లైసెన్సు నిబంధనలు.

లైసెన్సులను ఈక్రింది కారణములచే నిరాకరింపవచ్చును.

1. లైసెన్సులకు సంబంధించిన స్థలములు అనుకూలముగ లేనప్పుడు.

2. ఆస్థలములలో జరుప దలచిన వ్యాపారము ఆప్రదేశమునకు అనుకూలముగా నప్పుడు.

3. అట్టి వ్యాపారమునుజరుపుటకుగాని లైసన్సును పొందుటకుగాని అర్హత లేనప్పుడు.

ఈ కారణముల నన్నిటిని సిర్ణయించునది భారతీయుల యోగ క్షేమములను కోరని విదేశీయులే. పాడుపడిన స్థలములను హైందవులు బాగుచేయుటయు అట్లు బాగుపడిన స్థలములను విదేశీయు లాక్రమించుకొని భారతీయులను తరిమివేయుటయు జరుగుచున్నది. హైందవులు ఆఫ్రికాలో ప్రథమమున నివాస మేర్పరచుకొనిరి. కేన్ అనుపేరుగల హైందవుడు వాస్కోడగామాను హిందూదేశమునకు దారిచూపి తీసుకువచ్చెను. డాక్టరు లివింగ్‌స్టన్‌గారికి వెళ్ళికి సహాయము చేయుటకు స్టాల్‌కీగారు జావించిన యత్నము మొకట హైందవులచే నిర్మింపబడెను హిందూదేశ కూలీలు ఉగాండా రైల్వేను కట్టిరి. ఒక హైందవుడీ కంట్రాక్టును తీసుకొనెను. హిందూదేశపు చేతి పనివాండ్రు తమ హస్తనైపుణ్యముపయోగించిరి. అటువంటి భారతీయులే నేడు రైల్వేలలో ప్రవేశించుట కధికారము లేదు.

తుది పలుకు.

ఇట్టి విపత్తులను తొలగింప కాంగ్రెసు నాయకులును తదితరులును కూడ పెక్కువిధముల బాటుపడు చుండిరి. మొన్న మొన్నటి వరకు ప్రభుత్వము వారికి విషయమై విన్నపములను పంపుచునే యుండిరి కాని వారి ప్రయత్నములు నిరర్థకము లయ్యెను ఇంతలో నైరోపా సంగ్రామ మేతెంచెను. ఆంగ్లమంత్రులు యుద్ధమును జయప్రదముగ జేయనెంచి తమ యధీనమున నున్న ప్రజల తోడ్పాటును కోరి యుండిరి.

లోనున్న భారతీయుల నీచదశను బారదోలుట యొక్క వర
తుగ దెలిపి యుండిరి. అందులకు వారు సమ్మతించిరి. కావు
ననే యుద్ధము జరిగినంత కాలమును భారతీయుల స్థితి మంచి
దిగ కన్పట్టెను. ప్రభుత్వము వారిని ఈ సందిగ్ధస్థితి నుండి
తప్పించుటకు భారతీయులు తమ బాధలను మరచి సహాయము
కావించిరి. కాని యుద్ధానంతరము పూర్వపు విరోధభావ
ములు పునర్జనన మొంది జాతిమత భేదములు పునర్వికాసము
జెందెను. ప్రభుత్వము వారితో మొరపెట్టి పాటుపడిన కొల
దిన [illegible] చే[illegible]బడినను కొం[illegible]లము క్రిం
దట [illegible] పోవు పద్ధతుల క్రింద కూలీల స[illegible]
నిలుపుదల చే[illegible] [illegible]పెట్టి
లా[illegible] పూ[illegible]ర్వ[illegible]
పని [illegible] చెను. [illegible]
వెరిగె[illegible] [illegible] లేదు. [illegible] వారి
దు[illegible]
జేరగ్గ[illegible] [illegible]కత
లేనట్టి [illegible] నీచదశ
యం[illegible]
[illegible] మనదేశ
ము [illegible] తప్పించి
చేయునదెవరు? [illegible] ప్రవృత్తి
లేక [illegible] మానవము
[illegible] చేసి రక్షించ
వలయును. [illegible] ప్రవృత్తిని
చూపి జీవనసంపత్తిని కల్గజేయవలయును.

మూడవ ప్రకరణము.

ఉగాండా, తూర్పుఆఫ్రికాలు.

ఉగాండా.

ఇక్కడనున్న హిందుదేశస్థులు నీచదశయందున్నారు. విద్యాసౌకర్యములులేవు. జర్మను ఆఫ్రికాలోనున్న దేశీయులగు పాలితులకు సహితము పాఠశాలలు నిర్మింపబడినవి. జాతి వైషమ్యములులేవు. అక్కడ వర్తకమునందు కాని, భవన నిర్మాణ విషయమునందుకాని పాలకులకును పాలితులకును నెట్టిపోరాటములులేవు. ఇక్కడ విద్యా విషయమున నైనను శ్రద్ధవహింపక పోవుట కడుశోచనియము. ఉగాండలోకూడ భూమిసందర్భములలో తగాదాలు వచ్చుచుండుటలేదు. కాని, అక్కడనున్న మిషను పాఠశాలలలో హైందవులను నీచముగ జూడవలెనని క్రైస్తవులకు బోధింపబడుచున్నది. ఇదియంత యు నక్రమము తెల్లవారి ప్రాపుచేరి వారిగౌరవమును సంపాదించువారు కొందరుందురు. యూరోపియన్లకు స్త్రీలను సప్లైచేయు ఆబ్బులుకూడ నున్నారట. పెద్దప్రదేశములలో మనవారికి స్థలసంపాదన కర్హతలేదు. క్రియమువలన నైనను యూరోపియనులనుండి భూమిని సంపాదించరాదు. పట్టణములలో నీవిచక్షణ బాగుగవ్యాపించి యున్నది. రైల్వేల లోగూడ హైందవులకు ప్రత్యేకస్థలములుగలవు. ఈస్థలములత్యంతదుర్భరస్థితి యందుండును. రైల్వేప్లాటు ఫారంమీాదికి మనదేశస్థులు పోరాదు. పోర్టర్లకును తదితరయుద్యోగస్థులకును లంచములనిచ్చి యూరోపియన్లు మనవారధోగతి

యందుండునట్లు చూతురు. ఈకృత్యములను ఆఫ్రికన్లచేత చేయించుచుందురు. తెల్లవారు హిందువుల బారినుండి ఆఫ్రికన్లను రక్షించుచుంటిమని ప్రకటించుచున్నారు. ఇదినిజము కాదు. ఆఫ్రికన్ల రక్షణకొరకు వీరిట్లు చేయుటలేదు. పోటీని నిలుపుదలచేయుటకు యత్నించుచున్నారు. ఈకారణముననే ఆంగ్లజాతిక్రిందనున్న కాలనీలలో జర్మనీవారినికూడ చేరనియ్యరు. ఒకవేళ జర్మనీవారిని రానిచ్చినను హైందవుల కనుజ్ఞనియ్యరు. హైందవులెపుడును సులభజీవితములను గడుపుచుందురు. ఖర్చుతక్కువ. కావున తక్కినవారితో పోటీకి నిలబడెదరు. దక్షిణాఫ్రికాలో హిందువులకును, యురోపియన్లకునుకూడ ఆఫ్రికావారితో కొంతవరకు సంబంధముండును. కాని తూర్పుఆఫ్రికాలో మాత్రము హైందవులును ఆఫ్రికా వాసులును కలిసియుందురు. యూరోపియన్ వర్తకులకు ప్రభుత్వమువారు కూలీలను బంపుచుండుట యాచారము. కాని హైందవవర్తకులు తమకూలీలను తామే సంపాదించుకొనవలసి యుందురు. ప్రతిస్థలమునందును తమ కూలీలు పారిపోవుచుండిరని యూరోపియన్వర్తకులు నేరములను మోపుచుందురుకాని మనవర్తకు లెన్నడెట్టి చాడీలకు దిగియుండలేదు. ఇందులకు హేతువేమి? కూలీలను హిందువులొక విధమునను తెల్లవారు మరియొకవిధమునను జూచుచుందురు. కూలీలను సప్లయిచేయుటకు ప్రభుత్వమువారు దోడ్పడుదురుగదా యని తెల్లవారు విఱ్ఱవీగుచుందురు. కావుననే వీరు కూలీలను నిరాదరించెదరు. మనవర్తకులకేసహాయమును ప్రభుత్వమువారిచ్చుటలేదు. కూలీలెప్పుడు వెడలిపోవుదురోయను

భయముతో వారికధిక వేతనముల నొసగుచు మనవర్తకులా దరబుద్ధితో చూచుచుందురు. మనదేశస్థులకును తెల్లవారికిని వసతి గృహములు వేర్వేరుస్థలములందుండును తెల్లవారి సౌఖ్యములకొరకు నీటి సదుపాయములను పారిశుభ్యము నవ నవమగు సౌకర్యములను ప్రభుత్వమువారు కలుగజేయు చున్నారు. నల్లవారు మిక్కిలి హీన స్థితి యందున్నారు కావున వారికి ప్రత్యేకస్థలముల నొసగితిమని వారు ప్రకటించు చుందురు. వారిని ప్రత్యేకస్థలములలో నుంచి వారిసౌఖ్య మునకు సుంతయు శ్రద్ధవహింపకపోవుటచే నిట్టి ఫలితముగల్గె నను విషయమును వీరు మరచుచున్నారు. ఎన్నికలలోగూడ జాతిభేధము చూపబడుచున్నది.

తూర్పు ఆఫ్రికా.

ఒకప్రదేశమెట్లున్నదో తెలిసికొనిన చాలును. తక్కిన స్థలములయందుకూడ నట్లేయుండును. మనదేశస్థులకు తక్కువ స్థానమొసంగబడినది. శాసనసభలయందును మున్సిపల్ సంఘములయందును వీరికి తగిన ప్రాతినిధ్యములేదు. ఇక్కడను జాతిమత విచక్షణమెంతు. తెల్లవారికిని నల్లవారికిని ప్రత్యేక స్థలములు —— వర్తకమునకువేరు? నివసించుటకువేరు, భూమి నిసంపాదించి ఎక్కడనోతమ నివాసముల నేర్పరచుకొనదలచి నను మనవారికిట్టి హక్కును లేదు. 1919 సం॥ లో 1వ చట్టమును చేసియుండిరి. ఇందైనను హైందవులకు తగినయేర్పాటులు గావించియుండలేదు. చట్టముతాత్కాలికమై యుండవచ్చును కాని ఇటువంటి అన్యాయమునకుదిగుట, వారియందు భౌతిక సిద్ధాంతములెట్లు మూర్తీభవించినవియు వెల్లడిచేయుచున్నది.

తూర్పుఆఫ్రికాలో యూరోపియనులకంటె హిందువులెక్కు వగ నున్నారట. అందువలన హిందువుల కెక్కువ ప్రాతినిధ్యము నిచ్చిన అధికారమంతయు వారికి హస్తగతమగునట. అందుకు వలయు సంఘనిర్మాణమును బాగుచేయవలెనుగాని మొదటికే ఇట్లులేకుండచేయుట శాస్త్రవిరుద్ధము. అకారణముగ నిట్టి అపోహలను భరించుచుండుట వారియొక్క హ్రస్వదృష్టిని వెల్లడిచేయుచున్నది. అధికారుల అజాగ్రత్తయే హిందువుల యధోగతికి కారణమని ఇండియా ప్రభుత్వమువారుకూడ 1920 సం॥ అక్టోబరు 20 తేదీని జారీచేసిన నివేదికమునందు దెలిపి యున్నారు. ఆనివేదికమునందే ఈక్రిందివిధమున వ్రాసియుం డిరి. "వర్తకస్థలములందు జాతిమత వైషమ్యములు పెంపొం దింపబడుచున్నవి. ఇది న్యాయబద్ధముగాదు. వేర్వేరుయాచార వ్యవహార సాంప్రదాయముల ననుభవింపదగిన జాతులను కలియకుండునట్లు జేసెగదుమాదురా! ఇది మీకుతగినలక్షణము గాదుఒకే వర్తకము చేయుచున్నకంపెనీలు వేర్వేరుస్థలములందుం డుట అసహజము." తూర్పు ఆఫ్రికాలోముఖ్యవర్తకస్థానమగు మొంబాసాయందు సమిష్టివర్తకము నేర్పాటుచేయుటకు కుతూ హలులైయున్నారు. ప్రొఫెసరు సింప్సనుగారీ క్రిందిపద్ధతు లను సూచించియుండిరి. నైరోబీలో రైలుస్టేషనుకును నదికిని మధ్యనున్న ప్రదేశము తెల్లవారికి యియ్యబడవలెను నది అవతలయొడ్డున హిందువు లుండవలయునట. మొంబాసా లో కిలిందినీ హార్బరుప్రాంతము యూరపియనులకట. ద్వీపమున కవతల హైందవులుండవలెనట. హైందవులవర్తకము విరివిగా కిసుముప్రాంతములో నొకచిన్న వీధిమాత్రము మనవారికిచ్చి

విశాలమగు మరియొకస్థలమును తెల్లవారి కియ్యవలెనట. చూచితిరా, యెక్కడచూచినను తెల్లవారికిసౌఖ్యము. నల్లవారికి కష్టము. తెల్లవారి లాభము, నల్లవారినష్టము. ఇందుల కెవ్వరొడంబడెదరు. యూరపియనుల కియ్యబడిన స్థలముల నిదివరకే హిందువు లాక్రమించియుండిరి. వారిని బలవంతముగ వెడలగొట్టుట న్యాయమా? మంచిస్థితియందున్నటు వంటిన్ని తమగృహములున్నట్టిన్ని స్థలములను కొనుటకు హిందువులకు హక్కులేదని తేలుచున్నది. జాతివిభేదములు వర్తకముతో సంత్యమొందుటలేదు. నివాసస్థానములందును, భూమినిసంపాదించుట యందును యిట్టిభేదములే గన్పడుచున్నవి. హిందువుల నణగద్రొక్కుటకు ప్రత్యేకపు టాందోళన సల్పుచున్నారు. ఈ ఆందోళనకు మూలకారణములు నాలుగు. (1) హిందువులలో పరిశుభ్రత లేదు. (2) హిందువులతో కాని హిందువుల ధనముతో కాని సంబంధముండుట తెల్లజాతి యాస్వత్వమునకు భంగకరముగ నుండును (3) అధికారమును చెలాయించుట కిది యవసరము. హిందువుల యాధిక్యతకు ఆఫ్రికనులు యిష్టపడరు. (4) ప్రతిజాతియు వర్తకమువలననే ధనము సంపాదింపవలెను. హిందువులు ఆఫ్రికాలోని ధనమును డ్సికొని పోవుటకు ప్రయత్నించుచున్నారు. ఇది న్యాయవిరుద్ధమను కారణములచే వ్యతిరేకాందోళన స్థాపింపబడినది. ఈవ్యతిరేకాందోళనను పడగొట్టుటకు ప్రభుత్వమువారు కృషిసలుపక దానియభివృద్ధికై చేయూతనొసగుచున్నారు. ఇందుకే దక్షిణాఫ్రికా సంఘము స్థాపింపబడినది. ఇపుడు మాత్రము వర్తకముచేయుచున్న భారతీయులు జీవించియున్నంత కాల

మును వారికి హక్కులనొసగుటకు సంఘమువా రనుమతించె దరు. కాని వీరిసంతానమున కెట్టిహక్కుల నిచ్చుటకును సమ్మతించరు. ప్రస్తుతపువర్తకు లెవ్వరును తమ వర్తకపు నైనను యితరుల కియ్యరాదు. అతని మరణముతో నతని హక్కు కూడ క్షీణించును. కావున, భారతీయుల నందరను తుట్టతుదకు దేశమునుండి పారదోలుటయే వారికర్తవ్యముగా గన్పడుచున్నది. భారతీయుల దుస్థితిని బారదోలుటకు గోఖ్లే, పోలకు, ఆండ్రూసు, గాంధిమున్నగు మహనీయులు, తమ శక్తిసామర్థ్యములను ధారవోసియుండిరి. కాని వీరి శ్రమ ఫలింపలేదు. హిందువు లువద్రవకరులని తలచుటకైన నాస్పదములేకున్నది. ఏలనన, 1918 సంవత్సరమున జరిగిన సామ్రాజ్యసభ (Imperial Conference) లోకూడ, హిందువులు ప్రభుభక్తిగలవారనియు శాసన తిరస్కారమొన్నడును చేయరనియు బర్టనుగారు నుడివియుండిరి. కాని గౌరవభంగమును కావించు శాసనములను తిరస్కరించుటకు వెనుదీయరని వీరికి తెలియకపోలేదు.

మనము కోరునదేమి?

హిందువులకు విద్యాసౌకర్యములు కావింపవలెను. వారియెడ జాతిమతవైషమ్యములను జూపరాదు. ఎన్నికలలోను వర్తకమునందును వారికిహక్కులను ప్రసాదించవలెను. మానవునికుండు జన్మహక్కులను వారికొసంగవలెను. బ్రిటిషు సామ్రాజ్యములోని తక్కిన వారితో సమానముగ జూడవలెను. ప్రభుత్వమువారి భాష శాసనసభ యభ్యర్థులకు కావలసినదిగ నుండరాదు. కాని, వారికి తగినంత రాజకీయ

పరిజ్ఞానముండిన జాలును. నియోజకవర్గమున విద్యావ్యాపన చేయదలచినచో వారిభాషను మాత్రము నేర్చుకొనవలసి యుండును. కాని ఆంగ్లభాషావశ్యకత లేశమాత్రమైనను గాన్పించదు. ఎక్కడ హిందువులు స్వల్పముగ నుందురో అక్కడ ప్రత్యేకమువారు ప్రత్యేక ప్రాతినిధ్య విధానము నేర్పరచవలెను. అంతవరకును మనవారికి విమోచనరాదు. ఇవియే మనము గోరు విషయములు.

నాల్గవ ప్రకరణము.

కెనియా.

భారత ప్రవాసుల దురవస్థలకు మూల కారణముల సవిస్తరముగ నెరిగి యుంటిమి. కొలది కాలము క్రిందట ఇంగ్లాండు దేశములోని అధినివేశ మంత్రి వర్గము వారు భారతీయులకు వ్యతిరేకముగ తీర్మానించి యుండిరి.

వీటిని బట్టి యొక అంశము ఋజువు కాగలదు. కెనియాలోనున్న "శ్వేతజాతుల వారు" బ్రిటిష్ పౌరత్వ హక్కులకు భిన్నముగ ప్రవర్తించినట్లు తెల్పుటకీయంశము చాలును. కొంత కాలమువరకు యే హక్కులను పొందుట కర్హతలేని దక్షిణ ఐరోపా వాసులకు గూడ భూములను కొనుటకు సౌకర్యములు గలుగజేయ బడెను. సామ్రాజ్యము కొరకు బోరాడినట్టి, తూర్పు ఆఫ్రికా పోరాటము నందు బాల్గొనినట్టి, భారతీయులకు మాత్రమిట్టి సౌకర్యములు లేవు.

ఇంగ్లాండులో కాన్సర్వేటీవు పక్షమునకు చెందిన కొంత మంది ప్రభువుల కీయన్యాయమును నివేదింపగా, వారు అధినివేశ పరిపాలనా వర్గమును సమీపించి బ్రిటిష్ పరిపాలనకులోబడిన యురోపియనులకు మాత్రమే పీఠభూముల నియ్యవలె ననియు యితర విదేశీయుల కీభూముల నియ్యరాదనియు కోరిరి. ఈసంగతిని రూటరు హిందూదేశమునకు తంతి మూలమున పంపెను. ఒకప్పుడీ రాయభారము జయప్రదమైనట్లుగనే భావింప బడెను. ఇట్లైనను కొంతవరకు భారతీయుల సమాధాన పరుప యత్నింతురని విశ్వసింప బడెను. కాని ప్రభుత్వ

పత్రము ప్రకటింప బడిన పిమ్మట, పీఠ భూములను కొనుటకు భారతీయులు తప్ప విదేశీయులెల్లరు కొనుటకు హక్కు గలదని తేలెను. ఈయవమానము నెంతైనను వర్ణింప వచ్చును. సామ్రాజ్యములో భారతీయులను పశుబలముచేత నిగ్రహించుండిరి కాని, సద్భావముతో నిలువుట లేదని తెలుపుటకు నింత స్పష్టమైన యంశ మింకొకటి లేదు.

భారతీయులను తమ సౌకర్యములకై పనివాండ్లుగ వినియోగించిరే గాని, వారెట్టి యధోగతి యందున్నను బ్రిటిష్ పార్లమెంటు వారెవరును సరకుచేయరు.

అవమాన మింతటితో ముగియ లేదు. భారతీయులను పీఠభూముల దరిజేరనీయక యుంచుటలో సంతృప్తి చెంద లేదు. భారతీయుల యెడ వారికి గల ద్వేష భావములు హెచ్చు పెరిగినవి. కనుక కెనియాలోని బ్రిటిష్ దేశీయులు భారతీయులను కెనియా నుండి సంపూర్ణముగ తరిమి వేయు నుద్దేశించిరి. పరిభాష్య యోగ్య కారణమున బడసిన యుద్దేశ్య మిదియే యని 1919 లో ప్రకటింపబడిన ఆర్థిక సంఘపు నివేదికములో వివరింప బడినది. అప్పటి నుండి కొనసాగుచున్న యుద్దేశ్యమిదియే. ఆఫ్రికాలోనికి వలసకూలీలు ప్రవేశింపకుండు నట్లు డర్బాన్ కేపుటవును ద్వారములు మూయ బడినట్లే, తూర్పు ఆఫ్రికాలోనికి భారత ప్రవాసులు ప్రవేశింప కుండు నట్లు మొంబాసా రేవు మూయబడెను.

ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండు, దక్షిణఆఫ్రికా తూర్పుఆఫ్రికా మున్నగు పరిదేశములలో భారతీయుల యెడ యింత నీచ భావములు వ్యాపించియుండగా, యుద్ధసమయమున

లలో తమప్రాణములకు ఆపత్తులు తటస్థించినప్పుడు మాత్రమే హైందవుల సహాయ మపేక్షించుచున్నపుడు, ఆపత్తులుగడువ గనే పూర్వపు వైమనస్యములు పునర్జీవ మొందుచున్నపుడు, హైందవులేల సామ్రాజ్యములో నుండవలెనని సంశయము కలుగకమానదు. ప్రాణికోటియెడ కావింపబడు ఘోరమింత కంటె మరొకటి యుండజాలదు.

"నైన్టీన్తుసెంచరీ" పత్రికలో బ్రిగేడియరు జనరల్ స్టోను సి. ఎమ్. జి. గారు వ్రాసిన వ్యాసములను పఠించినచో భార తీయులయెడ శ్వేతజాతులవారికిగల వైమనస్యములయొక్క నిజస్వభావము గోచరించకమానదు. స్టోనుగారుకూడ ఆదేశ మునందు స్థిరనివాస మేర్పరచుకొనువాడే. కెనియాలో హైందవులకు సమత్వహక్కులను ప్రసాదించెడిపక్షమున శ్వేత ముఖులు ఆయుధపోరాటము కావింపవలెనని ప్రబోధించుచు అందులకై శ్వేతజాతులవారిని యుద్ధసన్నద్ధుల జేయుటలో సగ్రగణ్యుడుగ పనిచేసియుండెను. వాదప్రతివాదములు తీవ్రముగ జరుగుచుండగా, సమాధానమును కుదర్చవలెనని పోరాటమును తాత్కాలికముగనాపి ఇరుపక్కలవారి ప్రతి నిధులను సమాధానషర్తులను నిర్ణయించు నిమిత్తము లండను నగరమునకు తీసుకొనివచ్చిరి. అప్పుడుకూడ స్టోనుగారు తమప్రచారమును విరమించుకొనలేదు. పైగా యుద్ధమును గావించెదమని బెదరించెను. కెనియా హైందవ రాయబారులు సమావేశమునకు ఫిరంగి ముందుకు పోయినట్లు పోయిరి. బందిపోటుదొంగ "డబ్బిస్తావా, లేక చంపివేయనా" యనున టున్నది. వారివ్యాసములలో కొంతభాగము నీక్రింద పొందు

పరచుచున్నాను. " అక్కడి నేటి మంత్రివర్గమువారు హైందవులకు ఐరోపియనులతో బాటు సమాన హక్కులను ప్రసాదించుట వలన, అమెరికాలోని కాలనీలు స్వాతంత్ర్యమును ప్రకటించి బ్రిటిషు ప్రభుత్వనైనిక నిర్బంధమును ప్రతిఘటించుటలో కలిగిన ప్రేరేపణకంటె యెక్కువ ప్రేరేపణను కలుగజేయునని బ్రిటిష్‌వాసుల యొక్క యభిప్రాయము. ఈబ్రిటిషువాసులు హైందవులకు సమానహక్కులనిచ్చు సందర్భమున చివరివరకును పోరాడ నేకగ్రీవముగ కృతనిశ్చయులయిరి. ప్రభుత్వమువారు ఇట్టి శాసనమును నిర్బంధముగ ప్రవేశ పెట్టేయెడల, ప్రభుత్వమును లోబరచుకొని అధికారమును గైకొనుటకు సంసిద్ధులయిరి. ప్రభుత్వమువారు పశుబలమును ప్రదర్శించే యెడల, 1914 లో కర్రాలోని పరిస్థితులుతిర్గి సంప్రాప్తించ కలవు. (ఐర్లాండులోని కర్రాయందు 1914 లో బ్రిటిషు యుద్యోగస్థులు అల్‌స్టర్ తిరుగబాటును అణచుటకు నిరాకరించిరి) కెనియాలోని స్థిరనివాసులయెడ బ్రిటిషు ఉద్యోగస్థులకు రహస్యముగ సానుభూతికలదు. కెనియాను నిర్బంధించుటకు ఏమాత్రము ప్రయత్నించినను దక్షిణాఫ్రికా యంతయు ఒక్కపర్యాయము తిరుగబడును ఏలనన దక్షిణాఫ్రికా యూనియన్‌వారును రోడేషియావారును కెనియాసమస్య సందర్భమున యూరోపియనుల కోరికల యెడ సానుభూతి చూపుదురు. పంచమ జార్జి చక్రవర్తి యొక్క ప్రభుత్వపువారు ఆఫ్రికాలో మూడవ జార్జిచక్రవర్తి అమెరికా యందు 150 సంవత్సరముల క్రిందట కావించిన తప్పిదమును తిరిగి గావించెదరా? ఇంత కంటెకూడా విశాల హృదయముతో

కూడిన విషయమొకటి కలదు. ప్రాగ్దేశవాసులు ఆఫ్రికాలో ప్రవేశించుటయు దేశీయుల యొక్క సంరక్షకత్వము విదేశీయుల చేతులలో పెట్టుటయు, జరిగే యెడల ఆఫ్రికాలో ఆయా క్రైస్తవ రాజ్యములను బ్రిటిషు అధినివేశ పరిపాలనా నైపుణ్యతచేత ప్రతిపాదించి సమ్మేళనము కావింప వలెననెడి స్వప్నము సమసిపోగలదు. ఆఫ్రికాలో ఆఫ్రికా దేశీయులను ప్రాగ్దేశవాసుల పరిపాలనకులోబడిన నీచపక్ష [illegible] విద్రోహము కావింపిరనెడి అపఖ్యాతి ఇంగ్లాండు [illegible] మోప బడవలెనా?

“[illegible] ఉత్సాహ [illegible] లేవు”

[illegible] ఆర్చి గార్లె [illegible] కూడ నిరసన [illegible] తూర్పు ఆఫ్రికాలో హైందవ [illegible] ప్రతినిధులకు [illegible] చేయుటయే ప్రముఖమే.

“[illegible] కూడినదాని [illegible] యూరోపియనుల [illegible] తీసి వేయుటలో చాల [illegible] సమిష్టి పాత్రల [illegible] అన్యాయ [illegible] ఆగ్రహము లగు [illegible] దేశ [illegible] టయు [illegible] కెనియాలోని ఐరోపియనుల లిఖిత యూపత్రము [illegible]

హైందవ [illegible] యొక్క [illegible] యుద్ధము [illegible]నా? [illegible] ఆసమా వేశమునకు లార్డ్ డిలేమర్ గారి సతీమణి అధ్యక్షత వహించెను.

ఆసమావేశములో కాలనీలోని యూరోపియన్ యువతులు ఆంగ్లదేశపు యువతుల సమక్షమున కెనియా సమస్యయొక్క ఈదృక్పథమును నివేదించిరి. ఇంతేకాక హైందవ బాలబాలికలయొక్క నైతికపరివర్తన మిక్కిలి నీచముగానున్నదనియు, ఆకారణముచే యూరోపియనులును హైందవులును కలసిమెలసి యుండజాలరనియు తెలిపియుండిరి. హైందవ బాలబాలికల నెరిగినవారెవరు ఇంతకంటె ఘోర యవమానమును కనుగొనజాలరు.

ఈ మెమోరాండమ్‌లోనే డాక్టరు బర్కెట్ గారివద్ద సాక్ష్యము గైకొనిరి. ఈ సందర్భమున మెమోరాండమ్‌లో తెలుపబడిన యంశమును ఈక్రింద నివేదించుచున్నాను.

"హిందూదేశములో ననేక సంవత్సరములు వైద్యశాఖోద్యోగినుండి ఇప్పుడా కాలనీలో స్వంతముగ వైద్యవృత్తిని కొనసాగించుచుండిన డాక్టర్ బర్కెట్‌గారు ఇట్లు వ్రాసియున్నారు. 'హైందవుల మతాచారములు ఏహ్యముగ వ్యాపించుచుండగా ఏసారి శుద్ధ్యవిధానమును ఏ ఆరోగ్య విధానమును కొనసాగింపజాలమని వైద్యశాస్త్రజ్ఞుడనైన నేను నుడువుచున్నాను. వారిని నేను స్వయముగ చూచియుంటిని. కెనియా కాలనీలోని దేశీయులలో వ్యాపించియున్న ఏనీచపు పద్ధతికంటెకూడ ఎక్కువ ఘోరస్థితిలో వారు (భారతీయులు) యున్నారని సంశయము లేకుండ చెప్పుచున్నాను. ఇట్టి మతాచారముల ననుసరించుచున్న ప్రజలలో సెగరోగము మున్నగునవి ఇతరచోట్లకంటె అధికముగ ప్రబలియున్నవని వేరుగ చెప్పనక్కరలేదు. ఈ సంవత్సరము బొంబాయి నగరమునక్కు

కూడిన విషయమొకటి కలదు. ప్రాగ్దేశవాసులు ఆఫ్రికాలో ప్రవేశించుటయు దేశీయుల యొక్క సంరక్షకత్వము విదేశీయుల చేతులలో పెట్టుటయు, జరిగే యెడల ఆఫ్రికాలో ఆయా క్రైస్తవ రాజ్యములను బ్రిటిషు అధినివేశ పరిపాలనా నైపుణ్యతచేత ప్రతిపాదించి సమ్మేళనము కావింప వలెననెడి స్వప్నము సమసిపోగలదు. ఆఫ్రికాలో ఆఫ్రికా దేశీయులను ప్రాగ్దేశ [illegible] నీచపు [illegible] విద్రోహము కావించిరనెడి అపఖ్యాతి ఇంగ్లాండు [illegible] మోప బడవలెనా?

"[illegible]"

[illegible]

[illegible] తూర్పు ఆఫ్రికాలో [illegible] ప్రముఖులే.

"[illegible] యూరోపియ [illegible] తీసికొనుటలో చాల [illegible] పాఠశాలలు [illegible] అ [illegible] లగు [illegible] టయు [illegible] యూ [illegible]

[illegible] నా?

లండను నగరమందున్న ఘన [illegible] ఆసమావేశమునకు లార్డ్ [illegible] గారి సతీమణి అధ్యక్షత వహించెను.

ఆసమావేశములో కాలనీలోని యూరోపియన్ యువతులు ఆంగ్లదేశపు యువతుల సమక్షమున కెనియా సమస్యయొక్క ఈదృక్పథమును నివేదించిరి. ఇంతేకాక హైందవ బాలబాలికలయొక్క నైతికప్రవర్తన మిక్కిలి నీచముగానున్నదనియు, ఆకారణముచే యూరోపియనులును హైందవులును కలసిమెలసి యుండజాలరనియు తెలిపియుండిరి. హైందవ బాలబాలికల నెరిగినవారెవరు ఇంతకంటె ఘోర యవమానమును కనుగొనజాలరు.

ఈ మెమోరాండమ్‌లోనే డాక్టరు బర్‌కిట్ గారివద్ద సాక్ష్యము గైకొనిరి. ఈ సందర్భమున మెమోరాండమ్‌లో తెలుపబడిన యంశమును ఈక్రింద నివేదించుచున్నాను.

"హిందూదేశములో ననేక సంవత్సరములు వైద్యశాఖోద్యోగినుండి ఇప్పుడా కాలనీలో స్వంతముగ వైద్యవృత్తిని కొనసాగించుచుండిన డాక్టర్ బర్‌కిట్‌గారు ఇట్లు వ్రాసియున్నారు. 'హైందవుల మతాచారములు ఏహ్యముగ వ్యాపించుచుండగా ఏవారి శుద్ధ్యవిధానమును ఏ ఆరోగ్యవిధానమును కొనసాగింపజాలమని వైద్యశాస్త్రజ్ఞుడనైన నేను నుడువుచున్నాను. వారిని నేను స్వయముగ చూచియుంటిని. కెనియా కాలనీలోని దేశీయులలో వ్యాపించియున్న ఏనీచపు పద్ధతికంటెకూడ ఎక్కువ ఘోరస్థితిలో వారు (భారతీయులు) యున్నారని సంశయము లేకుండ చెప్పుచున్నాను. ఇట్టి మతాచారముల ననుసరించుచున్న ప్రజలలో సెగరోగము మున్నగునవి ఇతరచోట్లకంటె అధికముగ ప్రబలియున్నవని వేరుగ జెప్పనక్కరలేదు. ఈ సంవత్సరము బొంబాయి నగరమునకు

సంబంధించిన లెక్కలను పరిశోధించినచో ఇదివరకు సంఖ్యల కంటె మించియుండినట్లు తెలియగలదు. ఈ మతాచారము పెంపొందించిన జాడ్యములు నెన్నడను ఆదిమ వాసులయందు కానజాలము,"

ఈ యంశమును గురించి తెలుపుటకు సంకోచించినను యీ యంశమే యనేక పర్యాయములు పత్రికలలో ప్రకటింప బడి నందున వివరింపక తప్పదు. ఈ మెమోరాండము బ్రిటిష్ సామ్రాజ్యము నందంతటను ప్రకటింపబడెను. దక్షిణాఫ్రికా రోడేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండు, కెనడా మున్నగు ప్రదేశములకు బోయిన ప్రతినిధులీ మెమోరాండమును అచ్చొత్తించి ధారాళముగ పంచిపెట్టిరి. కనుక ప్రతివారును హిందు దేశముపై నెట్టి యపఖ్యాతిని దెచ్చుచుండిరో తెలిసికొన వలసి యుండును.

మెమోరాండములోని చివరిపేరా మరింత నీచముగ నున్నది. ఈ పేరాలోని యంశములు మతోద్రేకమును పురికొలుపుచున్నవి. హైందవ మతముపై మతైక సమరమును పురికొలుపు చున్నది. ఆపేరా నక్షరశః క్రింద పొందుపరచు చున్నాను:—

"ఇంతకంటె విశాల హృదయముతో గూడిన యంశము కలదు. కెన్యాలోని మనయిండ్లు సురక్షితముగ నుంచుటకొరకును ఆదిమవాసుల క్షేమము కొరకును, మనము పాటుపడవలెను. బ్రిటిష సామ్రాజ్యమునకు క్రైస్తవ మతమునకుగల ఋణము మరువజాలము. ప్రాగ్దేశవాసులు కెన్యాలో నుంచబడి ఆదిమవాసుల సంరక్షకత్వము వారికి

వప్పచెప్పినయెడల బ్రిటిష్ అధినివేశ పరిపాలనా పద్ధతిని ఆఫ్రికాలో క్రైస్తవ రాష్ట్రములను సమ్మేళనపరచ వలెననెడి యాశయమునగంట గలదు. ఆస్ట్రేలియా, న్యూజెలాండు కెనడా, దక్షిణాఫ్రికా, యివన్నియు వలసకూలీలు రాకుండ ద్వారములను బిగించినవి. ఇవన్నియు రానున్న యాపత్తును తెలిసికొనినవి. కార్యరంగమున నున్నవారికి అపాయము తెలియగలదు. ఇతరులకీసమస్య యగోచరము. అందువలన విచారణ చేయవలసినదిగ కోరుచున్నాము. విచారణ చేయవలసిన యంశము లేవనగా:—

1. ఆఫ్రికాలోని యూరోపియనులను ప్రాగ్దేశీయుల పరిపాలనకు వప్పచెప్పి ద్రోహముచేసిరను కళంకము ఇంగ్లాండుపై మోపబడవలెనా?

2. క్రైస్తవమునకు న్యాయమునకు, పాశ్చాత్యనాగరికత వ్యాపనకు దోహదముగ ప్రాగ్దేశవాసుల ఆవశ్యకమగు సాంప్రదాయములు కూడ వ్యాపించవలెనా?

3. ఎన్నికలా ప్రకటనలు చేసియున్నను, కలోనియల్ సెక్రెటరీగారు చెప్పినట్లు అజ్ఞానాంధకారమునుండి వెలుగునకు రావలెనని ప్రయత్నించుచుండిన వారిని రాజకీయ తాత్విక సిద్ధాంతములకు గురిచేయునట్లు చేయవలెనా?"

ఇట్లు,

(ఆఫ్రికా జాతీయ కాంగ్రెసు అధ్యక్షుడు) [illegible]మోరా.

(కెనియా ఆఫ్రికను యూనియను అధ్యక్షుడు) కెన్నత్ ఆర్చరు.

విద్యారంగమున కెనియా పరిస్థితులను వర్ణించిరి. కెనియా సమస్యను కలోనియల్ సెక్రెటరీ గారెట్లు చూచెను. అంతా

మరియు యీ క్రింద వివరించితిని. ఈసమస్యనే డాక్టరు మలాను గారు గత వత్సరము ప్రధానమంత్రుల సమావేశము లోనికి చర్చకు దీసికొనివచ్చి పెట్టినిరర్థక ప్రయత్నము గావించినవిధము మరియొక ప్రకరణములో దెలియగలదు.

కెనియా తూర్పుఆఫ్రికాలో నొకరాష్ట్రము. ఇచటిఅది నివాసులు 20 లక్షలమంది. ఈ దేశమునకు మొట్ట మొదట భారతీయుల వలసబోయిరి వీరిసంఖ్య యిప్పటికి 29,500. భారతీయు లీదేశము నాక్రమించుకొని వ్యవసాయముచేసి దేశము నంతయు ఫలవంతముగను భాగ్యవంతముగను జేసినతర్వాత ఇంగ్లీషు వారచటికి వలసవెళ్ళిరి. వీరిసంఖ్య యిప్పటికి 8 వేలు. ఆఫ్రికా దేశములో ముఖ్యముగా దక్షిణ, తూర్పు, ఆఫ్రికాల యందు స్థాపింపబడిన వలస రాష్ట్రములను తెల్లవారికొరకు ప్రత్యేకము ఆకట్టుకొనవలెనని వారికి కోరికగలిగెను అందుచే దక్షిణాఫ్రికా ప్రధానమంత్రియగు, జనరల్ స్మట్సుగారితో కెనియాలోని తెల్లవారు పరీక్షై భారతీయుల పౌరహక్కులను భంగము చేయుటకై కుట్రజేసినారు. ఇటీవల కెనియా రాష్ట్రములోని భారతీయులకు శాసన సభలోనాల్గు స్థానములును, గవర్నరుగారి కార్యనిర్వాహక (మంత్రి) వర్గమునందొకస్థానమును నిచ్చెదమని యుద్ధానంతర మొక పరిష్కారము జేసిరి. ఈ తీర్పును వ్యర్థము జేయవలెనని తెల్లవారు సమకట్టితమయభీష్టము నకు వ్యతిరేకముగా జేసినచో తాము కత్తిగట్టియుద్ధము జేయుదు మని ప్రతిజ్ఞపట్టిరి. అందుపైన భారతీయులు రోషావేశులై తమ స్వత్వగౌరవములను తాము కాపాడుకొన నిశ్చయించుకొనిరి. భారతీయులకును తెల్లవారికిని వచ్చినతగాదా

విషయములు ఆరు.

(1) పరమావధి.

కెనియారాష్ట్రమును కనడామున్నగు వానివలెస్వతంత్ర వలస రాష్ట్రముగ మార్చవలెనని తెల్లవారిపట్టు. ఇదికూడకని యు స్వతంత్ర రాజ్యమంటే తెల్లవారి రాజ్యమే అనియు, అందుకు వోట్లవిధానమే నిదర్శనమనియు నల్లవారి వాదము.

(2) వోట్లు.

కెనియాలోని 8 వేలమంది తెల్లవారిలోను 18 యేండ్లు దాటినవారికెల్ల వోటు గలదు. ఇట్టి యేర్పాటింతవరకు ఇంగ్లాండులోగూడ లేదు. కావున 8 వేల జనాభాలోనుదావా వుగా 8 వేలమందియు వోటర్లేయగుదురు.

భారతీయులు 30 వేలమందిలోను రెండు వేలమందికి మాత్రమే వోట్లు గలవు. మరియు శాసనసభలో 8 వేల మంది తెల్లవారికి 11 స్థానములు. 30 వేలమంది భారతీయు లకును 4 స్థానములు. కాబట్టి స్వతంత్రవలస రాష్ట్రమంటే తెల్లవారి రాజ్యమేయగును.

(3) నియోజక వర్గము.

భారతీయ సభ్యులనెన్నుకొనే వోటర్లు భారతీయులు గను, తెల్లవారి సభ్యులనెన్నుకొనే వోటర్లు తెల్లవారుగను వేరు వేరుగానున్నారు. 20 లక్షలమంది ఆది నివాసులైన దేశీయులకును వోట్లు లేవు. వీరందరి తరఫున ప్రతినిధిగా ఒక క్రైస్తవమత ఫాదరీయైన తెల్లవాడు సభ్యుడు. అరబ్బు లకు ఒకస్థానము.

(4) పీఠభూములు.

ఇచట హైలెండ్సు అనబడు పీఠభూములు గలవు. ఇవి మిక్కిలి యారోగ్యవంతమైనవి. వీనిపై భారతీయులకుగు పెట్ట రాదని తెల్లవారి వాదన.

(5) ప్రత్యేక నివాసములు. ప్రతి పట్టణములోను భారతీయుల నివాసస్థానము నేదో యొకభాగమున ప్రత్యేకముగానుంచి తెల్లవారు నివసించు మంచి ప్రదేశములకు వీరిని రానీయ రాదని యొక వాదన.

(6) ముందు సంగతి. భారతీయులను కెనియా దేశమున కికమీద వలస రానివ్వకూడదని తెల్లవారి పట్టు.

ఈవిషయములను గూర్చి యుభయపక్షముల వారును ఇంగ్లాండులోని మంత్రివర్గము వారియెదుట తగాదాపడగా మంత్రులు మొదటి విషయమగు ఆదర్శనమును ప్రస్తుతమావు దలచేసి, 5వ విషయమగు ప్రత్యేకపుపేటలపద్ధతి గూడదనుచు 6 వ విషయమును ముభావముగను, తక్కిన మూడు విషయములలో తెల్లవారికే పూర్తిగ అనుకూలముగాను తీర్పుజెప్పిరి. ఈతీర్పు తమ కెంతయు ఆశాభంగకరముగా నున్నదని వైసురాయిగారే యొప్పుకొనిరి. వారితో పాటు మితవాదులం తాళము వేసిరి. కాని ఇండియా గవర్నమెంటు సభ్యుడగు శర్మగారీపాటియైన నంగీకరించలేదు. కెనియా స్వాతంత్ర్యము లేని వలసరాష్ట్రము, అనగా క్రౌనుకాలనీ. బ్రిటీషు సామ్రాజ్యములోని భాగము. కావున సామ్రాజ్యములోనే భారతీయులకిట్టి యవమానా క్రమములు జరుగుట మరింతఘోరము. అందుచేతనే శ్రీనివాసశాస్త్రిగారివంటి మితవాది ప్రముఖులు

గూడ నింత తబ్బిబ్బులైరి. బ్రిటిషు చరిత్రలో నిది శాశ్వత మైన కళంకము. ఈవిషయమై అతివాద మితవాద భేదము లుగాని, బ్రాహ్మణ బ్రాహ్మణేతర భేదములుగాని, ప్రభుత్వ పక్ష ప్రజాపక్ష భేదములుగాని పాటింపక యెల్లరును 1923 ఆగస్టు 27 వ తేదీనాడు దేశమందంతటను అఖిలభారత కాంగ్రెసు సంఘమువారి యాజ్ఞప్రకారము హరితాళము జేసి, బహిరంగ సభలుగావించి యీవిషయమునుగూర్చి ప్రజలకు ప్రబోధము జేసియుండిరి. దేశీయులందరు నేకగ్రీవముగా తమ రోషమును, అసమ్మతిమును బ్రకటించి జాతీయ గౌరవమును కాపాడుకొనిరి.

కెనియా పరిష్కారమునుగూర్చిన యభిప్రాయములు.

(1) ఫిజీవిచారణ సంఘమున కధ్యక్షుడగు భూపతిరాజు వేంకటపతిరాజుగారు 18-8-23 తేదీని విశాఖపట్టణమున బహిరంగసభలో "కెన్యాలోను ఇతర అధినివేశములలోను నివసించుచున్న భారతీయులపట్ల తెల్లవారుజూపుచున్న దారుణ కాఠిన్యమునకు భారతీయు లత్యధికమగు నాగ్రహమును జెంది యున్నారని ప్రపంచమునకు వెల్లడియగునట్లు ఈనెల 27 వ తేదీ సోమవారమునాడు హర్తాలు జరుపవలెను." అని సెలవిచ్చిరి

(2) మితవాద శిఖామణియగు శ్రీనివాసశాస్త్రిగారు ఈ విషయమై లండనులో నుపన్యసించుచు నిట్లుజెప్పిరి.—"ఇండియా గవర్నమెంటువారి కార్యనిర్వాహక సభ్యులందరును రాజీనామా నివ్వవలెను, బ్రిటిషు సామ్రాజ్యవస్తు ప్రదర్శనమును బూర్తిగ బహిష్కరించవలెను."

(3) మన కిపుడు వైసురాయిగానున్న రీడింగుప్రభువు ఇట్లు జెప్పిరి:— "బ్రిటిషు మంత్రివర్గమువారు గావించి కెనియా పరిష్కారము గాఢమైన అసంతృప్తి గలిగించినది కాని ప్రస్తుతము ఇండియాగవర్నమెంటు వారీతీర్పును అభ తరముతోను అయిష్టముతోను అంగీకరించుచున్నారు."

(4) కెనియా విషయమును జస్టిసు పార్టీవారు త ముందు కార్యక్రమములో జేర్చుటయేగాక బ్రాహ్మణేత పక్ష ప్రముఖులలో నొకరగు కూర్మా వెంకటరెడ్డినాయు పూర్వపుమంత్రిగారు "కెనియా విషయములో భారతీయు కన్యాయముజరిగినది" అని తమ యసమ్మతమును ప్రకటించి

అయిదవపరికరణము

ఫిజీ చరిత్ర

ఈచరిత్ర యెల్లరును బఠింపదగినది. అప్పుడే ఖండాంతరములోని భారతీయులస్థితి వెల్లడియగును. ఈ చరిత్ర ఘోరకృత్యములతో నిండియున్నది. ఈవిషయముల చదువునపుడు హృదయము కరిగి నీరగుచుండును.

ఇచ్చట ఆంగ్లవర్తకులసంఘము లనేకము లుత్పత్తియయ్యెను. పరిపాలనమంతయు వీరిమీదుగనే జరుగుచుండును. "కలోనియల్ సుగర్ రిఫైనింగు కంపెనీ" అనుసంఘమొకటి గలదు. ఫిజీపరిపాలన వీరికిహస్తగతమయ్యెను. ఈకంపెనీ యొక్క వాక్యములే శాసనములు, తన యధికారముననున్న హిందువులయెడ నేమాత్రమును లక్ష్యముంచదు. కూలివాండ్రకు స్వల్పవేతనముల నొసగుచు స్వల్పలాభమునకై పాటు పడుచుండును. ప్రభుత్వమునంతను యీసంఘమే నడుపును.

స్త్రీలయొక్క పవిత్రవర్తన కడుహీనముగ నుండును. ముగ్గురుమనుష్యుల కొకస్త్రీసంతుగ గలరు, అన్యోన్యకలహములు వృద్ధియగుటవలన వీరి మతపాంప్రదాయము లన్నియు నశించినవి. భారతీయులలో స్త్రీపురుష సంబంధ మిట్లుండ దీనికితోడు యజమానులతో వేతనాభివృద్ధికి బోరాడవలసియుండును. అక్కడను సన్మార్గావలంబకులు లేకపోలేదు. ఇంకొక విచిత్రమేమనగ స్త్రీలే యాందోళనను నడుపుదురు.

ఫిజీలో నింతయధికారమును వహించియున్న యీ "సుగర్ కంపెనీ" వారెన్నిదురాగతముల గావించినను గావింప

యావశ్యకతకు పనికివచ్చెదరు. ఇటువంటి కార్మిక సంఘమును 2000 పౌండ్లు వెచ్చించి సమకూర్చినను నష్టములేదు. ఒక సంవత్సరములోనే లాభమును పొంది యీ మాత్రపు ధనమును సేకరింపవచ్చును. వేలకొలది పౌండ్లను వ్యయపరచి కూలీలను మోసముచేసి తీసికొని పోవుచున్నారు. ఈయక్రమమును బాపుటకు బ్రిటిషు ప్రభుత్వ మనుమతింపదు. బ్రిటిషు ప్రభుత్వము ధనికుల వశమముననున్నది. కూలీలు వీరి మోసము నెఱుగక ధనము సంపాదింప వచ్చునని పరదేశములకు బోవుచున్నారు. హిందూదేశపు ప్రభుత్వమువారైనను ఈసందర్భమున విచారణచేయుట కంగీకరించలేదు. ఎల్లపుడును సామ్రాజ్యవాదియై హ్రస్వదృష్టితో విషయములను జర్చించు "రౌండు టేబిల్ క్వార్టర్లీ" అను వార్తాపత్రిక యిట్లు వ్రాసియున్నది. "ఆందోళనజేయు వారివలననే యిట్టి కష్టములు కలిగెనని ఫిజీ ప్రభుత్వమువారు తేలికగ జెప్పుచున్నారు. సందిగ్ధస్థితిలోనున్న ప్రాంతమును వీడవలసినదిగా యొక బారిష్టరుగారాజ్ఞాపింపబడిరి. తూర్పు ఖండవాసులనుండి స్వల్పవేతనములకు వచ్చువారిని తీసికొని గొప్ప లాభమును పొందగోరుచున్నారు. యింఁదులకు ప్రాయశ్చిత్తము తప్పదు. అమెరికాలోని నీగ్రోసమస్యవలెనే యవినీతికరమగు పద్ధతులకు ఫలితముగ జనించిన యీదుర్దశ నెదుర్కొనుటకు రాజకీయ నిపుణత్వము గావలసి యున్నది" ఫిజీలోని భారతీయుల స్థితి యిట్లుండ, నూతనముగ కూలీలను గొని పోవుటకు తిరిగి ఫిజీనుండి యేజంట్లు వచ్చియుండిరి. ప్రజాభిప్రాయమునకు వ్యతి-

రేకముగ మొదటవిచారణ జేయుట కంగీకరింపని ప్రభుత్వము వారిపుడొక యుపసంఘమును నిర్మించిరి. అధికారుల ప్రాబల్య మందులో నధికముగా గలదు. అందులోనున్న కొలది భారతీయసభ్యుల కేమాత్రమును పలుకు బడిలేదు. ఇండియా ప్రభుత్వము వారు దీనినావ వలెను. యిటువంటి నిరంకుశత్వము నణచి వేయవలెను. ప్రజానాయకులను దిరస్కరించి, ఫిజీనుండి వచ్చిన యేజంట్లతో రహస్యపు టొడంబడికలు చేయుట ప్రభుత్వము వారికి భావ్యముకాదు. ప్రజాభిప్రాయమును శోధించి వారికనుకూలముగ బ్రవర్తింప వలయును.

ఈక్రింది పట్టీని చదివిన యిటువంటి వలసపద్ధతుల నంగీకరించి మనదేశస్థు లెట్టిలాభమును పొందిరో తెలియ గలదు.

సంవత్సరము.	తిరిగివచ్చిన కూలీలు.	ఏమియు మిగల్చలేని కూలీలసంఖ్య
1913	3551	2714 (61%)
1914	2961	2718 ([illegible]1%)
1915	1150	1043 (8[illegible]%)
1916	2475	16[illegible]1 (78%)

సంపాదించి నిలువచేయుట కాస్పదమేలేని సమయమున, వీరిమీద ఫిరంగులనుకాల్చుట పులిమీదపుట్రవలె నుండును. ప్రత్యేకముగ రక్షకభటులను నియమించుట కావశ్యక ముండినను లేకపోయినను, దేశమునందశాంతి యసంతృప్తియుండినట్లు విశదపడగలదు. హైందవకూలీల దుర్దశను బాపుటకు వర్తకసంఘము వారికి వీలులేదా? ఆహారాత్రములు పనిచేసి కూలీలు యజమానులకెక్కువ లాభముగల్గ

జేయుచుందురే! మూడు నెలలు సాముచేసి మూలనున్న ముసలమ్మపై వినియోగించినట్లు, "యజమానులు, సేవకులు, వీరికిసంబంధించిన చట్టము" నొకదానిని అమలు జరిపించిరి. ఈశాసనము ననుసరించి, వలసకూలీలు సంవత్సరమువరకు విధిగా పని చేయవలెను. లేనియెడల కారాగృహవాసము తప్పదు. 1918 సంవత్సరములో 1,131,000 పౌండ్లలాభమును సమకూర్చి "కలోనియల్ సుగరురిఫైనింగు కంపెనీ వారు వేతనముల నభివృద్ధిపరచి. ధరలు పెరిగిన సమయమున కూలీల కష్టముల నేలబాపరాదు? ఈలాభముకాక, యుద్ధ సమయమున మరియొకలక్ష పౌండ్లు లాభమువచ్చియుండెను. ఇందులో నీషన్మాత్రమైనను వలసకూలీల కొసంగియుండలేదు.

కొన్ని దినముల క్రిందవచ్చిన బ్రిటిష్‌గయానారాయబారి సంఘముకూడ నిట్టిపరిస్థితులకు మనదేశస్థులను దింపుట కాలోచించుచుండిరి. షరతులెంతవరకు మనవారిని రక్షించినను, హిందూదేశస్థులకు తక్కినవారితో సమానముగ హక్కులను ప్రసాదించిననేకాని యెట్టిప్రయోజనముండదు.

ఫిజీచరిత్ర యెంతవ్రాసినను పూర్తికాదు. అక్కడ సాంఘికనీతి, మతార్థిక విషయములలో నెట్టినీచదశ ననుభవించుచున్నదియు మనకు విదితమైయున్నది. రెండు రెట్లు మూడురెట్లు వంతున ధరలువృద్ధియయ్యెను. ఈవలన పద్ధతులవలననే, సోదరులకు గృహదారిద్ర్యము అనీతి, అపరిశుభ్రత సంభవించుచున్నవి దినమునకు 1½ షిల్లింగుల వేతనము మాత్రమే యిచ్చెదరు. హిందూదేశ సామ్రాజ్యసంఘము (Indian Imperial Association) వారు 5 షిల్లింగుల కూలి

నియ్యవలసినదిగ సూచించియుండిరి. ప్రభుత్వము వారీసూచనను నిరాకరించుటయేకాక, ఆందోళన చేయువారిని హతమార్చెదమని బెదరించుచుండిరి. ఆందోళన కారకుడని యెంచి మణిలాల్ అను నొక మహాశయుని, నిర్బంధావాసమున నుంచిరి. వీరి నిర్బంధావాసము కూలీల నేకోన్ముఖులనుజేసి సక్రమాందోళనా పద్ధతులకు దిగునట్లుగ జేసియుండెను. కానిపత్రికలు తప్పుడువ్రాతలు వ్రాయుచు నపోహలను పెంచు

ఫిజీలోని నిరంకుశత్వము.

పంజాబు వధలను స్మృతియందుంచుకొనినచో, ఫిజీలోని విషయములుకూడ నట్లే యుండెనని స్ఫురించును. మణిలాలు గారు నిర్బంధావాసమునకు ఓమ్మాటు కూలీలతో గొప్ప కట్టొకటి ప్రారంభించిరని తెలిసికొనియుంటిమి. అంతట సమ్మె ప్రారంభమయ్యెను. వర్తక సంఘము వారును ప్రభుత్వము వారును ఐక్యమై నిరంకుశ చట్టములను ప్రయోగించుటకు మొదలిడిరి. తిరిగివచ్చిన సైనికులను నావికులను రక్షక సైనికులను గలిగినటువంటి సైన్యమును వీరిపైకి బంపిరి. సువా (Suva)లో ప్రత్యేకరక్షకభటులను పోకిరీ యూరపియనులును కలసి కూలీలలో భీతావహమును గలుగజేసిరి. అటువంటి పరిస్థితులలో ఫిజీలోని ప్రభుత్వము వారు రాజనీతిని చూపుచుండలేదు. శాంతిస్థాపనా బహానా క్రింద వచ్చిన ప్రత్యేకరక్షకభటులుగా నియమింపబడిన యూరోపియన్ల అక్రమములను సహించియుండిరి. వారినైనను వారిపదవులనుండి తొలగించియుండలేదు. యూరోపియన్లు కావించిన దురంతముల కంతు

లేదు. అత్యున్నత దశ ననుభవించుచున్న భారతీయులను పరిభవించిరి. బెదిరించిరి దూషించిరి నీచముగ చూచిరి కఠిన శిక్షలనువిధించిరి. స్త్రీలు సహితము యోర్చి యుండలేకపోయిరి. మణీలాలుగారును వారి సతీమణియును నేరస్థుని యొప్పుకొన వలసినదిగా కూలీలను పీడించిరి. తమ యపరాధముల నొప్పుకొన వలసినదని కూలీలను మిట్టమధ్యాహ్నము నెండలలో నడిపించిరి. వారికి త్రాగుటకునీరును తినుటకు తిండియును యియ్యబడలేదు. అనేకమంది ప్రాణములను బాసిరి. మరి యనేకులు ప్రాణములను వీడుటకు సిద్ధముగనుండిరి. కొందరేమైరో కూడ వారికిని తెలియదు. కొందరు తమవైపును జూచువారు లేనందున దురవస్థయం దుండిరి కొందరి దేహములలో బల్లెములు పొడుకొని యుండెను. మరికొందరి హృదయములలో ఫిరంగిగుండ్లు జొచ్చి యుండెను. ఎట్లున్నను భారతీయు లెవ్వరును వెనుకంజవేయ లేదు. వారుకోరిన విషయము లేవియనగా (1) జీవనోపాధికి వలయుకూలి (2) లేక వస్త్రాహారముల నొసగి నామ మాత్రమునకు కూలి (3) లేక వ్యవసాయముచేసికొనుటకుభూవసతి. (4) లేక తిరిగి హిందూదేశమునకు బంపబడుట (5) లేని యెడల ఫిరంగులతో గాల్చబడవలయును. లేదా చిరకాలము కారాగృహ వాసనము విధింపవలెను. పోని హిందూదేశ ప్రభుత్వము వారేమయినను శ్రద్ధనుచూపిరా? ఆపరిస్థితులను విచారించుట కొకసంఘము నేర్పరచుటకైనను యత్నింప లేదు. మేషీన్‌గన్లుగూడ నుపయోగింపబడెను. ఎవరిమీద! పురుషులు నిర్బంధింప బడినందునను, వారి దురవస్థను జూడ

లేనందునను గొప్ప యాందోళననుసల్పిన యువతీరత్నముల గడబిడ నాపుటకై శాంతిపద్ధతుల లో కృషి సలుప లేదు. కాని మణీలాలు మున్నగు మహానీయులను మణీలాలు సతీమణి మున్నగు వనితా రత్నములను పట్టుకొనుట కూహించు చున్నట్లుగ వదంతులను వ్యాపింపజేసిరి. అంతట కూలీల హృదయముల నగ్నికణములు రగుల్కొనెను. చివరను మణీలాలుగారి సతీమణి పట్టుకొనబడి చెరయందుంచబడెను. తన సతీమణితో సంప్రతించుటకు జెరయొద్దకు బోయినపుడు మణీలాలుగారు వెనుకకు బంపివేయబడిరి. ఉద్యోగస్థులు మణిలాలుగారిపై దూషణ పదములను గురిపించిరి. ఆదినములలో మనమక్కడ నున్న యెడల మూర్ఛాపరవశులమై యుందుము. మార్షలులా ప్రయోగింపబడెను. ముందుగ అనుజ్ఞను పొందనిదే యెవరును తమ గృహములను వదలరాదు. ఎచ్చటనైనను ఆరుగురుకంటె యెక్కువమంది సమావేశమగుటకు వీలులేదు. పదుగురికంటె యెక్కువమంది వీధులలో నడువరాదు. ఒక శస్త్రమైనను హస్తము నందుండరాదు. యూరపియన్లు, ఫిజీ ద్వీపవాసులు సంకరజాతివారును యెట్టి కృత్యముల నైనను చేయగలరు.

తన జీవితమునంతను భారతీయుల క్షేమముకొరకై వినియోగించిన ఆండ్రూసు మహానీయుడు రెండవపర్యాయము ఫిజీకి వెళ్ళివచ్చినతరువాత వార్తాపత్రికలలో నిట్లు వ్రాసి యుండిరి:—

" ఈపర్యాయము ఫిజీదేశమునుండి మరియొక పాఠమును నేర్చుకొనవలసి యున్నది. ఫిజీదేశమున హైందవులు, వలస

కూలీలు స్వాంతత్ర్యము ననుభవించుచుండిరని దెలిసుకొని యానంద భరితుఁడనైతిని. కానియొక మాసము ముగియక మునుపే మనుష్యులు కాల్చబడి, మరి కొందరు చెరయందుం చబడి, దురంతములు పునర్జీవ మొందినట్లు సమాచారమే తెం చెను. ప్రజల నణచుటకు భీకర పద్ధతుల నుపయోగింప సైన్య మాజ్ఞాపింప బడినట్లును, కూలీల వేతనములను తగ్గించుటకు ప్రత్యేకముగ నొకరహస్యపు పన్నుగడయొకటియుండినటులను మణీలాలుగారి జాబునుండి బోధపడగలదు. ధనవంతుల నిరం కుశత్వమిచ్చట కూడ వెల్లడియయ్యెను. 1913 లో నేటాలు నందు వలెనే, హిందువులిక్కడ కాల్చబడిరి. హిందువులలో నూతనముగ నంకురించిన స్వేచ్ఛాభావము నణచుటకు దల పెట్టిరి. దీనికంతకును పర్యవసానమేమి? మనహృదయాంతరా ళముల నిలుపవలసిన విషయమేమి? ఇంకెన్నడును మనమీ దేశమువైపున జూడరాదు. అజ్ఞానులు, హైందవులు స్త్రీ పురుషు లిట్లుకొల్లగొట్టబడ వలెనా? "ఇంకెన్నడు నిట్లుచేయ రాదు." డాక్టరు మెహతాగారి మాటలుకూడ నీవిషయమునే విశదీకరించును. వారిట్లు చెప్పియుండిరి. "విచారణ సంఘము లెందుకు పంపవలెను? విచారణ సంఘములను బంపకుడు. కాని అధికముగ నోడలను బంపుడు. వారిని వెనుకకు గొని వచ్చుటకు నోడల నంపుడు."

రెండు విధానములు.

విదేశములలో భారతీయులును వారిసంతతి వారును చిరస్థా యిగ నివాసముల నేర్పరచుకొనుటకు అనుజ్ఞనిచ్చుట మొదటి విధానము. లేక ప్రయాణఖర్చుల నొసగి వారిని స్వదేశమునకు

బంపుట రెండవది. దేశక్షేమమునకు రెండును సన్మార్గములే. 1920 వ సంవత్సరమున అఫ్రికాలో వలస వద్ధతులకు లోబడిన భారతీయులు 1,17,000 మందిగలరు. అప్పటినుండి 612 మంది వంపివేయబడిరి. కొలదిరోజులలో మరింతమంది పంపబడుదురు. ఈవిధముగ జరుగుచుండిన, సంవత్సరమునకు 2500 వంతున అఫ్రికాఖండమున వదలగలరు. కాని యిదిమహాసముద్రములో నీటిబుడగవలెనున్నది. సంవత్సరములోపల జననమొందుచున్నవారి సంఖ్యయు నింతయే యయియున్నది. ఈసంఖ్య వెళ్ళిపోయినవారి సంఖ్యవలన గలిగినలోటును పూర్తిచేయుచున్నది. అక్కడసౌకర్యములను గలిగి నివసించుచున్న హిందువులు స్వదేశమునకు దిరిగివచ్చుట కనుమతింపరు. కాని వీధులలో గృహములులేక సంచరించువారు మాత్రమే యిందుల కొడంబడుదురు. వర్తకులుకాని, మరియితరులుకాని, స్వదేశమునకు బంపబడుటకును, యెక్కువ లాభమునకు నూతనదేశములకు బోవుటకును సమ్మతింపరు. ఈవిషయమెట్లు పరిష్కరింపబడునో గ్రాహ్యముకాకున్నది. శాసనసభల యభిప్రాయములు బోధపడుటలేదు. కాని ఆయా ప్రభుత్వములవారు పైరెండువిధానముల నెంతయధికముగ వినియోగించిన నంత లాభదాయకమైయుండును.



6. వ ప్రకరణము.

ఫిజీ చరిత్ర.

(తరువాయి)

సి. ఎఫ్. ఆండ్రూసుగారు "గార్డియన్" పత్రికలో నిట్లు వ్రాసియున్నారు:—

"ఫిజీలోని హైందవస్త్రీలరోగములను కుదుర్చుటకొక స్త్రీడాక్టరు నేర్పాటుచేయు యత్నములుకొన్ని నెలలుఆందోళన జరిగినపిమ్మట జయప్రదమగునట్లు గన్పట్టెను. ఇన్ని నిరుత్సాహములు గలిగినపిమ్మట బింకము వహించుటంత మంచిది కాదు. కనుక ఇంగ్లాండు హిందుదేశము లందలి గార్డియను పత్రికా పాఠకులను మా యుద్యమము నందు జేర గోరుచున్నాను.

"పరిస్థితుల నన్నిటిని స్పష్టముగవివరించవలసియున్నది. పాత వలస విధానమునుబట్టి 100 మంది మనుష్యులకు 33 మంది స్త్రీలు ఫిజీకి గొనిపోబడుచుండిరి. తరువాత కొంతకాలమునకు 100 మనుష్యులకు 40 స్త్రీలను గొనిపోవుట కారంభించిరి. వీరందరు అజ్ఞానులైపోవుచు దుర్భర జీవితములను గడుపవలసివచ్చుచున్నది. ఫిజీ ద్వీపము ప్రవేశించినంతనే కూలీలలైనులలో మగవాండ్రతో బాటు ఒక్కొక్క స్త్రీ నివసించుట ఫిజీలోని యాచారమని తెలుపబడుచున్నది. ఈ యాచారము సామాన్యమైనది. ఒకప్పుడు శాసనసభలో ప్రవేశపెట్టబడిన నెం 54రు పత్రములో నీయంశము బహిరంగముగ సూచింపబడెను. ఇంతేకాక ఫిజీ ప్రభుత్వముయొక్క నివేదికము ప్రపంచము నందంతటను ప్రచు

రింప బడెను. 1918 లో ఫిజీనుండి వచ్చిన తరువాత డిల్లీలో వైస్రాయిగారిని మాంటేగ్యూగారిని కలిసికొంటిని. వారికి నచ్చచెప్పుటకు ఫిజీప్రభుత్వపు యీ నివేదికమే చాలును. మాంటాగ్యూగారీ పత్రమును తీసికొని చదివి ఆశ్చర్యముతో "ఫిజీలో నిటువంటి సంగతులను ప్రకటించెదరా" అని నుడివెను. అపుడు నేనుకోరు సంస్కరణములను తత్క్షణమే చేకూరునట్లు చూతునని వాగ్దత్తము చేసెను.

"1918 లో హిందుదేశమునకు వచ్చునపుడు, ఫిజీనుండి ఆస్ట్రేలియాకుబోతిని. అపుడు సుగర్ రిఫైనింగు కంపెనీవారిని సందర్శించి ప్రభుత్వము వారికి నివేదించ వలసిన యవసరము లేకనే తమ లోటును సవరించుకొన వలసినదని కోరితిని. ఈకంపెనీ కంటె చిన్నదియు తక్కువలాభమును దీయునదియు నగు కంపెనీ మరియొకటి కలదు. అదియే మెల్బోర్నట్రస్టు కంపెనీ. ఈకంపెనీవారు వెంటనే యంగీకరించి, అవసరమగు సంస్కరణములను కావించిరి. కాని సుగరు రిఫైనింగ్ కంపెనీ వారుమాత్రము తమబింకమును వీడలేదు. ఈకంపెనీ వారిని త్రిప్పు మార్గము కాన్పించక, పత్రికాప్రచారము మూలమున సంస్కరణములను బడయ జూచితిని. కాని ధనికుల పత్రికలన్నియు యీసమస్యలో జోక్యము పుచ్చుకొనలేదు. ఈకంపెనీవారి ప్రకటనలు రాకపోయినచో కొంత ద్రవ్యనష్టము రాగలదను భయము వాటి నావహించి యుండెను. సిడ్నీలో నొక పత్రిక ఫిజీపై నేను వ్రాసిన వ్యాసమును కూర్పించి ప్రూఫ్ నుకూడ సంపెను కాని, వ్యాసముమాత్రము పత్రికలో నెన్నడును కానరాలేదు. తుది క్షణములో ధైర్యము చాలకపో

మెను. కూర్పించిన వ్యాసమునుకూడ ముద్రింపక మాని వేసిరి. కార్మికుల పత్రికలలో నాకు కావలసిన విషయములను ప్రకటింపజేయుట సులభమే. కాని అట్లు చేయదలచుకొన లేదు. ఏలనన అట్లు చేసినచో ఫిజీసమస్య మానవకోటి యంత యు సాధింపవలసిన సమస్యగాక ఒక రాచకీయ కక్షకు సంబం ధించిన సమస్యగ మారును. ఇది మొదటికారణము. కనుక ఆలోచించి ఆస్ట్రేలియాలోని స్త్రీలను సందర్శించి ఒకమూల నుండి మరియొక మూలకు తిరిగి ఫిజీలోని పరిస్థితులను బోధించి తిని. ఇందుకు ఫలిత మేమనగా 40 స్త్రీల సంఘములు కలిసి ప్రత్యేకముగ విచారణచేయ నిశ్చయించినవి. ఇండియాలో లండన్ మిషనరీ సంఘమునందుండి ప్రస్తుతము ఆస్ట్రేలియాలో నారోగ్యముకొరకు ఉండియున్న మిస్ఫ్లోరెన్సు గార్నహామ్ గారిని యీపనిమీద పంపిరి. ఆమెకు యునైటెడ్ ప్రావిన్సుల లోని గ్రామములందలి స్త్రీల నెరుగును. కొంచెము హిందీ భాషా పరిచయముకూడ కలదు. ఫిజీలో కూలీ లైనులందు వలన విధానము తెచ్చిపెట్టిన దుర్దశను దెలుపుచు ఆమెపంపిన నివేదికము నా నివేదికముకంటె కఠినముగ నున్నది. ఆమె తెల్పిన వాక్యములను కొన్నిటి నిచ్చట పొందుపరచుచున్నాను.

'లైనులను గురించి నాయభిప్రాయ మేమనగా అవి వివాహమైన వారి కనుకూలము కావని యే. గూఢము లేనిచోట గృహజీవితమే యుండజాలదు. లైనులలో నట్టి గూఢమే కాన రాదు. లైనులలో స్త్రీలకంటె పురుషులు మూడురెట్లున్నా రని తెలిసికొనినచో ఇట్టి గృహ నిర్మాణముయొక్క ఆపత్తు తెలియగలదు. కొందరు తోట యజమానులు విడిమనుష్యుల

నొక ప్రక్కను, వివాహామైనవారిని మరియొక ప్రక్కను కాపురముంచుటకు యేర్పాట్లు చేసిరనుమాట వాస్తవమే. ఇట్టి యేర్పాటు కావింపబడినను ఆచరణరూపమును దాల్చునట్లు నిర్బంధించుటలేదు. వివాహామైన వారుండు స్థలములలో విడి మనుష్యులుకూడ నుండుట కలదు ద్వీపములో నేనున్న కాలములో ననేక స్థలములనుండి లైనులలోని జీవనముమిక్కిలి నీచముగ నున్నదని తెలుపుటకు సాక్ష్యము లభింప గలిగినది. ఈ లైనులను హిందువులు "లంజల యిండ్లని" పిలుతురు. వలన కాలము గడిపిన అనేకమంది మనుష్యులు లైనులకు దూరముగబోయి తమ భార్యలను సురక్షితముగ నుంచగలుగు స్థలములకు బో నుద్దేశించు చున్నామని తెలిపిరి. లైనులలో స్త్రీలు తమ పాతి వ్రత్యమును కాపాడు టసాధ్యమని తెలిపిరి.

'ఈ అవినీతి ప్రవర్తనలు దురదృష్ట వశమున వయసు ముదిరినవారిలో వ్యాపించుటతో నంత్యమగుటలేదు. ఇతరుల భార్యలగు స్త్రీల దగ్గిర నుండుటకు మనుష్యు లిష్టమును చూపుదురు. డబ్బునుగురించి భర్తలు తమ భార్యలను కొంత కాలముపాటు యితరులకు వదలవలసి వచ్చుచున్నది. ఇటువంటి జీవనముయొక్క నీచత్వము కష్టములను ఊహింప వలయునేకాని వర్ణింప నలవికాదు. స్త్రీలిట్టి అక్రమ ప్రవర్తనలకు లోనగుచున్నపుడు యెటువంటి పిల్లలు పుట్టుదురో మీారే యాలోచించ వచ్చును.'

"కథనుసాంతముగ వ్రాయుటనాకసాధ్యముగ నున్నది. అన్ని వైపుల నాందోళ నయులు దేరుట వలనను, ఆస్ట్రేలియా లోని స్త్రీలసంఘముల యొక్క వత్తిడిచేతను, హిందు దేశము

స్త్రీలయెడ ప్రత్యేక శ్రద్ధ వహించుటకై డాక్టరు స్టాలేగారిని, స్త్రీవైద్యులుగ ఫిజీప్రభుత్వమువారు నియోగించిరి. ఆమె యొకసంవత్సరమునకు పైగా బాగుగపనిచేసియుండెను. కాని ఖర్చునుతగ్గించుటకై మార్పులు చేయవలసివచ్చెను. అందుకు గాను ప్రథమమున యీస్త్రీవైద్యురాలిని తొలగించిరి. ఆమె సేవ అవసరము లేదని తెలుపబడెను.

"అప్పటినుంచి ఫిజీప్రభుత్వమువారుపోలుటాక్సునువిధించిరి. ఈపన్ను మూలమున 22000 పౌండ్లు వసూలగును. ఇందులో చాల భాగము హిందు దేశస్థులనుండి లభించును. ఈపన్ను మూలమున విద్యవైద్య సౌకర్యములు కాపాడుటకు వీలగునని కలోనియల్ సెక్రటరీగారు ప్రకటించిరి. డాక్టరు స్టాలేగారిని కాని, లేక హిందూదేశ స్త్రీల సందర్భమున యనుభవముగల మరియొక వైద్యురాలిని కాని తిరిగి సంపాదించు వరకు ఆందోళన యాగలేదు. మాప్రయత్నములు జయప్రద మగునను ఆశ గలుగుచున్నది. మనకోర్కెలు సఫలమగుటకును, ప్రతికా ప్రచారమును సంపాదించుటకును తీవ్రముగ ప్రయత్నిపవలెను."

II

ఫిజీలో సంధిగ్ధావస్థ.

1923 వ నవంబరు 20వ తేదీని శ్రీ కె. కె. ఎస్. రాజారావుగారిట్లు వ్రాసి యున్నారు:—

"ఫిజీద్వీపములో 60000 భారతీయులకు సంబంధించిన పరిస్థితులు విషమించుటను గురించి తెలిపియుంటిని. స్థానిక శాసన సభవారు విధించిన పోలుటాక్సును నిరాకరించెదమని

గత నెల 7 వ తేదీని గావించిన సభలో హైందవులు నిర్ణ యించినట్లు యిపుడు వచ్చిన టపాలో తెలియుచున్నది. ఈతీర్మానము యురోపియనులలో కలవరము గలుగజేసినది. అంతట యురోపియనులు స్థానికాధికారులకు రానున్న ఆపత్తును గురించి తెలుపుచు రానున్న తుపానును నిర్లక్ష్యముచేయ రాదని తెలిపిరి. "పసిఫిక్ యేజ్" (Pacific Age) అను పత్రిక యిట్లు ప్రకటించి యున్నది.

"నివాసపు పన్నును నిరాకరించుటకు హైందవులు తరచుగ జరుపుచున్న సభలను నిర్లక్ష్యము చేయుటకాని, లేక ఆసభలు ప్రాతి నిధ్యము వహింపవని నుడువుటకాని, కాలనీలోని హైందవులలో నధిక సంఖ్యాకుల యభిప్రాయమును వెలిబుచ్చుటలేదని తలచుటకాని, ప్రభుత్వమువారి కవివేకమనిపించుకొనును. ఈపన్నువిషయమై వ్యాపించియున్న అసంతృప్తినిగురించి ప్రభుత్వము వారింకను సంశయముతో నుండినయెడల హైందవులకు ప్రతినిధిగ ప్రభుత్వము వారెన్నుకొనినట్టియు యింతవరకును ప్రభుత్వముువారియెడ భక్తి విశ్వాసములతో ప్రవర్తించినట్టియు బద్రీ మహారాజుగారు రాజీనామా నొసంగుటతో నా సంశయము నిర్మూలనము కాగలదు. ఇంకను యీ అసంతృప్తి సామాన్యమనియు సహేతుకమనియు నుడువుటకు సాక్ష్య మవసరమగునెడల ఆదివారము నాడు జరిగినసభకు బద్రీ బహారాజే అధ్యక్షత వహించెనని యు ఆసభయు తక్కిన వాటివలెనే గౌరవ ప్రదముగ జరిగెననియు తెలిసికొందురుగాక. దురదృష్ట వశమున యీ పన్నును శాసన సభవా రామోదించిరి. వేరు కారణముల నిమిత్తమై వేరు

నామమున నేటాలు లో నిట్టిపన్ను విధింపబడుటయు తదుపరి మహాత్మ గాంధిగారు సాత్విక నిరోధము ప్రారంభించుటయు హైందవ వలస కూలీలకు జ్ఞప్తియం దుండియున్నవి. అందు వలన వీరికీపన్ను అసంతుష్టి కరముగ నుండియున్నది. ఇటు వంటి పన్ను విధింపబడదగినది కాకపోవుటయేకాక విద్యావంతులకు దుర్భరముగ నున్నది. కనుక శాసనసభవా రామోదించిన యీపన్నును మంజూరు చేయుటకు రాజుగారి సముఖమునం దుంచునపుడు కలోనియల్ సెక్రిటరీగారు జ్ఞప్తియందుంచుకొందురుగాక.

"ఈలోపున కాలనీకి ప్రత్యేకమైనట్టియు, ప్రభుత్వము వారేమాత్రము జాగుచేయక తమ యావత్ శక్తిని వినియోగించి పరిష్కరింపవలసి యున్నట్టియు, నొక హైందవ సమస్య కలదని మనము జ్ఞాపక ముంచుకొనవలెను. కాని ప్రభుత్వము వారీ సమస్య నొకమూలకు త్రోసివైచినట్లు కన్పించుచున్నది. కొన్ని కాలనీలు యిటువంటి ముఖ్య సమస్యలను త్రోసివేయుట సహజముగ నున్నది. ఇంతేకాక పరిపాలన, భూములకు సంబంధించిన ముఖ్యసమస్యలను నిర్లక్ష్యము చేయుట వీటికి యాచారము. మనకొక హైందవ సమస్య గలదని యెంచినప్పటికిని యీసమస్య కెనియా సమస్యవలె చిక్కుతోగూడినది కానందునను, హిందుదేశములోవలె ననేక కష్టములను గలుగజేయునది కానందునను మనము అదృష్టవంతులము. హైందవులకు ఫిజీ ఆదర్శప్రాయమగు కాలనీయై యున్నది. అందరు సమానముగుటవలన వెంటనే పరిష్కరింపబడవలసిన యంశములున్నను, అసంతృప్తిని తొలగించి సమస్యలను సవ్యముగ పరిష్క-

రించ వలసి యున్నప్పటికిని, భారతీయుడు...సంతృప్తికరముగ నున్నాడు.

"ఇపుడు సమసిపోయినవలసవిధానముక్రింద షుమారు 60000 హైందవుల నిచ్చటికి గొనివచ్చితిమి. వలసకూలీలను రానిచ్చుటను అకాత్తుగ నాపివేసిరి. ఇందుకు ఫిజీయధికారులే కేవలము నిందాపాత్రులని నుడువ జాలము. మనపరిస్థితులను హిందుదేశ ప్రభుత్వము వారికి నివేదించుటలోను అసత్యములను ప్రచారము చేయుచుండుట నెదుర్కొనుటలోను యింకను వలసవిధాన ప్రయత్నములను నిలబెట్టుటలోను, ఫిజీ ప్రభుత్వమువారు కొంతవరకు తప్పిదము చేసిరని నుడువు చున్నాము. ఇందుకు ఫలితముగ హైందవులకు స్థిరనివాసులు స్వదేశమునుండి చీలదీయబడిరి. అన్ని దేశములలో వలెనే వ్యవసాయదారులు తమగ్రామములను వదలి పట్టణముల కేగుదురు. వ్యవసాయదారుల స్థానముల నాక్రమించు వారెవరును గ్రామములకు బోవుటలేదు. ఇచ్చటనున్న మనవారికి 60000 మందికి, వలస విధానమును విసర్జించిన పిమ్మట అనుకూలమగు ప్రభుత్వమును స్థాపించుట కేమాత్రపు ప్రయత్నము చేయలేదు. వలసశాఖ తీసివేయ బడినది. వలసకూలీల యినస్పెక్టర్లు తొలగింపబడిరి. హైందవు లాద్వీపమునందుక్రొత్త వారగుటచేత పెద్దయుద్యోగములలో నుండి తమ యెడసానుభూతి గలిగియుండు వారెవరును లేకయుండిరి. కనుక వీరు చాలవరకు వీరిమాటలను తర్జుమాచేయువారి దయార్ద్రహృదయములపై నాధారపడి యుండును. తర్జుమా చేయువారు అన్యాయముగ ప్రవర్తించుచుందురు. వీరియెడ జిల్లా

కమిషనరులకు విశ్వాసము కాని సానుభూతికాని యుండదు.

"ఫీజీలోని భారతీయునకు రాచకీయాందేశ మేదియై నను గొప్పదియొకటి యున్నట్లు కన్పించదు. క్రౌన్ కాలనీలో అధికారవర్గము పరిపాలించవలెననెడి యభిప్రాయ మును వెలిబుచ్చునంతటి వివేకముమాత్రము కలదు. కాని ప్రతిభారతీయుని మనస్సులోను నూతన జాతీయవికాసము ప్రజ్వలించినది. ఈ వికాసమును గుర్తించి గౌరవించవలెనే కాని, సానుభూతి రహితులును అవివేకులును అగు ఉద్యోగు లచే నణచివేయబడరాదు. భారతీయు లిక్కడనున్నారు. భారతీయకూటము ప్రాముఖ్యమైనది. పెద్ద ఉద్యోగస్తులు దీనిని గుర్తించి దానియొక్క యుద్దేశ్యములను గ్రహించ వలెను.

"హైందవసమస్య అంత గొప్పదికాదు. స్థిర నివాసులగు భారతీయులుగ పరిగణించికాని, నూతనముగ వల స విధానము నమలుజరుపు పద్ధతి ననుసరించికాని, యోటుచూ చినను తక్షణమే యీసమస్య పరిష్కరింపబడవలసియున్నది. ప్రభుత్వమువారు సమస్యయొక్క ప్రాముఖ్యతను నిర్లక్ష్యము చేయకుండ కాలము త్వరలో రాగలదని యూహించుచున్నా ను. ఇంతేకాక ఒకసంఘమును నేర్పరచి హైందవ పరిస్థితులను యోచించి, ముఖ్యకారకులగు భారతీయులలో సంతృ ప్తిని వ్యాపింపజేసి ఫిజీయొక్క శ్రేయోదాయకమునకు పాటు పడవలెను.

"పైనసూచింపబడిన సమావేశములో నీక్రింది తీర్మాన ము లంగీకరింపబడెను:—

1. భారతీయులు తిరిగి ప్రయాణపత్రములను బొందుట కర్హులైనవారు తమపేరులను వెంటనే రిజిష్టరుచేయించుకొని తత్క్షణమే స్వదేశమునకు బోవుటకు యోడలను కోరవలెను.

2. మొత్తమున అందరిని స్వదేశమునకు రప్పించుటయే చేయగలపని గనుక, తగిన యేర్పాట్లుచేయుటకు ఇండియా ప్రభుత్వమునకును, కలోనియల్ సెక్రెటరీగారికిని, సెక్రెటరీ ఆఫ్ స్టేటుగారికిని, భారతజాతీయ మహాసభాధ్యక్షునకును తంతినంపవలెను.

3. డిశెంబరు 31 వ తేదిలోగా స్వదేశమునకు బోగోరి పేర్లను రిజిష్టరు చేసికొనినవారిని విడుదలచేయవలసినదని గవర్నరుగారిని కోరవలెను.

4. హిందుదేశమున కొకప్రతిధి సంఘమును పంపవలెను. ఈసంఘమువారు హిందుదేశ ప్రభుత్వమువారిని, భారతజాతీయ మహాసభవారిని, యింకను యితర జాతీయ సంస్థలవారిని సందర్శించి యిక్కడమనము పడుచున్న కష్టములను నివేదించి మవలను రప్పించుటకు వెంటనే యేర్పాట్లుచేయవలసినదిగ గోరుచు, స్వదేశమునకు వచ్చి తమ గ్రామములకు బోయి యుండజాలని వారికి భూవసతి గలిగించుటకై హిందుదేశ నాయకులతో నేర్పాటు చేయవలెను.

"వీరియొక్క కృతనిశ్చయముచేతనే, మాతృభూమివీరికి సహాయము చేయవలసిన యవసరమేర్పడు చున్నది. తాను చేయగలిగిన సహాయముచేసి వీరినుద్ధరించి ప్రపంచమునందంతను మంచి యభిప్రాయమును పొందవలెను.

"కొలదికాలములో భారత జాతీయ మహాసభకూడును. జాతియంతయు నేకగ్రీవముగ యితర దేశములలో విచార గ్రస్తులై యున్న మనవారి కేదియో యొక జవాబునిచ్చి, వారిబాల్పడిన కష్టముల నెదుర్కొనుటకు బ్రోత్సాహము నియ్యవలెను."

ఈలోపున ప్రభుత్వము వారేమి చేసెదరో చూడ వలయును.

ఫిజీద్వీపమునకు భూపతిరాజు వెంకటపతి రాజుగారిని మరియొకరిని రాయబారము పంపిరి. అక్కడి పరిస్థితులను బాగుగ విచారించి నివేదికమును తయారుచేసి హిందుదేశ ప్రభుత్వమువారికి పంపిరి. ఇప్పటికి యేడాదిగడచినను ఆనివేదికము బయల్పడలేదు. కారణము దురూహ్యము. ఒకవేళ శ్వేతజాతికంతకు నపఖ్యాతిరాగలదను యుద్దేశ్యముతో నివేదికమును మరుగుపుచ్చి యుండిరేమో !



7 వ ప్రకరణము.

న్యూజిలాండు, ఆస్ట్రేలియా, బ్రిటిష్ గయానా.

తెల్లవారి ధన మదాంధత నలుదిశలను వ్యాపించి యున్నది. ప్రపంచమంతయు వారిదే. పరవాసనలు వారికి గిట్టవు దేశములన్నియు వారిపేరున బరగుచున్నవి. ఆస్ట్రేలియా "తెల్ల ఆస్ట్రేలియా" యని బిలుచుచున్నారు. ఈ తెల్ల వారి సిద్ధాంతములే న్యూజిలాండులోకూడ వ్యాపించియున్నవి. ఆశియాఖండవాసుల నాదరి జేరకుండుటయే వారి ప్రథమ సూత్రము.

"వలసనాపుటకు చేయబడిన శాసనము"ను సొకదానిని (The Immigration Restriction Amendment Bill) ప్రభుత్వమువారు రెండవపర్యాయము చర్చించుచున్నారు. ఓడలపై సుంకమువిధించు మంత్రికిష్టములేనియెడల నేభారతీయుడు నీశాసనముక్రింద న్యూజిలాండులో బ్రవేశింపరాదు. సామ్రాజ్యయుద్ధసభలో సిన్హాప్రభువును బికనీయరు మహారాజును అన్యోన్యమర్యాదభావము నంగీకరించి (Reciprocity Agreement) యుండిరి. దీనికి గొప్పయర్థమును దీయుచు, పై శాసనమును బ్రవేశపెట్టునపుడు, ప్రభుత్వపక్షమున మాసే గారిట్లు నుడివియుండిరి. "ఇతరజాతులనుండి వలనవద్దతులపై వచ్చువారి నాపుదలచేయుచు నాయాసంఘముల క్షేమమును గాపాడుట బ్రిటిష్ కామన్వెల్తులోని ప్రభుత్వములయొక్క సిద్ధాంతమైయున్నది." దీనికి హైందవసభ్యు లంగీకరించకుండు

చెంతయు భావ్యమై యుండెడిది. పరస్పర మర్యాదభావమెట్లు వర్తించును? భారతీయులను న్యూజిలాండుకు రాకుండ జేయుచుండిరికదా! హిందూదేశమునందున్న న్యూజిలాండు దేశస్థులెంతమంది? ఇరువదిమందియైనను లేరే. అట్టితరి పరస్పర మర్యాద యెట్లుండును. న్యూజిలాండుకుబోవ యత్నించు భారతీయులు పెక్కుమంది గలరు. వారిగతి యేమి? ఫిజీద్వీపము న్యూజిలాండునకు మూడున్నరరోజుల ప్రయాణము. అందువలన నిదివరకు హైందవ బాలబాలికలు విద్యకై నిచ్చటకరుగుచుండిరి. ఇపుడువారు విద్యాభ్యాసమునకైనను మంత్రియొక్క యుత్తరువులేనిది అక్కడకు పోవుటకు వీలులేదు. ఏలనన, ఏపక్షమువారు ప్రభుత్వమునకు వచ్చినను ఆశియాఖండవాసులను రానీయకుండునటుల జూచుటకు మంత్రి యాజ్ఞాపింపబడును. అప్పుడు తెల్లవారు సురక్షితముగ నుండగల్గుదురు. ఈశాసన మొక భారతీయులకేగాదు. చైనా, జపానుదేశస్థులకుగూడ వర్తించును. భాషాప్రయోగము జాగ్రత్తతో జేయబడినది. జపానువారితో విరోధముబెట్టుట హానికరమని దెలిసియే, తియ్యనిమాటల నుపయోగించి శాసనముకావింపబడుచున్నది. 1917 వ సంవత్సరమువరకును భారతీయులకు వ్యతిరేకాందోళన బలుపబడలేదు. 1920 సెప్టెంబరులో శాసనమును జర్చించుచు సభ్యులందరును న్యూజిలాండును తెల్లవారి మయముగ జేయుటయే వారియుద్దేశ్యమని దెల్పియుండిరి. ఆస్ట్రేలియాఖండము తెల్లవారి యధీనమునమండి వారియాన్నత్యమునకే ఆస్పదముగ నుండునటుల జేయుటకు 1897 లో నీయాందోళన కావింపబడెను. అపుడు జోసెఫ్ చేంబర్లేనుగారు

కూడ నిట్లు వ్యాసించి యుండిరి. "ఈ కాలనీలలోనున్న ప్రాణుల నిశ్చితాభిప్రాయమునకు సానుభూతిని చూపుచున్నాను. (ఈ వలసరాజ్యములు లక్షలకొలది భారతీయులకు సమీపముననున్నను) నాగరికతలోను, మతము నందును యాచారములందును భిన్నముగ నున్నవారిని మీలో చేరనీయకుండుట కంగీకరించెదను. ...... ఎన్ని యుపాయములు పాటిల్లినను, నిటువంటి వలసబోవుట నాపుటయే యుత్తమము. మేము (లండనులోని వలసరాష్ట్రముల ప్రభుత్వమువారము) యే ప్రతిహతమును గలుగజేయము."

ఈచట్టమున కొన్ని రాజీకి సంబంధించిన యంశములు గలవు. ఇదివరకు చైనావారిపై వేయబడిన పోలుటాక్సెందుతో రద్దుచేయబడినది. కాని చట్టముయొక్క తీవ్రత యందుతో మార లేదు. వాడిగల కత్తితో సమానముగనే యున్నది. ప్రతి వలసకూలీని న్యూజిలాండు ప్రభుత్వమునకు వశము జేసినది. కార్మికసంఘములో జేరిన యొకసభ్యుడీ చట్టముయొక్క నిరంకుశత్వము నిట్లు వర్ణించియుండెను. "భారతీయులకు వ్యతిరేకముగ చట్టముచేయుటకు నేను నిరాకరించెదను. ఈశాసన మమలులో పెట్టబడినపుడు ఫిరంగులతో నిర్బంధముగ వారిని బారదోలవలసియుండును. మనపై నిట్టి శాసనములను జేయుటకు వారి దేశములోనే వారి కధికారము లేదు. చైనావారి సందర్భమున నిట్టి విషయమునే జెప్పెదను. నల్లమందు విషయమై యెంత తీవ్రముగ బోరాటము తటస్థించినదో మనకందరకును దెలియును. ఇకముందట్టిపోరాటము జరుగుటకు నేనంగీకరించను." సామొ (Samoa)

అను ప్రదేశము న్యూజిలాండు పరిపాలనక్రింద నున్నది. అచ్చటనున్న వారి యభిప్రాయములకు వ్యతిరేకముగ చైనా నుండి వలసకూలీలను బిలిపించుచున్నారు. ఇది కేవలము కొలది యూరపియన్ తోటయజమానుల సౌకర్యముకొరకు మాత్రమే. ధనికుల క్షేమముకొరకు కట్టుచేయుచు, బుద్ధిమంతులును విద్యావంతులునగు భారతీయులనుమాత్రము రాకుండ జేయుటకు న్యూజిలాండు ప్రభుత్వము యత్నించుచున్నది. ఫిజీలో భారతీయులు దుర్భరములగు యాతనల ననుభవింప లేక న్యూజిలాండుకు బోవుచుండిరి. అట్లు పోవుచున్న వారిని శాసనము మూలమున రాకుండునట్లు నిర్బంధించుచుండిరి. వారుతిరిగి ఫిజీకైనను లేక హిందూదేశమునకైనను బోవలసి వచ్చుచుండెను. హిందూదేశమున సహితము వారికిగలుగు కష్టములు దొలగునట్లులేదు. వారు కలకత్తాలో యోడ దిగి నంతనే దొంగలు బాధించుచుండిరట. కలకత్తాను వదలక పూర్వమే వారార్జించిన స్వల్పధనము మాయమగుచుండెనట. ఇదికాక, వారిని "అంటరానివారి" తో సమముగ జూచు చుండిరని దెలియుచున్నది. ఇంతకంటె హృదయపరితాపము మరియొకటి లేదు. సామ్రాజ్యభావము నశించవలెను. హిందూదేశములో "నీ యంటరాని" తనము పోవలెను. అపుడే వారికి విముక్తిగలుగును.

బ్రిటిష్ గయానా.

బ్రిటిష్ గయానాలోని వలసకూలీలనుగురించి తెలిసి కొనుటకు రెండుమూడు విషయములు చాలును. ఇక్కడ కూలీలు ప్రవేశించినతరువాత నుండి యిప్పటివరకును అనుభ

వించిన పరిస్థితులు తక్కినప్రాంతములందు వలెనే యుండును. రానురాను యిక్కడకూడ స్వల్పసౌకర్యములను కొన్ని పరతులపై ప్రసాదించిరి. కాని భారతీయుల పలుకుబడి స్వల్పము. వీరి బాగోగులను గుర్తించువారుండరు. అందువలన బ్రిటిష్ గయానాకు వలసకూలీలను పంపుట నాపివేసిరి. రానురాను కూలీలయవసర మెక్కువయ్యెను. ఇతరదేశములనుండివచ్చు కూలీల వేతనములకంటె నీదేశమునుండివచ్చు కూలీల వేతనములు స్వల్పము. అందువలన బ్రిటిష్ గయానాలోని అధికారులు హైందవులకు భూవసతులను స్థిరనివాస సౌకర్యములను కలుగజేసెదమని తెలిపియొకవిధానమును (Land Colonisation Scheme) ను తయారుచేసిరి. అంతట న్యూసన్ గారును లకూగారును రెండేండ్లక్రింద మనదేశమున కేతెంచి శాసనసభవారిని సంప్రతించి కూలీలను పంపవలసినదిగకోరిరి. శాసనసభ్యుల యనుమతిపై హిందుదేశ ప్రభుత్వమువారు బ్రిటిష్ గయానాలోని పరిస్థితుల నారయుటకు దివాన్‌బహాదూర్ కేశవపిళ్ళ కేటింగులివారిగార్లను రాయభారము పంపిరి. వీరక్కడికిపోయి అక్కడి దురవస్థలను తెలుపుచు నొకనివేదికమును తయారుచేసి ప్రభుత్వమువారికి నివేదించిరి. ఈనివేదికము నింతవరకును ప్రభుత్వమువారు ప్రచురించలేదు. కాని బహుశా నివేదికములోని పరిస్థితులను గమనించి బ్రిటిష్ గయానా ప్రభుత్వమువారిని కొన్నిమార్పులుచేసి పైవిధానము నేర్పాటు చేయవలసినదిగ గోరియుండవచ్చును. అందువలననే బ్రిటిష్ గయానా రాయబారులగు డాక్టరు న్యూసన్‌గారును లకూగారును భారతదేశమునకు రాను[?]శించినపుడు హిందు

దేశ ప్రభుత్వమువారు ప్రస్తుతమునకు వద్దనిరి. అంతట రాయబారుల ప్రయాణము లాగిపోయెనని ప్రకటింపబడెను. ఇంతలో నేమార్పులుజేసిరో తెలియదు కాని, మొత్తము మీద యిరుదేశ ప్రభుత్వములును అంగీకారమునకు వచ్చి నట్లు కనుపించుచున్నది. ఏలనన, ప్రయాణము లాగిపోయె నని ప్రకటించిన స్వల్పకాలములోనే, రాయబారులు తిరిగి ప్రయాణమై హిందుదేశమున కిపుడువచ్చిరి. వీరు తిరిగి శాసన సభవారితో చర్చించవచ్చును. శాసనసభ్యులుమాత్రము తమ బాధ్యతను గుర్తెరింగి యేవిధమైన సంస్కరణములకును లొంగక కూలీలను పంపుట కనంగీకారమును సూచించవలెను. ప్రభుత్వమువారును తమబాధ్యతను గుర్తెరిగి యేవిధమైన లాలోచికి దిగక భారతీయుల భద్రతను కాపాడి ఆత్మగౌరవ మును నిలబెట్టుకొనవలెను.



8 వ ప్రకరణము.

శ్వేత జాతుల సాంప్రదాయములు.

సి. ఏఫ్. ఆండ్రూసుగారు పత్రికలలో నిట్లువ్రాసియున్నారు:

కెన్యాలో భారతీయులకు జరిగిన అవమానముయొక్క నిజస్వభావమును గ్రహించుటకు పూర్వము యిది ఆసియా, యూరోపు ఖండముల పెనగులాడుటలో నొక భాగమని గమనించ వలెను. ఈ పెనగులాట దాదాపు ప్రతిదేశ మందును ప్రత్యక్షమగుచునే యున్నది. ఈవైషమ్యములచే ముప్పిరిగొనియున్న ప్రదేశముల విస్తీర్ణత దినదినము హెచ్చు చున్నది. చూడగా, మానవకోటి యొక్క శరీరము నందే గొప్ప కల్లోలము సంభవింపనున్నదా యని యపోహలు జనించుచున్నవి. మానవకోటి యొక్క సర్వాంగములకు నొక్క జాతియే సర్వాధికారము వహించియుండవలెనో, లేక వేర్వేరు జాతులన్నియు సమానులవలె సౌభ్రాతృత్వముతోను సంఘీభావముతోను మెలగుచుండవలెనో ఇంకనువలన స్పష్టము కాగలదు.

వర్ణ విచక్షణ.

యునైటెడ్ స్టేట్సులోకూడ సరిగా నిట్టి పెనగులాటయే జరుగుచున్నది. టెక్సాస్, ఫ్లోరిడా, కెంటాకీ మొదలగు దక్షిణ దేశములన్నిటిలోను దక్షిణాఫ్రికాయందు వలెనే తెలుపు, నలుపు జాతుల నడుమ నీవర్ణవిచక్షతే చిరస్థా

యుగ నెలకొనియున్నది. దక్షిణాఫ్రికాలోను, ముఖ్యముగ బోయరుపరగణాలయందును, యీ విచక్షణ స్థావర మేర్పరచుకొనినది. మొన్ననే జనరల్ స్మట్సుగారు మనకిట్లు తెలిపియుండిరి. "ఈదేశములో నలుపు తెలుపు వర్ణముల నడుమనొక గీత యున్నది. అది తప్పో, ఒప్పో, దాని విషయమై నేను వాదించను. కాని విస్పష్టమగు యీవర్ణ విచక్షతను మనము అనుసరించి పోవలసి యున్నది. దీని నొక్కసారి లెక్కచేయకుంటిమేని తిరిగి యిండియనులు, ఆఫ్రికనుల నడుమనుండు విభేదము లను పాటించవలసిన అగత్యము లేదు. ఇండియనులకు వోటునిచ్చు అధికార మున్నయెడల, ఆఫ్రికనుల కెందుల కా యధికారముండ కూడదో నాకు గోచరించుటలేదు. దీని ఫలిత మేమగునో, మనమందర మెరుగుదుము!

"అందువలననే, యీవోటునిచ్చు అధికారమును కలుగజేయు విషయములో మనము అతిజాగరూకతతో ప్రవర్తింపగలుగుటయే నేర్పరితనము. మూడేండ్లక్రిందట, సామ్రాజ్యసభ (ఇంపీరియలు కాన్ఫరెన్సు) యందు నేనీరీతినే ప్రవర్తించితిని. ఈసమస్యపై సామ్రాజ్యములందలి అన్యభాగముల ప్రతినిధులతో నేనేకీభవింపక దూరముగనుంటినని మీరందరెరిగేయున్నారు."

శ్వేత ఆస్ట్రేలియా విధానము.

శ్వేతఆస్ట్రేలియా విధానముకూడ యీ వర్ణవిచక్షతయొక్క అవతారమే. టాస్మేనియా, న్యూజీలాండు లున్నూ, బ్రిటీషు న్యూగయానా యున్నూ కూడ యీ

విధానమునంతు చేయికలుగ జేసికొనియే యున్నవి. వేర్వేరు జాతులయెడగల పక్షపాతబుద్ధి ఆస్ట్రేలియాలో నానాటికి అభివృద్ధి జెందుచున్నదనుటకు ప్రబలనిదర్శనములు కలవు. 'వర్ణవివక్షతను' చెదరిపోకుండ నిలుపుటకు అచటిప్రజలుచాల పూనికతో నున్నారు. ఇటీవలనే, యీభయంకరతీర్మానము వెల్లడిచేయబడినది: "శ్వేతఆస్ట్రేలియాకొరకు గ్రేట్ బ్రిటను పోరాడునా?" లండన్‌లోని 'టైమ్సు' పత్రిక ప్రధానవ్యాస మున నిట్లు స్పష్టపరచినది. "నిశ్చయముగా, శ్వేతఆస్ట్రేలి యాకొరకు గ్రేటుబ్రిటను పోరాడగలదు." ఈపోరాటము, హిందూదేశముతో తగవులాటయని సంపాదకుని హృద యాంతరమున లేకపోవచ్చును. హిందూదేశాభ్యుదయము నకును, హిందూదేశీయులకును వ్యతిరేకముగ హిందూదేశ ము కృషిచేయునని యూహించుట యసాధ్యము.

సింగపూరు నౌకావిశ్రమస్థానము.

అయినను, ఆస్ట్రేలియా యందును, పసిఫిక్ సముద్ర ములోని ద్వీపు లందును యీ 'వర్ణ విచక్షత' ను నెలకొల్పుటకే సింగపూరులో అత్యుత్తమమగు నౌకా విశ్రమస్థానము నిర్మించుటకు కోటిసవరనులు వెచ్చింప బడనున్నవని నిస్సందేహముగా నూహింపవచ్చును. జపానువక్క టే యిందుకు ప్రతికక్షవహింపవచ్చును. జపాను దేశస్థులు ఆసియాఖండ వాసులుగాన వారికి శ్వేతజాతులతో పాటు సమానత్వము లభింపకుండుట వలననే, వేరొకమహా యుద్ధము రావచ్చును. నానారాజ్య సమ్మేళనమును స్థాపించు నపుడు, ఆసమ్మేళనముయొక్క ఆదర్శపట్టికలో యీవర్ణవివక్ష

తా సూత్రమును పొందుపరచుటకు యూరోపుఖండపు దేశ ములవారు వప్పుకొనియుండలేదనుట గమనించదగి యున్నది. దీనికొక కారణముకలదు. అమేరిక, ఆస్ట్రేలియా, న్యూజీలాండు దేశములవారు, యిట్టిసూత్రమును నానారాజ్య సమితి వారంగీకరించినయెడల, వారిలోనుండి విడిపోవుదుమని బెద రించిరట.

శ్వేతజాతుల అభిమానము.

కాని, యిచట ఇండియాయందును, సింహళము నందును, తూర్పుదేశములందును, యీ 'వర్ణవివక్షత' తీవ్ర ముగనే యున్నది. సామ్రాజ్య శాసనసభయందు 'సర్వ జాతి సమత్వము' నామోదించుచు తీర్మానింపబడియున్నను, విశేషముగ ఫలితము కలుగలేదు. ఆశియాఖండములోగూడ తెల్లవారు తాము మహాగొప్పవారమని తలచుచుందురు. అన్యులతో సమానుడనను సూత్రము నాతడు అంగీకరింపడు. తన శ్వేతాభిమానమును నిలుపబెట్టుకొన్ననేగాని తన అధి కారము చెలాయించుటకువీలుకాదని ఆతని యూహ.

40 యేండ్లక్రిందటి హిందూదేశము.

ఈ జాతివైషమ్యము యీ మధ్యనే కలిగినదనియు, 40, 50 యేండ్లక్రిందట నీదేశములో నిట్టి వైషమ్యములు ప్రబ లియుండలేదనియు కొందరూహింపవచ్చును. కాని ఆ కాల మునందును, యిప్పుడు జరుగుచున్నట్టి తగవులే జరుగుచుండెనని తెలుపుటకొక కథ నుదహరించు చున్నాను. ప్రాక్దేశీయులయొక్కయు, ఈజిప్టువారియొక్కయు ఆదర్శములను ఆమోదించెడి బ్లంటుఅనువారొకరు తామురచిం

చిన పుస్తకమునందొక తగవును వర్ణించియున్నారు. బ్లంటుగారు, కలకత్తాలో వైస్రాయియగు రిపన్ ప్రభువును దర్శించి కాశీకేగుచుండెను. పాట్నా రైలు స్టేషనువద్ద నాపుర ప్రముఖులును, జమీందారులును కొందరాయనను దర్శింప వచ్చిరి. ఆరైలులోనే, బ్లంటుగారున్న పెట్టెకు తరువాత పెట్టెలోనే పంజాబులోని యున్నత వైద్యోద్యోగియైన ఆంగ్లేయుడొకడు ప్రయాణము చేయుచుండెను. ఆస్టేషనులో రైలు కదలుటకు కొంచెము పూర్వమే, ఉన్నతోద్యోగమునందున్న యీ ఆంగ్లేయుడు తన పెట్టె కిటికీవద్దకు వచ్చిన పెద్ద మనుష్యులలో కొందరిని తన చేతికర్రతో కొట్ట నారంభించెను. ఇట్టి అవమాన కరమగు కార్యము నాతడు చేయునపుడు బండి కదల నారంభించెను. బ్లంటుగారి కొకగాసంగతిని తెలియజేసి, "యీ మహారాజులు మమ్మెట్లవమానింతురో చూచితిరా!" యనిరట. బ్లంటుగారు క్రోధోన్మత్త మానసులైరి. దౌర్జన్యపరుడగు నాయాంగ్లేయుని పట్టుకొనుటకై, కదలుచున్న బండిలో నుండి బ్లంటుగారు బయటకు దుముకకుండ నిలుపుటయే కష్టసాధ్యమయ్యెను. కొన్ని నిమిషములలోనే రైలు బండి మరల నాగునని వారికి తెలుపగా వారూరకుండిరి. బందిపూరు స్టేషనులో బ్లంటుగారు బండిలోనుండి దుమికి, అవైద్యోద్యోగి పెట్టెలో ప్రవేశించి ఆతని పేరు చెప్పుమని నిర్బంధించెను. పిమ్మట, అమానుషమగు నిట్టి యకృత్యము గావించిన వానిగూర్చి తానేమనుకొనినదియు వెల్లడించి చీవాట్లు పెట్టెను.

వైస్రాయియే దానిని ఆప జాలదు.

బ్లంటుగారిదర్శనార్థమై వచ్చియుండినబందిపూరుప్రజలు కూడ వారిచుట్టును మూగుకొని, వారు కావించిన పనినిగూర్చి శ్లాఘించిరి. ఈవిషయ మప్పుడే నలుదిశల ప్రకటితమయ్యెను. అయినను,ఆపౌరులు మాత్రము యిట్లనిరి. " ఇది యెప్పటి వలెనే జరుగుచుండును. లాభములేదు. వైస్రాయియే దీనిని ఆపజాలదు. "

ఈవిషయము సంపూర్ణముగా వ్రాసి, బ్లంటుగారు రిపన్ ప్రభువున కంపుచు, న్యాయము జరుపనియెడల, యీ కథను లండను టైమ్సు పత్రికలో ప్రకటింతుమనికూడ బెద రించిరి. ఆవైద్యోద్యోగికి న్యాయము నేర్పుటకు తగిన ప్రయ త్నములు చేయబడునని రిపన్ ప్రభువు వెంటనే సమాధాన మంపెను.

కాశీ, ప్రయాగ, లక్నో, ఢిల్లీ, పురముల ప్రజలందరీ కథను సావధానముగ విని, చాల తర్కించిరి. గౌరవపాత్రు లగు ననేకులు పెద్దలకిట్టి పరిభవములు జరిగియుండుట యెల్ల రు నెరిగియే యుందురు. ఈజిప్టులోగూడ నిట్టివి జరుగక పోలేదు. అయినను, ఇండియా ఈజిప్టులను బాగుగా నెరిగిన బ్లంటుగారు, ఆంగ్లేయులు హిందూదేశములో చేయ సాహసిం చెడి దుండగములను ఈజిప్టులో చేయవెరతురని వ్రాయుచు న్నారు.

నేడు కెన్యాలో మనకు జరిగిన పరిభవమునకు యీపై కథ ఉదాహరణముగ నుండుననియే నిది యింత విపులముగ వ్రాయబడినది. పాట్నా రైలుస్టేషనులో పంజాబు వైద్యో

ద్రోగి చేసియుండినపనియే, ఈ ప్రపంచములో ప్రతిభాగము నందును నేడు విచ్చలవిడిగా జరుగుచున్నది. ఆ పాట్నా రైలుస్టేషనులో గౌరవనీయులగు హైందవు లనుభవించిన పరిభవమునే ప్రతిచోటను ప్రతి హైందవుడునను భవించుచున్నాడు. ' శ్వేత ఆస్ట్రేలియా విధానము ' వలన, హైందవులను ఆస్ట్రేలియాలోనుండి తరిమివేసిరి. అచట కొద్దిమంది మాత్రమే నిలచియున్నారు. వీరిలో కొద్దిమంది క్వీన్సులాండులో నివసించుచున్నవారు కొన్ని స్వత్వములను కోరగ, నవి యొసంగబడలేదు. కనడాలోకూడ నిదియేవరుస. సిక్కుజాతివారగు కొంతమంది బహు నేర్పరులగు పంజాబు వ్యవసాయదారులు వ్యయ ప్రయాసముల కోర్చుకొని, పసిఫిక్ సముద్రమును దాటి, అతిదూరస్థమగు బ్రిటిషు కొలంబియాలో జనసమ్మర్దము లేకుండుటవలన నచ్చట భూములను సాగుచేయవలెనని యేగియుండిరి. ప్రప్రథమమున, వారందరు పూర్వ సిపాయీలు—సింగపూరు, హాంగ్కాంగ్ మొదలగు దూరప్రదేశములకు సైనిక దళములతో నరిగి సేవచేసినవారు. కనడా దేశములో కాలు పెట్టుటకు వారికి మొట్టమొదట అనుజ్ఞ యొసంగబడెను. వారికి వ్యతిరేకముగ శాసనము లేమియు నిర్మింపబడ లేదు. కాని వారి సంఖ్య 12,000 వరకు పెరుగగనే, హాహాకారములు బయలుదేరినవి. వారిలో కొంతమంది, భార్యా బిడ్డలను తీసికొని పోవుటకై స్వదేశమునకు మరలి వచ్చియున్న తరుణమున, వారు దేశములో ప్రవేశించుటకు వీలు కాకుండ కఠినతరములగు వెలిశాసనములు నిర్మింపబడినవి.

ఈజాతివైషమ్యము యెంతవరకు పెరిగిపోవునో చూవు

టకును, బ్రిటీషు సామ్రాజ్యములో హిందూ దేశీయులు సంచ రించునపుడు వారివర్ణ విభేదమునుబట్టి పరిభవింపబడుట నిశ్చ యమని ఋజువుచేయుటకును బ్రిటీషు కొలంబియాలో జరు పబడిన చర్యలే ప్రబల నిదర్శనములు. కనడాలోని శిక్కులు యీనూతన శాసనములను జాగ్రతగా పరిశీలించి, తాము క్రమక్రమముగ నశించిపోకుండుట కొక సందుచూచుకొనిరి. ఇండియా నుంచి, బ్రిటీషు కొలంబియాకు సూటిగా, విశ్రమ స్థానము లేకుండా, బయలుదేరివచ్చిన వారిని మాత్రమే ఆదే శములో నడుగు పెట్టనిచ్చునట్లుగా, పైజెప్పబడిన శాసనము నిర్మింప బడియుండెను. హైందవులను రాకుండా సంపూర్ణ ముగ నాపివేయుటయే యిందులకు ఫలిత మయ్యెను. ఏల వనగా ఆకాలమున యీదూరప్రయాణమును నిరభ్యంతరముగ సాగింపగల స్టీమరులు లేవు. అయినను అధైర్య పడక సిక్కు నాయకులు 'కొమగతమూరు' అనునావను అద్దెకుగొని, పం జాబునుండి నిండు ప్రయాణికులతో బ్రిటిషు కొలంబియా లోని విక్టోరియాచేరిరి. ఈఖర్చులన్నియు పెట్టుకొని ఆశాస నమునకు బద్ధులైయున్నను ఆనావలోనివారు ఆదేశములో నడుగు పెట్టుటకు వీలులేకుండా కుతంత్రములను కల్పించి, మరల వచ్చి కలకత్తాకు తిరిగి పోవునట్లుచేసిరి. దీనివలన పరిభవము చాల గాఢముగ తగిలినది. ఈరీతిని అవమానింప బడిన వారిలో చాలమంది హిందూదేశమునందును, పాశ్చాత్యదేశములందును విప్లవసంఘములలో కలిసిపోయిరి.

ఈ 'వర్ణవికృత' వలని ఫలితము.

'వర్ణవికృత' ను పురికొల్పిన యీదుష్ట శాసనమునకు

ఫలితముగా, కనడాలోని సిక్కులు కష్టజీవులును సమర్థులును అయినను నశించి పోవుచున్నారు. ఇంకను 1500 మందిమాత్రమే అచట కలరు. వారైనను యేండ్లు గడచిన కొలదిని తరిగి పోవుచున్నారు. బ్రిటిష్ కొలంబియాలో వివాహమాడిన కొలది మంది మాత్రము అచట నిలచి పోదురేమో. కెనడాప్రభుత్వమువారు చాలయేండ్లు భయపెట్టి, బెదరించి తుట్టతుదకు అచటనివసించెడు సిక్కులు తమభార్యలను తెచ్చుకొనవచ్చునని మిగుల నయిష్టముతో యొప్పుకొనిరి. కాని అనుభవములో వారినెదుర్కొను కష్టపరంపరలను దలచియో కాబోలు, చాలమంది శిక్కులు హిందూదేశమునుండి తమ భార్యలను గొని పోవుటకు రాలేదు. సన్నాహ మంతయు పూర్తియైన పిదప వల్లకాదందురేమో యన్న భయము విశేషముగ నుండెను.

వోటునిచ్చుహక్కు నిరాకరించుట.

కాని దీసివెంటనే సంభవించిన అవమానములు యింకను గొప్పవి. 1921వసామ్రాజ్యసభయందు యేమిబుద్ధి బుట్టుటవలననోకాని,కనడామంత్రిశాస్త్రిగారి తీర్మానము నామోదించి హైందవులకు పౌరసత్వపు హక్కుల నొసంగ సంసిద్ధత వెలిబుచ్చియుండెను. ఆతడే శాస్త్రిగారా దేశమున కేగినపుడు కూడ వారిని సగౌరవముగ నాహ్వానించి, సమత్వము, సౌభ్రాతృత్వమును ప్రసాదింప వాగ్దత్తముచేసి యుండెను. కానికనడా ప్రభుత్వమువారు దీనికి జవాబుదారులము కామని ప్రకటించి యున్నారు. బ్రిటిషు కొలంబియాలో యీ వర్ణవివక్షత కడు తీవ్రముగ నున్నట్లగపడుటచేత కనడా మంత్రి తన వాగ్దానము

లను దిగమ్రింగెను. ఆయన 1923 సంవత్సరమునందు జరిగిన సామ్రాజ్యసభలో తన వాగ్దానములను చెల్లించుకొనుట కేమి కృషిచేసి యుండెనో ప్రశ్నించిన 'యేమియు లేదని' సమాధాన మిచ్చియుండెడివాడు.

జనరల్ స్మట్సు — బ్రిటీషుకొలంబియా

కనడా ప్రభుత్వము వారి నిరాకరణము దక్షిణాఫ్రికాలో సంతోషాతిశయమున నాహ్వానింపబడినది. జనరల్ స్మట్సు మార్ట్సుబర్గులో నుపన్యసించుచు శకునపక్షివలె నిట్లు నుడివియుండెను. "బ్రిటీషుకొలంబియాలో ఇండియను లున్నారు. వారికి వోటులేదు. బ్రిటిష్ కొలంబియా ప్రజల అభిప్రాయములను త్రోసిపుచ్చి, ఇండియనులకు వోటునిచ్చుహక్కు ప్రసాదించెదవా యని కనడా మంత్రిగారిని ప్రశ్న చేసితిని. అట్టి పని కలలోనైనను చేయనని దానికి సమాధానము! దక్షిణాఫ్రికాలో మనముకూడ ఆత్రోవనే త్రొక్కుదము."

జనరల్ స్మట్సుగారి నివేదికము దక్షిణాఫ్రికా ప్రభుత్వమువారికి చాల సంతృప్తికరముగా నుండుటవలన ఇండియనులను వెలిబెట్టు విషయమై యుపపాదింపబడిన తీర్మానమునుగూర్చి చర్చింపకయే సంపూర్ణాంగీకారమును వెలిబుచ్చియుండిరట.

దిగంత సమస్య.

ఇండియనులను పరిభవించి బ్రిటిష్ పార్లమెంటువారు నిర్ణయించిన యీ కెన్యాసమస్య ప్రపంచమునంతను ఆవహించిన సమస్యయని చదువరులు పైవిచారణవలన గ్రహించి

యుందురు. ఈ ప్రపంచమునందలి ప్రతి భాగము నుండియు నిది ప్రతిధ్వనించు చున్నది. ఇది దక్షిణాఫ్రికానుండి ఆస్ట్రేలి యాకును, ఆస్ట్రేలియానుండి ఫిజీకిని ఫిజీనుండి బ్రిటీషుకొలంబి యాకును వ్యాపించు చున్నది.

ఆర్థిక సమస్యకాదు.

ఇది వర్ణసమస్య కాదనియు పునాదియందార్థిక సమస్య యనియు కొందరు మిషజెప్పుదురు. ఈత్రోవనుబడి ఆలో చించినకొలదిని దాని అసమంజసత్వము విదితమగును. కాలనీ వాసు లనేకులు వర్ణ వివక్షతాసమస్యను నిలబెట్టవలెనను పట్టుదలతో లాభకరములగు మార్గముల ననేకముల త్యజించి యుండిరి. ఇది ఇండియనుల నడవడికను గూర్చిన సమస్యయు గాదు. కార్మిక పరిస్థితులగూర్చి తెలియజేయు ప్రతి నివేదిక మును ఇండియనుల నైతిక స్వభావమును కొనియాడు చున్నది. "అమెరికను కార్మికునితో బాటుగ హిందువులు పని చేయగలరని నానమ్మకము. వారికంటెను బాగుగా పనిచేయ గల హిందువులను నేనెరుగుదును." అని గ్రూసరుగారు వ్రాసి యున్నారు. "సాధారణముగ తెల్లకూలీలకంటె యిండియను లే చాల మెరుగ"ని యొకరు వ్రాసియుండిరి.

"అమెరికనులకును కనడా కూలీలకును యెంత భత్య ములను యిచ్చితిమో, అంత భత్యములను, అటువంటిపని చేసెడి హైందవ కూలీలకుగూడయిచ్చియున్నామ"ని యింకొ కరు వ్రాసిరి. నేరస్థులపట్టికలలో చూచినయెడల నేరములు లేవనియే మనకుదోచును. వ్యభిచారము విషయమైకూడ విశేషము కన్పించదు. వ్యభిచారమువలన సంభవించెడి అంటు

రోగములుగూడ బహుకొద్ది. దేహారోగ్యము నైతికస్వభావ ములవిషయములలో వీరు (ఇండియనులు) యేజాతితోనైన పోల్చదగినవారే "యని కారీ వైద్యుడు వ్రాసియుండెను. పసిఫిక్ సముద్రములందు ప్రబలియున్న జూద వ్యాపారమును వారు ఎరుగనే యెరుగరు. "జూదమను నీ మరలవాటును తప్పించుకొన్నవారిలో హిందువులు ప్రముఖులు"అని రాక్ న్యాయాధిపుడు వ్రాసియుండెను.

వర్ణపక్షపాతము ప్రధానకారణము.

ఆఫ్రికా, బ్రిటిష్ కొలంబియా యందేగాక ఆస్ట్రేలియా న్యూజీలాండులందును, నైతికస్వభావము, ఆర్థికవ్యత్యాసము మొదలగుకారణముల వెనుక నెంతదాచినను దాగక యీశ్వేతజాతుల అధికృతనుగూర్చిన పెనుగులాటకు వర్ణపక్షపాతమే ప్రధానకారణమని తోచుచున్నది. గ్రీసుదేశస్థుడైన నొప్పికొందురు. కాని హైందవుడైన నొప్పుకొనరు. ఉత్తర యిరోపాదేశీయునివలె తెల్లగనుండి, మిడిటరేనియను ప్రాంతపు యిరోపియనులకంటెను అతితెల్లగనుండెడి పంజాబీన్గాని, కాశ్మీర దేశస్థుడుగాని పనికిరాడు. శ్వేతజాతులని అన్యత వాదులు పిలిచెడిసంఘములలోని వాడు కాకపోవుటవలనే అట్టివాడు తరిమివేయబడుచున్నాడు.



9 వ ప్రకరణము.

బర్మా, కెనడా.

బర్మా దేశము.

బర్మాలో పరిస్థితులుకూడ విషమించునట్లు కన్పడుచున్నవి. ఇక్కడకూడ నొకవిధమగు అక్రమాందోళన బయల్వెడలినది. వున్తాను (జాతీయ) సంఘము మాండలేలోనున్న బర్మీస్ అసోషియేషన్‌లో నొకభాగము. ఈ సంఘమువారు యీక్రింది తీర్మానమును కావించిరి.

"అంతులేని హైందవకూలీలను వలస దెచ్చుపద్ధతివలన ఆర్థిక దురవస్థలు తటస్థించిన కారణముచే, యిట్టివలన కూలీల సంఖ్యలను వారుపనిచేయు ప్రదేశమును మితముచేయుటకు చర్యదీసికొనవలెను."

ఈ యాందోళన దినదినాభివృద్ధి గాంచుచున్నది. వాద ప్రతివాదములు తీవ్రముగ జరుగుచున్నవి. "న్యూబర్మా" అను శాసనసభా ప్రవేశవాదుల పత్రిక నీతీర్మానము నామోదించుచు బర్మాదేశస్థులును "అందరును ఏకీభవించి అనవసరమైన విదేశస్థుల బారినుండి దేశమును రక్షించవలె" నని హెచ్చరించుచున్నది. ఐరోపియనులపక్షమున వాదించు పత్రికయగు "రంగూనుటైమ్సు" యిట్లువ్రాసియున్నది. "హిందూదేశసామ్రాజ్యములో బర్మాను యొకభాగముగజేర్చి బ్రిటిష్‌వారు మరువరాని తప్పిదమును చేసియున్నారు. బర్మా నిజమైన భారతపౌరులతో కాక ఏహ్యమగు కూలీలు, లాభముల నిమిత్తముగ సంపాదించు చిన్నచిన్నదుకాణదారులు, పరీక్షలలో తప్పిపోయి తక్కువ జీతములకై పను పనిచేయు పెనగులాడువారు, మున్నగువారితో నిండియుండ రాదు." భారత

హాడింపు "రంగూను డెయిలీన్యూస్" యిట్లు ప్రత్యుత్తర మొసంగియున్నది. "బర్మాలోని హైందవ కూలీలు కెన్యాచిత్తు పవరణ చట్టమువంటి దుర్భరమైన యంశములతో కూడిన మరియొకచట్టము నపేక్షించరు. తమంతటతామే యీదాస్య మును వదలించుకొని స్వదేశమునకు బోవుదురు. వలసపద్ధతి నిమిత్తము చేయవలసినదిగ గావించిన యీతీర్మానము సరి యైన సంహాలతో కూడి నది కాకపోవుటయేకాక తప్పుమార్గ మున సృష్టింపబడినదియు, హాస్యదృష్టిని వెలిబుచ్చునదియునై యున్నది."

ఇంతకంటె వేరుప్రత్యుత్తరమేమి కావలయును? అయి నను పరిస్థితులను బహుశ్రద్ధతో గమనింపవలసియున్నది.

కెనడా.

మొత్తముమీద కెనడా పరిస్థితులు కూలీమాత్రము తక్కిన దేశస్థితిగతులకంటె బాగుగ నున్నట్లెంచరాదు. కెనడాలో తొమ్మిది రాష్ట్రములుకలవు. ఎనిమిది రాష్ట్రములలో ఏది యూ యొకవిధమగు నియోజక హక్కుగలదు. సైనిక, నావిక, విమానదళములలో పనిచేసినవారికి హక్కులు గల వని 1923 లో జరిగిన సామ్రాజ్య సమావేశమునందు మెకన్జి కింగుగారు నుడివి యున్నారు. కాని తక్కిన కూలీలసంగతిని గురించి యేమియు నుడువలేదు. బ్రిటిష్ కొలంబియా యను రాష్ట్రములో మాత్రము పరిస్థితులు వేరుగనున్నవి. ఇచట కూడ హైందవుల హక్కులను సంకుచితము చేయుచున్నారు. ఇందు కొరకు ప్రత్యేక చట్టమును కావింప నుద్దేశించు చున్నారు.

10 వ ప్రకరణము.

సామ్రాజ్య సభలు.

ప్రతినిధులు.

ఈ సమావేశములందు ఆంగ్ల సామ్రాజ్యము యొక్కయు అట్టి సామ్రాజ్యాధీనమైయున్న రాష్ట్రముల యొక్కయు ప్రతినిధు లుందురు. ఈప్రతినిధులు ప్రజస్వామ్యమును బడసిన దేశములకు మాత్రము ప్రాతినిధ్యము వహింతురు. భారత దేశ ప్రతినిధులన్ననో వీరు ప్రభుత్వమువారిచే నియమింపబడుదురు. ఈ కారణముచే సామ్రాజ్యాభిమానమునకు మాతృదేశమునకంటె నెక్కుడభీష్టమును జూపువారు మాత్రమే ప్రతినిధులుగ నియమింపబడుదురు. సర్వసాధారణముగ హిందుదేశ సౌఖ్యములను పరదేశవాసులకు హస్తగతము కావించు ప్రతినిధులుమాత్రమే లభింతురు. భారత దేశములో కాంగ్రెసు మహాసభ యెక్కువ ప్రాతినిధ్యము వహించినదని యెల్ల రంగీకరించిన విషయమే. కనుక భారత దేశ ప్రతినిధులను సాధారణముగ కాంగ్రెసు మహాసభవా రెన్నుకొనుట న్యాయసమ్మతము. కాని ప్రభుత్వము వారిట్టి యుదార స్వభావమును జూపుదురా? వెనుక తిలకు మహాశయుని దేశమంతయు ప్రతినిధిగ నెన్నుకొని నపుడు ప్రభుత్వము వారనుమతించిరా? లేదు. ఇటువంటి మహనీయుని హస్తములలో పరదేశవాసుల సౌఖ్యములు వృద్ధి పొందనేరవని వారి తలంపు. 1923 సంవత్సరములో కూడిన సామ్రాజ్య

పాడించు "రంగూను డెయిలీన్యూస్" యిట్లు ప్రత్యుత్తర మొసంగియున్నది. "బర్మాలోని హైందవ కూలీలు కెన్యాచిత్తు సవరణ చట్టము వంటి దుర్భరమైన యంశములతో కూడిన మరియొక చట్టము నపేక్షించరు. తమంతటతామే యీదాస్య మును వదలించుకొని స్వదేశమునకు బోవుదురు. వలసపద్ధతి నిమిత్తము చేయవలసినదిగ గావించిన యీతీర్మానము సరి యైన సంహాలతో కూడి నది కాకపోవుటయేకాక తప్పుమార్గ మున సృష్టింపబడినదియు, పౌరిస్వదృష్టిని వెలిబుచ్చునదియునై యున్నది."

ఇంతకంటె వేరు ప్రత్యుత్తరమేమి కావలయును? అయి నను పరిస్థితులను బహుశ్రద్ధతో గమనింపవలసియున్నది.

కెనడా.

మొత్తముమీద కెనడా పరిస్థితులు పూత్రము తక్కిన దేశస్థితి గతులకంటె బాగుగ నున్నట్లెంచరాదు. కెనడాలో తొమ్మిది రాష్ట్రములుకలవు. ఎనిమిది రాష్ట్రములలో ఏది యూ యొకవిధమగు నియోజక హక్కు గలదు. సైనిక, నావిక, విమానదళములలో పనిచేసినవారికి హక్కులు గల వని 1923 లో జరిగిన సామ్రాజ్య సమావేశమునందు మెకన్జి కింగుగారు నుడివి యున్నారు. కాని తక్కిన కూలీలసంగతిని గురించి యేమియు నుడువలేదు. బ్రిటిష్ కొలంబియా యను రాష్ట్రములో మాత్రము పరిస్థితులు వేరుగనున్నవి. ఇచట కూడ హైందవుల హక్కులను సంకుచితము చేయుచున్నారు. ఇందు కొరకు ప్రత్యేక చట్టము ను కావింప నుద్దేశించు చున్నారు.

10 వ ప్రకరణము.

సామ్రాజ్యసభలు.

ప్రతినిధులు.

ఈ సమావేశమునందు ఆంగ్ల సామ్రాజ్యము యొక్కయు అట్టి సామ్రాజ్యాధీనమైయున్న రాష్ట్రముల యొక్కయు ప్రతినిధు లుందురు. ఈప్రతినిధులు ప్రజాస్వామ్యమును బడసిన దేశములకు మాత్రము ప్రాతినిధ్యము వహింతురు. భారత దేశ ప్రతినిధులన్ననో వీరు ప్రభుత్వమువారిచే నియమింప బడుదురు ఈ కారణముచే సామ్రాజ్యాభిమానమునకు మాతృదేశమునకంటె యెక్కుడభీష్టమును జూపువారు మాత్రమే ప్రతినిధులుగ నియమింపబడుదురు. సర్వసాధారణముగ హిందుదేశ సౌఖ్యములను పరదేశవాసులకు హస్తగతము కావించు ప్రతినిధులుమాత్రమే లభింతురు. భారత దేశములో కాంగ్రెసు మహాసభ యెక్కువ ప్రాతినిధ్యము వహించినదని యెల్ల రంగీకరించిన విషయమే. కనుక భారత దేశ ప్రతినిధులను సాధారణముగ కాంగ్రెసు మహాసభవా రెన్నుకొనుట న్యాయసమ్మతము. కాని ప్రభుత్వము వారిట్టి యుదార స్వభావమును జూపుదురా? వెనుక తిలకు మహాశయుని దేశమంతయు ప్రతినిధిగ నెన్నుకొని నపుడు ప్రభుత్వము వారనుమతించిరా? లేదు. ఇటువంటి మహనీయుని హస్తములలో పరదేశవాసుల సౌఖ్యములు వృద్ధి పొందనేరవని వారి తలంపు. 1923 సంవత్సరములో కూడిన సామ్రాజ్య

సభయం దుపన్యసించుచు ఐర్లాండు ఫ్రీస్టేటుకు ప్రతినిధియగు ఫిట్జుగెరాల్డుగారిట్లు నుడివి యున్నారు. "నేనే హైందవుడ నని యెంచినచో, యిక్కడనున్న హైందవప్రతినిధులు మనకు సమానులుగ నున్నారని తలచను. ఏలనన వారిచ్చట సరి యైన ప్రాతినిధ్యము వహించియుండ లేదు. వారు స్వాతంత్ర్యము వహించిన ప్రభుత్వమువారిచే ప్రతినిధులుగ పంపబడ లేదు. కనుక మనలో తక్కినవారితో వారిని సమానులుగ నెంచ రాదు. నేనే హైందవుడనై వారి స్థానమునం దుండిన యెడల విదేశములలోనున్న భారతీయుల కష్టముల నివేదించుటలో వీరుచూపు నున్నత భావమునకు నిజమైన కారణము, వారింత వరకును స్వపరిపాలన బడయకపోవుటయే యని గుర్తించెడి వాడను"

1917, 1921, 1923 సంవత్సరములో మూడు సమా వేశములు కూడినవి. ఈ సమావేశములకు బోయిన ప్రతినిధు లనుబట్టి చూచినను అంతగా ప్రాతినిధ్యము వహించువారని నుడువుట కాస్పదము లేదు. 1917 లో జరిగిన సమావేశము నకు సిన్హాప్రభువును బికనియరు మహారాజును 1921 వ సమా వేశమునకు శ్రీనివాసశాస్త్రి పాటియాలా మహారాజుగార్లను 1923 వ సమావేశమునకు సర్ తెజబహాదూర్ సప్రూ ఆళ్వారు మహారాజుగారలును ప్రతినిధులుగ బోయిరి. సిన్హా ప్రభువు ప్రప్రథమమున నెలకు 50000 రూపాయల నార్జించెడి న్యాయవాది. క్రమక్రమముగ ప్రభుత్వమువారి ప్రాపుచేరి వారి మన్ననలను బడసి వారి బిరుదులను పొంది చివరకు గవర్నరుపదవినికూడ అనుభవించెను. ఈయన ఇంగ్లాండులో

ప్రభువుల సభయందు హిందూదేశ అండర్ శెక్రటరీగానుండి ఉపన్యసించుచు, హైందవుల కింకను యానావస్థరాలేదనియు, స్వరాజ్యమునకు తొందరలేదనియు నుడివియుండెను. తాను మాత్రి మన్నిపదవుల ననుభవించుట కర్హత గల్గియుండెను; దేశీయులు మాత్రిమట్టి పదవుల కర్హులుకారు. ఇక శ్రీనివాసశాస్త్రిగారన్ననో, మితవాదులలో నగ్రిగణ్యుడు. సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసయిటీకర్త్రుడు. సర్వమును త్యజించిన త్యాగి. అట్టి వారు కెనియావిషయములో యావత్ప్రియత్నము కావించి విఫలమనోరథుడై గతవత్సరము వైస్రాయిగారి కార్యనిర్వాహక సంఘసభ్యులను రాజీనామాల నియ్యవలసినదని నుడివెనేకాని, తన రైట్ హానరబిల్ బిరుదునుకాని, యితరబిరుదులనుకాని విసర్జించలేదు. ఈయ నయా, మనకు ప్రితినిధి? సర్ తెజబహదూర్ సప్రూగారిని గురించి యోచింతము. ఈయనకూడ గొప్పన్యాయవాది. వైస్రాయి కార్యనిర్వాహక సంఘములో న్యాయశాఖసభ్యుడుగనుండెను. ఈయనకూడ మితవాదే. ఈయన ప్రిభుత్వమువారుపెట్టు భిక్షకై వరితపించునుకాని, సత్యాగ్రిహము అసహాయోద్యమముల యెడ వీరికి సానుభూతిలేదు. మున్ముందు వివరించబోవు వీరి యుపన్యాసమును బట్టి వీరిభావనలు తెలియగలవు. వీరినెరిగినవారెవరును మనకు ప్రాతినిధ్యము వహింతురని నమ్మజాలరు. మిగతాసభ్యులు రాజులు, మహారాజులు, బిరుదాంకితులు, ప్రిజాసామాన్యముయెడ సానుభూతి లేనట్టివారును అయియున్నారు. ఇట్టివారు హిందుదేశ ప్రితినిధులనుటకంటె అన్యాయమింకొకటిలేదు.

ఉద్దేశ్యములు.

సామ్రాజ్యసభలయొక్క యుద్దేశ్యమేమి ? ఆయా దేశములయొక్క క్షేమముకొరకు మార్గములనరయుట కవి కూడు చున్నవా? లేదు. ఎంతవరకును హిందూ దేశమువంటి బానిస దేశముల పరిస్థితులను కనుగొని తెల్లజాతులవారి సౌఖ్యములకై యెట్లు పాటుపడవలయునో ఆలోచింతురు. అంతేకాని వీరి హృదయములలో ప్రేమ, అభిమానము, విశాలదృష్టియను నవి మచ్చునకైన గాన్పించవు సామ్రాజ్యమును బలవత్తరముచేయుట వారియుద్దేశ్యము కనుక యిట్టి సమావేశములు ఆడంబరయుతములు స్వాతంత్ర్యమను నెపమును స్వార్థమును రక్షించుకొనుట కేర్పడినవియు నై యున్నవి.

1917 వ సమావేశము.

ఈ సమావేశములో కావింపబడిన తీర్మానప్రకారము ఒక దేశములోని ప్రభుత్వమువా రచ్చటనున్న మరియొకజాతి నెట్లుజూతురో అట్లే ఆ యితరజాతికి సంబంధించిన దేశములోని ప్రభుత్వమువారుకూడ అట్టి ప్రభుత్వజాతికి సంబంధించిన వారిని చూడవలయునని తీర్మానించిరి. ఈతీర్మానమును పరస్పర మర్యాద (Reciprocity Resolution) తీర్మానమని బిలతురు. ఇందులోనొక కుయుక్తిగలదు. ఆఫ్రికాలోనున్న మనవారిని నీచముగ జూచుచున్నారుగదా; అట్లే మనదేశములోనున్న ఆఫ్రికావారినికూడ జూడరాదా అని కొందరు వాదింతురు. ఇది మిక్కిలి అజ్ఞానులయెదుట నుడువవలసిన యంశము కాని, ప్రపంచజ్ఞానము కలవారెవరును యీ వాదన కొడంబడరు. ఆఫ్రికాలోనున్న భారతీయు లెంతమంది?

హిందుదేశములోనున్న ఆఫ్రికావా రెంతమంది? హాస్త్రీమత కాంతర భేదము కలదు. అట్టితరి పరస్పరమర్యాద తీర్మాన మెట్లు వర్తించును? కనుక వదగుంభనముకొరకై యీతీర్మానము యేర్పరుపబడినది కాని మరియొక యుద్దేశ్యము కాదు. ఇది యొక నేతిబీరకాయ, మేడిపండు. దీనివలన దేశాంతరము లోని భారతీయులకెట్టి ప్రయోజనము చేకూరి యుండలేదు. ఇట్టి తీర్మానమునకు సమ్మతించిన హైందవ ప్రతినిధులెట్టివారో యూహింపుడు.

1921 వ సమావేశము.

1921 వ సమావేశమునకు శ్రీనివాసశాస్త్రి పాటియాలా మహారాజుగార్లు ప్రతినిధులుగ వెళ్ళిరి. ఆసమావేశ ములో యితర దేశములందున్న భారతీయుల కష్టసుఖములను చర్చించి యీక్రింది తీర్మానములను కావించియుండిరి.

"బ్రిటిష్ ప్రజాస్వామ్యములోని ప్రతిదేశమును తన ప్రజాబాహుళ్యమును పరిపూర్ణముగ తన యధీనతక్రింద నుంచు కొని అందులకుగాను యితరజాతులవారు వలసపోవు వచ్చు ఆచారమును మితము చేయువచ్చునని 1917 వ సంవత్సరపు సామ్రాజ్య సమావేశ తీర్మానము నీసభ వారు యంగీకరించు చు, హిందుదేశము బ్రిటిష్ ప్రజాస్వామ్యములో సమత్వము బడసిన దేశముగనుండుటయు, సామ్రాజ్యములోనితరభాగము లందు న్యాయసమ్మతముగ నివసించుచుండిన భారతీయులకు దురవస్థలు గలుగుచుండుటయు, నన్యోన్యముగ విరుద్ధములని గుర్తించుచున్నారు. కనుక యీ సామ్రాజ్య సమావేశము వారు బ్రిటిష్ ప్రజాస్వామ్య పురోభివృద్ధికి హైందవులకు పౌర

వాళ్ళల నియ్యవలసినదని తీర్మానించుచున్నారు. దక్షిణాఫ్రికా ప్రతినిధులీ తీర్మానము నంగీకరింప వీలు లేనందులకు విచారపడుచున్నారు. ఇందుకు యూనియన్‌లోని ప్రత్యేకపరిస్థితులే కారణములు. హిందు దేశ ప్రతినిధులు పైనవివరించిన తీర్మానము నంగీకరించుచు, దక్షిణాఫ్రికాలోని హైందవుల స్థితిగతులనుగురించి తమ పరితాపమును వెలిబుచ్చుచు, హిందు దేశ ప్రభుత్వము దక్షిణాఫ్రికా ప్రభుత్వములమధ్య రాయభారములునడిపి సాధ్యమైనంత త్వరలో తృప్తికరమగు యేర్పాటు చేయగలగను యాశయమును వెలిబుచ్చిరి.”

మొదటినుండియు దక్షిణాఫ్రికా భారతీయులకు రంగస్థలము. అట్టి రంగస్థలమును ప్రత్యేకించి యెన్ని యేర్పాట్లు చేసి యేమి ప్రయోజనము ?

1923 వ సమావేశము

ఈ సమావేశమునకు ప్రతినిధులుగ బోయిన సప్రూ అళ్వారు మహారాజుగార్లు సామ్రాజ్యములోని మంత్రుల యెదుట తీవ్రముగ వాదించి యుండిరి. పంచమజార్జి చక్రవర్తిగారి సామ్రాజ్య సౌధమునందు భాగము నపేక్షించెదను కాని గుర్రపు చావడిలో స్థలమును వాంఛింపజాల ననియు హైందవులు ఆత్మగౌరవమును గోల్పోవుటకంటె మరణమునే కోరెదరనియు తెలుపుచు తీవ్రముగ సప్రూగారు వాదించెను. ఏ షరతులపైనైనను యితర దేశములకు భారతీయులను వలస బంపుటకు తనకిష్టము లేదని సప్రూగారి తెలిపిరి. ప్రతిదేశపు మంత్రిగారి వంకకును తిరిగి వారు భావించిన 1921 వ సంవత్సరము తీర్మానపత్రికార్థము సంచరింపుడని కోరిరి. కెనడా

మంత్రిగారగు మెకెంజీగారు హిందుదేశములో కెనాడియనుకు లేని హక్కులు కెనడాలో హైందవులకు గలవని తెల్పుచు ఆతీర్మాన ప్రకారమే ప్రవర్తించెదమని తెలిపిరి. ఇండియాలో నున్న కెనాడియను లెంతమంది? కెనాడియను లెప్పుడైన హిందుదేశములో స్థిర నివాసము లేర్పరచుటకు ప్రయత్నించిరా? ప్రయత్నించినపు డభ్యంతరము లేవైన కల్పింపబడెనా? ఏదియు లేనపుడు మెకెంజీగారి పలుకుల కర్థము గాన్పించదు. ఒక్కదక్షిణాఫ్రికా మంత్రియగు స్మట్సుగారు తప్ప తక్కిన వారందరును సప్రూగారి తీర్మానమున కామోదమును దెల్పిరి. ఉన్న సమస్యయంతయు దక్షిణాఫ్రికాలోనే కలదు. కనుక దక్షిణాఫ్రికా గతియేమి? 1921 వ సంవత్సరపు తీర్మానములో కూడ దక్షిణాఫ్రికా ప్రత్యేకింపబడినపుడు స్మట్సుగారీ తీర్మానమున కెట్లను మతింతురు? "అయ్యా, మీరు 1921 సంవత్సరపు తీర్మానము ప్రకారము కాకపోయినను, ప్రజకోటియెడ సేవచేయువాడుగ, సామ్రాజ్య రాజకీయవేత్తలలో నొకరుగ, దక్షిణాఫ్రికా ప్రధానమంత్రిగ తలంచుకొని యిందుల కను మతింపుడు" అని సప్రూగారు స్మట్సుగారి వైపుతిరిగి మృదు కంఠముతో బల్కిరి. కాని ప్రయోజన మేమి? స్మట్సు గారికీ పలుకులు రుచించలేదు. వారి నావహించియున్న భయము పోలేదు. హిందువులు ఆఫ్రికా ఖండము నంతను ఆవరించి తెల్లవారి సధోగతి యందుంచుటకు ప్రయత్నింతు రేమోయను భయమాయనను నిత్యము పరివేదించు చుం డెను. ఒకప్పుడు స్మట్సుగారిట్లు తెల్పియుండిరి. "ఒక పర్యాయము దక్షిణాఫ్రికాలోని తెల్లవారు, హిందుదేశము 1917

సంవత్సరపు పరస్పర మర్యాద తీర్మానము నంగీకరించిన కారణముచే, హిందుదేశ వలసకూలీ లపరిమితముగ నాక్రమింతురను భయమును పోగొట్టుకొనినచో, మిగత సమస్యలన్నియు స్వల్పమైనవిగ నుండి సులభముగను సంపూర్ణముగను పరిష్కరించుటకువీలగును." అట్టితరి హైందవులకు పౌరహక్కులను ప్రసాదించుట కెట్టి యభ్యంతరముండును ? పోనీ, హైందవులేమైన యక్రమముగ ప్రవర్తించుచుండిరని యనుకొనుటకును ఆస్పదము లేకున్నది. బక్స్టనుగారొక సమయములో నిట్లు నుడివియున్నారు. "మనకు సంబంధించినంతవరకు, దక్షిణాఫ్రికాలో మనమధ్యనున్న హైందవులు శాసన ప్రకారము నడుచుకొను వారును శాంతిజీవనము గలవారును అయియున్నారనుట సత్యము. వారికిగూడ మనవలెనే మానవ లక్షణములు గలవనియెంచి వారియెడ తగు మర్యాదతో ప్రవర్తించ వలెను."

అన్నిటికిని మూలకారణము జాతివైషమ్యము లే." ఒకచిన్న కూటము వారు తమకంటె అతిపురాతనమైనట్టియు యెక్కువ శక్తివంతమైనట్టియు నాగరికతకు చెందిన మరియొక కూటము వారిచే కప్పివేయబడుదురు. ఇది మనకంటె భిన్నమైన పరిమాణములు దృక్పథములుగల ప్రజలయొక్క ఆర్థికపోటి" అని స్మట్సుగారు తెలుపుచు ఆఫ్రికన్ల రక్షణయను నెపమున స్వార్థమును సంరక్షించు కొనుచున్నారు. పైగా హిందు దేశ ప్రభుత్వమువారు కెనియా విషయములో నేమో పట్టు పట్టిరని యెంచి అట్టి ప్రభుత్వముపై స్మట్సుగారు తమ దూషణాకరములను కురిపించిరి. హిందుదేశమున కిది గౌరవ

ముతో గూడిన సమస్య కావచ్చును కాని, దక్షిణాఫ్రికాకు మాత్రమిది బ్రతుకుతో కూడియుండుటచే యీ తీర్మానము నామోదించు టసాధ్యమని తెల్పిరి.

పర్యవసానము.

తుదకు సామ్రాజ్యసభలో నీక్రింది నివేదికమును తయారుచేసిరి.

"బ్రిటిష్ కాలనీలు ప్రొటెక్టరేటులు మాండేటడ్ టెర్రిటరీలలో స్థిరనివాసము లేర్పరచుకొని యున్న భారతీయుల సమస్యలనుగురించి కలోనియల్ సెక్రటరీగారును హిందుదేశ ప్రభుత్వమువారు నియోజించు సంఘమువారును తీవ్రముగ చర్చించవలెనని సప్రూగారు కావించిన తీర్మానమును రాజుగారిపక్షమున కలోనియలు సెక్రటరీగారు అంగీకరించియున్నారు. సంఘమువారితో చర్చించి తీర్మానములకు వచ్చుటకు ముందు స్థానికకలోనియల్ ప్రభుత్వములతోడను కొన్ని సందర్భములలో స్థానికముగను సంప్రతించవలసి యుండునని కలోనియల్ సెక్రటరీగారు తెలిపిరి. ఈతీర్మానము నాహ్వానించుచు, కెనియావిషయములో తాముకావించిన తీర్మానములే అన్నిపరిస్థితులలోను చేయగలిగినవని సెక్రటరీగారీ సభవారికి దెలిపిరి. ఈతీర్మానములలో మార్పులు చేయుటకు సావకాశములు కన్పించకున్నను, హిందుదేశ ప్రభుత్వమువారిచే నియోజింపబడుసంఘము సూచించు యంశముల నన్నిటిని శ్రద్ధతో గమనింతుమని తెలిపిరి. సప్రూగారు పైన వివరించినదానిని గమనించి, హిందుదేశ ప్రజలుకెన్యా తీర్మానములను అంత్యఫలములుగ నంగీకరించజాలరని తెలిపిరి."

తీర్మానముయొక్క యుద్దేశ్యము.

తీర్మానముయొక్క యుద్దేశ్యము ఒకటే. కాలయాపన ఒకసంఘమును నియమించుట, విచారణ, సంచారము, కాలయాపన. ఈలోపున జరుగునదేమి? సప్రూగారు నుడివినట్లు అందరియొక్క కోపోద్రేకములు, ఉత్సాహములు నశించుట సంఘముల నేర్పరచుట బ్రిటిష్ పరిభుత్వమునకు ప్రధానలక్షణము.

ఒకటేమార్గము.

ఇట్టి సమావేశములతో బనిలేదు. ఫిట్ జెరాల్డుగారు నుడివిన దంతయు సత్యము:

"ప్రొటక్టరేట్లు మున్నగువాటిలో నున్న హైందవుల సందర్భమున, యీస్థలములకు బాధ్యత వహించిన ప్రభుత్వమువారే హిందుదేశమునకు గూడ బాధ్యతవహించిన కారణముచే, యీస్థలములలో నున్న హైందవులకును యితరజాతుల వారికిని వ్యత్యాసముల నేర్పరచు టన్యాయము. అట్టి సందర్భములలో హైందవులకు జాతివైషమ్యములమూలముననుండు నట్టి దురవస్థలను తొలగించుటకు సాధనము, హైందవులు పరస్పర మర్యాదతోగూడిన యేర్పాట్లను కావించుకొనగల్గునట్టి స్థితియుండుండుటయే. అప్పుడే బేరమునకు బేరము సాగును. ఈహైందవ దురవస్తను తొలగించుటకు మార్గము స్వపరిపాలనయే. వారికెట్టి స్వపరిపాలన యనుకూలమైనను దానిని అతిత్వరలో చేపట్టగల్గునట్లుండవలెను. అపుడే సప్రూ ఆళ్వారుగార్లు నుడివినట్లు నూతన వికాసపద్ధతులకు బదులు తిరుగుబాటుకు దిగవలసిన యవసరమును తప్పించగల్గుదురు

నా దేశములోని మేము, జాతిమర్యాదలలో అతినీచముగ
ాడబడుచున్నందులకు ఆక్షేపణ చూపుటయందును, తమ
దేశ మొత్తముయెడ విస్తరించియుండెడి భావములయెడను,
ాందు దేశమునకు హృదయపూర్వక సానుభూతిని చూపు
పన్నారము. ఇతరరాష్ట్రము లేమిచేయవలెనో నియమించు
కు మనకుహక్కు లేదని యిచ్చట బహిరంగముగ గుర్తించు
న్నారము. ఇదియే నేను చెప్పగలిగినది.”



11 వ ప్రకరణము.

సమాప్తము.

ప్రపంచమునందలి యన్ని దేశములలోని భారతీయుల స్థితిగతులను తెలిసికొని యుంటిమి. కెన్యాసమస్యయింకను మరుపునకురాలేదు. కెనియావిషయములో కలోనియల్ శాఖ వారి యభిప్రాయములను తెలిసికొని యుంటిమి. ఫిజీకింతలో మోక్షము కలుగునట్లు కాన్పించదు. ఆస్ట్రేలియా న్యూజిలాండులు శ్వేతసాంప్రదాయమునకు నిలయములు. బ్రిటిష్ గయానాకు కూలీలను గొనిపోవుట కనుజ్ఞనొంద రాయబారము వేంచేసినది. కెనడా తియ్యని మాటలతో కాలముగడుపుచున్నది. ఆఫ్రికా, హైందవులనిన వెరపొందెడు స్మట్సుసేనానికిపట్టు కొమ్మ. వీటికి మోక్షమెట్లు? హిందుదేశస్థులేమిచేయవలెను?

మితవాదులు.

మితవాదు లనెడివారు చాకర్యురులు. మితవాదులనిన అతివాదులుకాని తక్కిన అన్నికక్షులకుసంబంధించిన వారని నాయభిప్రాయము. జస్టిస్‌పార్టీ, డెమోక్రాటులు, యిండిపెండెంట్లు, బురాక్రాటులు వీరందరును మాటలతో కాలయాపన చేయువారే. మితవాదపీఠము నలంకరించిన శ్రీనివాస శాస్త్రిగారు సహితము కెనియా సంప్రతింపులు ఇంగ్లాండులో జరుగుచున్నపుడు లాభములేదని యెంచి హైందవభారతకార్య నిర్వాహక సభ్యులను రాజీనామాల నియ్యవలసినదిగ హెచ్చరించెను. తరువాత బ్రిటిషు సామ్రాజ్యప్రదర్శనమును బహిష్కరించవలసినదిగ గోరెను. కెనియా శాసనసభలో హైందవులహక్కులను సంకుచితముచేయుటకు శాసనము ప్రవేశ

పెట్టి అంగీకరింపజేసిరి. వ్యతిరేకాభిప్రాయమును దెలుపుచు అచటిహైందవ సభ్యులు రాజీనామాల నొసంగిరి; ఇప్పుడచటి భారతీయులు నిరాకరణమునకు బూనినారు. శ్రీనివాసశాస్త్రి వంటి మితవాది యిట్టి సహాయనిరాకరణము నామోదించుచున్నాడు. కాని తనహై[illegible]అనరబిలు బిరుదును కాని, ప్రీవి కౌన్సిల్లరు పదవిని కాని విసర్జించలేకపోయెను. స్వలాభాపేక్ష లేని, ఉద్యోగకాంక్ష లేని, దేశసేవాబద్ధ కంకణుడై పట్టి, భారతదేశసేవా సంఘమునకు అధ్యక్షుడగు శ్రీనివాసశాస్త్రివంటి మితవాదియెయిట్లు ప్రవర్తించినపుడు. తక్కినమితవాదులసంగతి వేరుగ జెప్పవలయునా? మితవాదుల కార్యములు శాసనసభల తీర్మానముతోడను ఉపన్యాసమంజరితోడను అంత్యమగునే కాని వేరులాభము చేకూరదు.

అసహాయోద్యమము.

కనుక విదేశములలోని భారతీయుల కర్తవ్యము అసహాయోద్యమమునకు దిగుటయే. ఇతరుల దయాధర్మ బిక్షలపై నాసనిడక, తమపైతామే యాధారపడుచు, విదేశీయులొసంగు అతుకుల మారి సంస్కరణములతో సంతృప్తిజెందక, కృషిచేయవలెను. దౌర్జన్యము భారత సాంప్రదాయములకును, ఆచారవ్యవహారములకును, అనుగుణ్యము కాదు కత్తిగట్టి యుద్ధము చేయరాదు, చేసిన లాభమునులేదు. గాంధి మహాత్ముడు స్థాపించిన అసహాయోద్యమమే శరణ్యము.

అట్లయినచో విదేశములలోనున్న మనవారికై హిందూదేశములోని అసహాయవాదులు తమ యుద్యమమునెట్లు పరిణామింప జేయుచున్నారని కొందరు ప్రశ్నింతురు. కాని ఒక విషయమును మాత్రము జ్ఞప్తియందుంచుకొనవలయును.

భారతదేశము పరాధీనమైయున్నది. భారతదేశ గౌరవప్రతిష్ఠలకు ఆధునిక ప్రపంచమున స్థానము లేదు. దీనికి పరాధీనతయే కారణము. అందులకనియే గాంధిమహాత్ముడు మున్ముందు స్వదేశ మోక్షమునకు దలపెట్టెను. స్వదేశ మోక్షము భారత ప్రవాసులకు మోక్షమిచ్చునని గాంధిమహాత్ముడు వాక్రుచ్చెను. కావుననే అపహాయవాదుల దృష్టియంతయు స్వరాజ్యోద్యమముపై ప్రసరింప జేయబడుచున్నది.

తూర్పు ఆఫ్రికాలో మొంబాసాయందు సరోజనీదేవిగారి యధ్యక్షతక్రింద కాంగ్రెసు కూడియున్నది. అక్కడ భారతీయులు స్వప్రయత్నములపై యాధారపడి యుండవలసిన యావశ్యకతను గుర్తించియున్నారు. కెన్యారాష్ట్రీ ఆర్డినెన్సు చట్టమును నిరాకరించుటకును, పోలుటాక్సును ప్రతిఘటించుటకును తమ సమ్మతమును వెలిబుచ్చిరి. ఇంకను ఆఫ్రికాకు ఛార్లిజోసెఫ్ మహాదేవ దేశాయి మున్నగు మహానీయులు పరిస్థితుల నారయుటకు వెళ్ళియుండిరి. భారతకాంగ్రెసు వార్ఫిస్లిలన్‌కు రాయభారమును పంపిరి. బర్మాదేశమునకు రాయబారుల వంపవలెనని ఆంధ్రులు తలంచుచున్నారు. రాయబారములు వెడలినను, గంభీరోపన్యాసములు కావించినను, లేక ఇంగ్లాండు దేశములోని ప్రభుత్వమునకు ప్రణమిల్లి ప్రార్థించినను, స్వప్రయత్నముల మీద నాధారపడనంతవరకును భారతదేశమునకు స్వరాజ్యప్రాప్తి లభించనంతవరకును, లాభము లేదు. భారతీయులు మహాత్మ్యమునకు తమతమ నైవేద్యముల నర్పించి కృతకృత్యులయ్యెదరుగాక! గాంధిమహాత్ముడు ప్రవేశపెట్టిన రాయుద్దేశ్యము జయప్రద మగునట్లు